# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

మంగళవారము, జూలై 13, 2010

13 వ శా. స. V సమావేశము, వాల్యూం -- VI నంబరు -- 5

శక సంవత్సరము - 1932, ఆషాఢం - 22

## TUESDAY, THE 13th JULY, 2010

**13 L.A. V SESSION, VOL—VI No. - 5**

*22 - Ashadh, 1932 - S.E.*

#

శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణరావు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీ పి. రవీందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎస్.టి.పి. శ్రీనివాసన్ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎల్. తిరుమలరావు |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసనసభ : )**

**(5వ సమావేశము : ఐదవ రోజు)**

**మంగళవారము, జూలై 13, 2010**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )**

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

4. స్వల్పవ్యవధి ప్రశ్నలు

5. జీరో అవర్

6. సభా కార్యక్రమము

కృష్ణా, గోదావరి నదులపై ఇతర రాష్ట్రాలు చేపట్టిన అక్రమ ప్రాజెక్టుల నిర్మాణంపై లఘుచర్చ గురించి

7. జీరో అవర్ (కొనసాగింపు)

8. అర్జీల సమర్పణ

9. జీరో అవర్ (కొనసాగింపు)

10. సభా కార్యక్రమము

కృష్ణా, గోదావరి నదులపై ఇతర రాష్ట్రాలు చేపట్టిన అక్రమ ప్రాజెక్టుల నిర్మాణంపై లఘుచర్చ గురించి

11. ప్రత్యేక ప్రస్తావనలు

12. ప్రభుత్వ బిల్లులు

2010, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (రెండవ సవరణ) బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

13. లఘుచర్చ (కొనసాగింపు)

రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఇతర రాష్ట్రాలలో కృష్ణా, గోదావరి నదులపై జరుగుతున్న అక్రమనీటి పారుదల ప్రాజేక్టుల నిర్మాణంపై లఘుచర్చ

14. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

15. సభా కార్యక్రమము

లఘుచర్చ కొనసాగింపు సమయంలో ముఖ్యమంత్రి హాజరీ గురించి

----------

**ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**
**Tuesday the 13th July, 2010.**
**The House met at Nine of the Clock**
**(Mr Speaker in the Chair)**

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

MR. SPEAKER: Adjournment Motion given notice of by Sri Tummala Nageswara Rao garu and others regarding allotment of 1.37 lakh acres to Rakshna Steels for Mining in Bayyaram and Garla Mandals of Khammam District and Guduru Mandal of Warangal District is disallowed.

Adjournment Motion given notice of by Smt. Vanga Geetha garu and others regarding the need to supply seeds and fertilizers and to provide loans to the ryots in the State is disallowed.

Adjournment Motion given notice of by Sri G. Mallesh garu and others regarding alleged irregularities in the implementation of Arogyasree, shortage of funds and lack of facilities in Government Hospitals is disallowed.

Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding hardships of the students due to lack of basic facilities in the newly established Universities and the need to release funds to them is disallowed.

Please come in some other form. I will take them up.

శ్రీ జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, ఏవిధమైనటువంటి అడ్జోర్న్‌మెంట్ మోషన్ యిస్తే తమరు ఎలవ్ చేస్తారు?

MR. SPEAKER: Rules బట్టి మీరు చూసుకుని, స్పీకరు ఏది ఎలవ్ చేయగలుగుతారో తెలుసుకుని యిక్కడ అడ్జోర్న్‌మెంట్ మోషన్సు పెట్టండి. నేను యిస్తాను.

(INTERRUPTIONS)

MR. SPEAKER: Please resume your seats. Let us go to Question Hour. We have got very limited number of days. మనకు టోటల్ సెవెన్ డేసే వర్కింగ్‌డేసే ఈ సెషన్. 5 రోజులు వుండేది, దానిని యింకో రెండు రోజులు పెంచాము. బట్ వాల్యూం ఆఫ్ వర్క్ అయితే జరగడం లేదు. దయచేసి please co-operate with the Chair and see that the subjects are taken up. క్వశ్చనవర్‌లోకి పోదాము. క్వశ్చన్ నెంబర్ .......

(తెలుగు దేశం పార్టీ సభ్యులు,బి.జె.పి పార్టీ సభ్యులు, ఇతర పార్టీల సభ్యులు తమ సీట్లలో నిలబడి సభకు అంతరాయం కల్పించారు. ఈ కింది ప్ల కార్డులను ప్రదర్శించ సాగారు. )

'బయ్యారం గనులపైన చర్చ తీసుకోవాలి.'

' దోపిడీకి గురి అవుతున్న గిరిజనులు. '

' పరిశ్రమల పేరుతో ప్రభుత్వ సొమ్ము లూటీ '

' ప్రభుత్వ సొమ్మును లూటీ చేస్తున్న గద్దలు '

(అంతరాయం )

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో అతి పెద్ద కుంభ కోణం, ఖచ్చితంగా చర్చించడానికి అవకాశం యివ్వాలి.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు(నగరి) : నిన్న ముఖ్యమంత్రి గారు అవకాశం యిస్తామన్నారు. మీకు భయం లేకపోతే చర్చకు అవకాశం యివ్వండి.

శ్రీ కె.సాంబశివ రావు (కొత్తగూడెం): సభా కమిటీని వేయాలి.

( సిపిఐ సభ్యులు శ్రీ కె.సాంబశివ రావు పోడియంలోకి వచ్చి తమకు అవకాశంయివ్వాలంటూ స్పీకరు గారిని కోరారు)

MR. SPEAKER: Please resume your seat. You can't come into the well Sambasiva Rao garu. I am very clear. Please go back. టీ బ్రేక్‌లో మాట్లాడేందుకు నాకు అభ్యంతరం లేదు.

(అంతరాయం)

ఒక్క నిమిషం వినండి. బోత్ ది ఫ్లోర్ లీడర్స్ సజెస్టెడ్. టీ బ్రేక్‌లో మనం కలుద్దాము. కలిసినాక ఏం ఫార్మ్‌లో వస్తారో చెప్పండి. Then I will allow. Minister for Legislative Affairs will also come.

ఉ.9.10

MR. SPEAKER: I request all of you to cooperate. Come in some other form. We will consider it. We cannot take yesterday's business today. Give some other notice. Come in some other form. We will consider it.

శ్రీ కె. సాంబశివరావు: ఏ ఫామ్‌లో రావాలనేది చెప్పండి. ఈ రోజు చెబుతామని హామీ ఇచ్చారు. క్వశ్చన్ అవర్ తరువాత ఎలా చేస్తారా?

MR. SPEAKER: I am not aware of what happened. According to the procedure, I have to run the House. I request you to come in some other form. We will consider it. టీ బ్రేక్‌లో మనం ఎట్లాగూ కలుస్తున్నాము. We will meet and decide - in what form we can take it up for discussion.

శ్రీ కె. సాంబశివరావు: క్వశ్చన్ అవర్ తరువాత ఎలా చేస్తారా? క్వశ్చన్ అవర్ తరువాత ఎలా చేస్తే మేము సహకరిస్తాము.

MR. SPEAKER: You don't want the Krishna, Babli Projects discussion? You don't want to finish that discussion today at least.

శ్రీ కె. సాంబశివరావు: ఆ డిస్కషన్ వద్దని అనటంలేదు. దీనిపై మాట్లాడిన తరువాత దానిగురించి మాట్లాడదాము.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు: అధ్యక్షా, ..................... (అంతరాయం)

MR. SPEAKER: He is asking. After Question Hour, we will take up. He wants me to take up this subject for discussion. That is why I am telling. That is the reason why I am telling that you don't want to take up discussion on Babli, Krishna Water Projects. It is left to you. In the Tea Break, we will sit down and discuss what we have to take up in the next two days. Government and opposition may decide the priority subjects to be discussed in the next two days.

(అంతరాయం)

శ్రీ కె. సాంబశివరావు: ఇది టేకప్ చేయమంటే అది వద్దని కాదు. ఇది ముందు టేకప్ చేసిన తరువాత టైమ్‌నుబట్టి అది కూడా డిస్కస్ చేద్దాము. ఇది మాత్రం మధ్యలో ఆపటానికి వీలు లేదు.

(అంతరాయం)

("ముఖ్యమంత్రిగారి హామీని నిలబెట్టాలి", " ముఖ్యమంత్రిగారి మాటలు నిలబెట్టుకోవాలి" అని ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీ గౌరవసభ్యులు నినదించారు.)

శ్రీ ధర్మాన ప్రసాదరావు (రెవిన్యూశాఖమంత్రి): నిన్న ఎల్.ఎ.క్యు క్రింద ఈ అంశం అడ్మిట్ అయినది. సభ్యులు అడగిన మేరకు ఎల్.ఎ.క్యు.లో అవసరమైన సమాధానం అంతా మంత్రిగారు ఇవ్వటం జరిగింది. శాసనసభలో ఏ విషయంగురించి అయినా అడిగే హక్కు ప్రతిపక్షానికి, సభ్యులకు ఉంటుంది. నిన్న అయిపోయిన క్వశ్చన్‌ను మరల వచ్చి వెంటనే టేకప్ చేయాలని అడిగితే ఎట్లా? వారితో మాట్లాడండి. మిగిలి ఉన్న ఈ రెండు రోజులలో అడ్మిట్ చేయటానికి వీలున్న ఫార్మాట్‌లో వారు వస్తే ఆలోచించండి, ఏదైనా అవకాశం ఉంటే చూడండి. ఇప్పుడు క్వశ్చన్ అవర్‌లో దానిగురించి చెప్పాలంటే ప్రభుత్వం ఏమి చెబుతుంది? ఈ శాసనసభలో అనేకసార్లు ఈ విషయంగురించి చర్చించాము. విధానపరమైన నిర్ణయాలలో ఎక్కడా లోపం జరగలేదు. వారికి వచ్చిన డౌట్స్‌ను ఎప్పటికప్పుడు క్వశ్చన్ అవర్‌లో వచ్చి రెయిజ్ చేస్తామంటే హౌస్ బిజినెస్ ఎట్లా సాగుతుందని నేను అడుగుతున్నాను. ఎలా సాధ్యం?

శ్రీ కె. సాంబశివరావు: నిన్న క్వశ్చన్ కూడా పూర్తవ్వలేదు. అది ఇన్‌కంప్లీట్‌గా ఉన్నది.

(అంతరాయం)

MR. SPEAKER: Please resume your seats.

శ్రీ పయ్యావుల కేశవ్(ఉరవకొండ): అధ్యక్షా, అది ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్‌క్రింద వచ్చిందా, ఎల్.ఎ.క్యు. క్రింద వచ్చిందా అనేది తెలియకుండా మంత్రిగారు చెబుతున్నారు. మంత్రులు ప్రిపేర్‌కాకుండా వస్తున్నారు. మంత్రులు ఉన్నది ఎందుకు? ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్‌క్రింద ప్రస్తావిస్తుంటే ఎల్.ఎ.క్యు.గురించి మాట్లాడుతున్నారు.

(కాంగ్రెస్ సభ్యులనుండి అంతరాయం)

MR. SPEAKER: Kesavgaru, please resume your seat.

SRI P AYYAVULA KESAV: We are asking the Chair. మధ్యలో మీకెందుకు?

MR. SPEAKER: Please resume your seats. Give me one minute.

(ఈ సందర్భంగా గౌరవ ప్రతిపక్ష సభ్యులు సీట్లలో ఆసీనులయ్యారు.)

ఎట్లాగూ ఫ్లోర్‌లీడర్స్ అందరూ టీ బ్రేక్ సమయంలో కలుస్తారని అనుకున్నాము. Then, in what form you want to come అనేది please put it before one. Government will be there, you will also be there.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు: ముఖ్యమంత్రిగారు ఎస్యూరెన్స్ ఇచ్చారు, స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పారు.

MR. SPEAKER: Let us go on with the Question Hour. Let us not waste the valuable time of the House. Whatever you are telling here, tell it during Tea Break. Government will also be there.

శ్రీ కె. సాంబశివరావు: అధ్యక్షా, .................... (అంతరాయం)

MR. SPEAKER: One minute, let me finish. You don't allow me to talk. ఎట్లండీ? Please sit down. At least, when I am talking, give some respect. In the Tea Break, you decide to raise the issue in what form and when you want to raise. We have another three days. You and the Government decide how you want me to take it up. It is only a matter of procedure. I request you to kindly cooperate.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు: తమరు నిన్న సభలో లేరు. రెండుసార్లు ఎడ్‌జర్న్ చేసుకుని వెళ్లారు. ఫైనల్‌గా రేపటికి ఎడ్‌జర్న్ చేశారు. ముఖ్యమంత్రిగారి ఛేంబర్‌ముందు మేము ధర్నాచేస్తే వారు వచ్చి జవాబు చెప్పారు. రేపు ఖచ్చితంగా ఆన్సర్ చేస్తామని చెప్పారు.

మిస్టర్ స్పీకర్: అదే విషయం టీ బ్రేక్ సమయంలో నా ముందు చెప్పండి. You can talk the same thing during the Tea Break. We will sort out this issue in the Tea Break. I request you to please cooperate. Let us go on to the Question Hour. Please cooperate.

శ్రీ కె. సాంబశివరావు: ఒక అప్పీలు సర్.

మిస్టర్ స్పీకర్: హౌస్ జరగనీయండి. హౌస్ టైమ్ వేస్ట్ అయితే అందరికీ నష్టం.

శ్రీ కె. సాంబశివరావు: టీ బ్రేక్‌వరకు వెయిట్ చేయకుండా క్వశ్చన్ అవర్ అయిపోయిన తరువాతైనా సరే ప్రభుత్వంద్వారా ఒక ప్రకటన చేయించండని మిమ్మల్ని కోరుతున్నాము.

మిస్టర్ స్పీకర్: టీ బ్రేక్‌లో డిసైడ్ చేయండని అంటున్నాను. మీరు అదే అడగండి, Government will be there. You decide in the Tea Break. Please sit down. Please cooperate with me. I request you to cooperate with me. It is a matter of one and a half hour. You decide in which form you want to come. Please resume your seats.

(అంతరాయం)

శ్రీ కె. సాంబశివరావు: టీ బ్రేక్ అంటే ఇస్యూ డైల్యూట్ అవుతుంది. ఈ ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ టైమ్‌లోనే ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తుందని ఆశించాము. ఇప్పుడు అవకాశం లేదని అంటున్నారు కాబట్టి దయచేసి క్వశ్చన్ అవర్ అయిన తరువాతైనా మాకు అవకాశం ఇప్పించండి. నిన్న ఇన్‌కంప్లీట్‌గా క్వశ్చన్ అవర్ ముగిసింది. నిన్న క్వశ్చన్ అవర్ కంప్లీట్ కాలేదు.

MR. SPEAKER: That is your opinion. I have closed the Question Hour. I was in the Chair. I have closed the Question Hour. This is a different issue. Don't go into yesterday's subject.

శ్రీ కె. సాంబశివరావు: ఇప్పుడే ఎడ్‌జర్న్‌చేసైనా ఈ సబ్జక్ట్‌పైన మాట్లాడటానికి ఎలౌ చేయండి. 1,40,000 ఎకరాలు పరిధిలో లక్షల టన్నుల డిపాజిట్స్ ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్: సాంబశివరావుగారూ, మీరు ఏమేమి చెప్పదలచుకున్నారో టీబ్రేక్‌లో చెప్పండి. టీ బ్రేక్‌లో మనం టైమ్ ఫిక్స్ చేద్దాము.

శ్రీ కె. సాంబశివరావు: సమస్య తీవ్రత వెనక్కుపోతోంది.

మిస్టర్ స్పీకర్: ఒక గంటలో ఎక్కడకు పోతుంది? ఒక గంటలో సమస్య తీవ్రత ఎక్కడకు పోతుంది?

శ్రీ కె. సాంబశివరావు: ఇప్పుడు ఎడ్‌జర్న్‌చేయండి.

ఉ.9.20

మిస్టర్ స్పీకర్ః మనం ఎంత టైమ్ వేస్ట్ చేసుకుంటున్నామో చూడండి. క్వశ్చన్ అవర్‌ను మనం వేస్ట్ చేసుకోవచ్చా? It is your Hour Question Hour is Members Hour. మీని కూడా మూడు క్వశ్చన్స్ ఉంటాయి.

(ఈ సందర్భంగా తెలుగుదేశం, సి.పి.ఐ. పార్టీలకు చెందిన గౌరవసభ్యులు " ముఖ్యమంత్రి మాట నిలుపుకో వాలి" " ముఖ్యమంత్రి హామీని నిలుపుకోవాలి" అని నినదించారు

(అంతరాయం)

I request you to cooperate. Let us finish the Question Hour.

(ఈ సందర్భంగా తెలుగుదేశం సి.పి.ఐ. పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు స్పీకర్ పోడియంవద్దకు వచ్చారు
)

House is adjourned for 15 minutes. I request all the Floor Leaders to come to my Chambers.

( The House then adjourned at 9.21 a.m. for 15 minutes.)

ఉ.10.00

(After break, the House reassembled at 10.06 a.m. with the Hon'ble Speaker in the Chair.)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

Mr. Speaker: Question No. 41(2703) Minister for Revenue.

### పేదలకు ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ

ప్రశ్న నెం.41(2703)

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ)– గౌరవనీయులైన రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రిగారు దయచేసి క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో పేదవారికి గృహ స్థలాల క్రమబద్ధీకరణ కోసం 2003, డిసెంబరులో జీఓయంయస్ నెం 166 లో జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయడం జరిగిందా;

**ఆ) అయితే, ఇప్పటి వరకు ఏదేని పురోగతిని సాధించడమయిందా; ఆ వివరాలేమిటి?**

**రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి(శ్రీ ధర్మాన ప్రసాదరావు):**

అ) అవునండీ. రాష్ట్రంలో 16.2.2008 తేదీ గల జీఓయంయస్ నెం .166 లో జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయడమయింది.

ఆ) పేద/దారిద్ర్య రేఖకు దిగువగా ఉన్నవారి విషయంలో సాధించిన పురోగతి వివరాలు(80 చదరపు గజాల వరకు)ః

1) స్వీకరించిన మొత్తం దరఖాస్తుల సంఖ్య ః 89,313

2) క్రమబద్ధీకరించిన మొత్తం దరఖాస్తుల సంఖ్య ః 6,867

3) తిరస్కరించిన మొత్తం దరఖాస్తుల సంఖ్య ః 77,736

4) పెండింగులో ఉన్న మొత్తం దరఖాస్తుల సంఖ్య ః 4,710

శ్రీ జూలకంటి రంగారెడ్డి ః అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చెప్పిన దాంట్లోనే – స్వీకరించిన మొత్తం దరఖాస్తుల సంఖ్య 89,313, దాంట్లో క్రమబద్ధీకరించిన మొత్తం/లబ్ధిదారులు 6,867 అని వుంది. అంటే ఎంత శాతం క్రమబద్ధీకరణ చేశారు? పేదవాళ్లు పెద్దపెద్ద పట్టణాలలో కొన్ని సంవత్సరాల నుంచి రిక్షాలు తొక్కడానికి, అసంఘటిత కార్మికులుగా పని చేయడానికి, కూలీనాలీ చేసుకుని బతకడానికి వచ్చి, ఎక్కడెక్కడైతే ప్రభుత్వ ఖాళీ స్థలాలు ఉన్నాయో అక్కడ గుడిసెలు వేసుకుని ఏదో విధంగా కష్టపడుతూ జీవనం గడుపుతున్నారు. అలాంటి పేదవాళ్లు గుడిసెలు వేసుకున్న స్థలాలను వారికే క్రమబద్ధీకరించి ఇవ్వాలని, వారికి

ఆ స్థలం మీద హక్కు కల్పించాలని  అనేక ఆందోళనలు, పోరాటాలు చేసిన ఫలితంగా 2003లో జీఓయంయస్ నెం .166 ను తీసుకొచ్చారు.

ఉ.10.10

దానిని బేస్ చేసుకొని ఈ ప్రభుత్వం జి.ఓ. నెం . 257, 258లను తీసుకురావడం జరిగింది. పేదవారికి క్రమబద్ధీకరణ పేరుతో  ఐదారు శాతం మాత్రమే సహాయం చేశారు.  దీనివల్ల చాలా పెద్దయెత్తున పెద్దవారికి సహాయం చేయడం జరిగింది.  మాజీ కలెక్టర్ నవీన్ మిట్టల్‌గారు ......

MR. SPEAKER: Please don't quote the names.

శ్రీ  జూలకంటి రంగారెడ్డిః పేపర్‌లో వచ్చింది అందరికీ తెలిసింది.  హైదరాబాదులో వందల వేల కోట్ల రూపాయల విలువైన భూములను అన్నిటినీ పెద్దవారికి క్రమబద్ధీకరణ చేశారు. ఈ జి.ఓ.ను దుర్వినియోగపరుస్తూ  పెద్దవారికి కొంతమంది అధికారుల సహాయంతో  భూములు కట్టపెట్టడం జరిగింది. ఉదాహరణకు హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఆనంద్ ప్రభాస్ సొసైటీ పేరు మీద  సిహెచ్.మల్లేష్‌కు 3569 చదరపు గజాలు, సిహెచ్.మధుమతికి, సిహెచ్.సునీతకు 2000చదరపు గజాలు,  ఎల్.రాజ్యలక్ష్మికి 2000చదరపు గజాలు,  వై.హరిశ్చంద్రప్రసాద్‌కు, వై.తేజస్వినికి  2000 చదరపు గజాలు, ఎమ్.పి.వత్సల, ఎల్.శిరీషకు 2000  చదరపు గజాలు,   జి. వెంకట సుబ్బమ్మ, జి.పద్మావతికి 2000  చదరపు గజాలు ఇచ్చారు. ఈ విధంగా బంజారాహిల్స్‌లో ఆనంద్ ప్రభాస్ సొసైటీలో  బినామీ పేర్లతో విలువైన భూమిని ఒకే సంస్థకు ఇవ్వడం జరిగింది.  అధికారంలో ఉన్నటువంటి పాలకులు, అధికారులు ప్రభుత్వ స్థలాలను కాపాడాలి.  ప్రభుత్వ స్థలాలను మనమే కాజేస్తే  ప్రజల ఆస్తులకు రక్షణ ఎలా ఉంటుంది?  అదే విధంగా ఎ.రమేష్, తోటమాను, కోటి – ఇఎన్‌టి ఆసుపత్రి స్థలమును 1277  చదరపు గజాలు, వై.నితిన్ కుమార్‌కు 527 చదరపు గజాలు, వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారికి 2075   చదరపు గజాలు,  వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి 3098 చదరపు గజాలు ఇచ్చారు.  ఇవన్నీ మీరు ఇచ్చినవే సార్.  ఈ రకంగా ప్రజలకు చెందవలసిన ఖనిజ సంపద, భూముల సంపద, గ్యాస్ సంపద ప్రకృతి నుండి వచ్చిన  సంపద మొత్తం ప్రజలకు చెందకుండా మనం కాజేస్తే ప్రజలు క్షమిస్తారా? ఖజానాలో డబ్బులు లేవని చెబుతున్నారు.  ఖజానాలోకి డబ్బులు ఎలా వస్తాయి?  ఖజానాకు వచ్చే సంపదను సంపన్నులకు కట్టపెడితే ఎలా వస్తుంది?  పేదవారికి, కార్మికులకు, దిక్కులేని వారికి  ప్రభుత్వ స్థలాలు పెద్ద పెద్ద నగరాలలో పట్టణాలలో  గుడిసెలు వేసుకునే వారికి 80 గజాల స్థలం ఇవ్వడంలేదు.  కొన్ని వేల గజాల స్థలాలను కొంతమంది పెద్దవారికి ఇచ్చారు.   ఈ జి.ఓ.లు  తెచ్చింది పెద్దవారికి స్థలాలు ఇవ్వడానికా?   విలువైన భూములను పేదవారికి ఇవ్వకుండా పెద్దవారికి కట్టపెట్టారు.   పాఠశాలలకు, ఆసుపత్రులకు కేటాయించిన భూములను కూడా వదలిపెట్టకుండా  పెద్దవారికి కట్టపెట్టడం జరిగింది.   89,313మంది పేదవారు ఇళ్ల క్రమబద్ధీకరణ కోసం ధరఖాస్తు చేసుకుంటే 6867 మందికి మాత్రమే ఇచ్చారు.  మిగిలిన వారు మనుష్యులు కాదా?  మనకు ఓట్లు వేయడం లేదా?  వారు ఈ సమాజంలో కష్టపడి పని చేయడం లేదా? ధరఖాస్తులు పెట్టుకున్న వారికి క్రమబద్ధీకరణ చేయాలి. ధరఖాస్తులు పెట్టుకునే వారికి గడువు అయిపోయిందని, కొత్తగా ధరఖాస్తులు తీసుకోవడానికి నిరాకరిస్తున్నారు.  ఎన్నో సంవత్సరాల నుండి ఉంటున్న పేదవారికి క్రమబద్ధీకరణ చేయడానికి సీలింగు పెడతారా?   పెద్దవారికి ఆ సీలింగు ఉండదా?  అధికారంలోకి వచ్చిన తరువాత

జరుగుతున్నది ఏమిటి? ప్రజలను మోసం చేయడం, ప్రజలకు సంబంధించిన మొత్తాన్ని కాజేయడం కోసం రెండు పథకాలు పెట్టుకున్నారు. ఈ రెండు పథకాలను మాత్రం జయప్రదం చేస్తున్నారు. 89313మంది దరఖాస్తులను పరిశీలించి 80 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతున్నాను. వారికి పక్కా గృహాలు మంజూరు చేయాలని కోరుతున్నాను.

MR. SPEAKER: Please conclude. You should not take so much time. Ask the question directly.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః ముఖ్యమైన సమస్య ఉంది.

మిస్టర్ స్పీకర్ః ముఖ్యమైన సమస్య ఉండవచ్చు. స్ట్రెయిట్ క్వశ్చన్స్ అడగండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః వందల వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను పెద్దవారికి ఏరకంగా కట్టపెట్టారు? ఇది అన్యాయం . వాటిని వెంటనే రద్దు చేయాలి. ధరఖాస్తు చేసుకున్న పేదవారికి క్రమబద్దీకరణ చేస్తారా, లేదా? ఈ అక్రమాలపై విచారణ జరిపి న్యాయం చేస్తారా, లేదా?

శ్రీ ఎస్.వెంకట వీరయ్య(సత్తుపల్లి)ః అధ్యక్షా, పెద్ద పెద్ద పట్టణాలలో, కార్పోరేషన్ స్థాయిలో నిబంధనలకు విరుద్ధంగా క్రమబద్దీకరణ చేస్తున్నారు. పేద ప్రజలకు రెగ్యులరైజ్ చేయడం కోసం ఈ చట్టం తెచ్చారు. కాని ఈ జి.ఒ. ద్వారా పెద్దవారికి ఇస్తున్నాము. రంగారెడ్డిగారు చెప్పిన విధంగా నిబంధనలకు విరుద్ధంగా పెద్దవారికి ఇవ్వడం జరిగింది. దానిలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి? సొసైటీలో బినామీ పేర్లతో స్థలాలు తీసుకున్న వారి వివరాలు సభముందు ఉంచాలని మంత్రిగారిని కోరుతున్నాను. కడప మేయర్‌గారికి సంబంధించి హైదరాబాద్‌లో ఒక మహిళకు సంబంధించిన భూమిని ఆక్రమించారని, దానిని రెగ్యులరైజ్ చేశారని చెప్పాము. దాని గురించి కూడా సభకు చెప్పాలని కోరుతున్నాను. అదేవిధంగా ఖమ్మం పట్టణంలో ఎన్ఎస్‌పి కెనాల్స్ మీద... .

(కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం)

నువ్వు చెప్పవయ్యా.

(అంతరాయం )

MR. SPEAKER: Avoid taking names. I request you to avoid taking names.

శ్రీ ఎస్.వెంకట వీరయ్యఃనేను చెప్పే ఆరోపణలు అవాస్తవమైతే వాళ్లను చెప్పమనండి. ఈ రోజు ఒకటి అడుగుతున్నాను. పేర్లు చెప్పను కాని, గవర్నర్‌గారికి దగ్గరికి వెళ్లి చెప్పడం జరిగింది. ఖమ్మం పట్టణంలో 5వేల మందికి పైగా ఎన్ఎస్‌పి కెనాల్స్‌లో ప్రభుత్వ కాల్వల మీద ఆక్రమించుకొని ఉన్నారు. అది లా అండ్ ఆర్డర్ సమస్య. వారందరికీ ఊరి చివర ఇస్తామని ఇచ్చారు. వాటిని రెగ్యులరైజ్ చేస్తారా? పట్టణం నడిబొడ్డున ఎన్ఎస్‌పి కాల్వ మీద ఉన్న వారికి, ఊరి బయట ఇవ్వడానికి సంబంధించి చర్య తీసుకుంటారా , లేదా?

సత్తుపల్లిలో 1500 మందికి ఇవ్వాలని ఎన్నికల కంటే ముందు గుర్తించారు. పట్టణాలలో ఉన్న పేద ప్రజలకు సంబంధించి తీవ్రమైన సమస్య. భూ సేకరణకు సంబంధించి స్పష్టమైన విధానాన్ని ప్రవేశపెట్టి వారికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బండారు సత్యానందరావు(కొత్తపేట): అధ్యక్షా, పేదవారి కోసం 80 గజాల స్థలం కోసం జిఒ.ను తీసుకువచ్చారు. పేదవారికి ఉపయోగ పడాలని తెచ్చిన జి.ఒ. వల్ల పెద్దలకు ఎక్కువగా ఉపయోగపడుతుందని తెలుస్తుంది. 80 గజాల పైబడి 2000 చదరపు గజాల వరకు రెగ్యులరైజ్ చేసిన సంఘటనలు ఉన్నాయి. ఆ విధంగా ఎంతమందికి రెగ్యులరైజ్ చేయడం జరిగింది?
ఉ.10.20

ఎంత ల్యాండ్‌ని ఆ విధంగా రెగ్యులరైజ్ చేశారు? ఈ జీవో ఎనభై గజాల లోపు వారికి మాత్రమే వర్తిస్తుందా లేదా ఎనభై గజాలు పైన వారికి కూడా వర్తిస్తుందా? ఆ విధంగా జీవోలో ప్రొవిజన్ ఉంటే ఎంత మందికి ఎంత భూమిని రెగ్యులరైజ్ చేశారో చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, మిత్రులు జాలకంటి రంగారెడ్డి గారు పేదలకు సంబంధించి కొన్ని అంశాల గురించి లేవనెత్తారు. వారిని నేను అభినందిస్తున్నాను. వారు దాని గురించి ప్రస్తావించడంలో నాకు ఏ విధమైన అభ్యంతరం లేదు కాని ఆ ప్రక్రియలో కొంత మంది మీద ఆరోపణలు చేశారు. వారు కూడా మూడవ సారి ఎం.ఎల్.ఏగా ఎన్నికయ్యారు. ఇట్లాంటి ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదు. వారిని సమర్థించడానికి ఇక్కడ ఎవరూ లేరు. రాజశేఖర రెడ్డి గారి మీద, ఇంకొరి మీద ఈ విధంగా ఆరోపణలు చేశారు. అది కరెక్ట్ కాదు. జీవో నెం. 166 కింద వాళ్లెవరికీ భూములను రెగ్యులరైజ్ చెయ్యలేదు. ఇలాంటి బాధ్యత లేని మాటలు మాట్లాడితే నేను కూడా ఇక్కడ మాట్లాడకుండా ఊరుకోలేను. ఏదైనా ఉంటే స్పెసిఫిక్‌గా చెప్పమనండి. ఈ జీవోలో చాలా కేటగారికల్‌గా ఇవ్వడం జరిగింది. 2003 సంవత్సరం అని ఎందుకు కటాఫ్ డేట్ పెట్టామని ఆలోచించినప్పుడు, నేడున్న కాంగ్రెస్ పార్టీ నాడు అధికారంలో లేదు, కాంగ్రెస్ ప్రభుత్వంచే ఆక్యుపై చేసుకున్నటువంటి భూములను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తుందన్న మోటీవ్ అట్రిబ్యూట్ కాకుండా ఉండడానికి 2003 సంవత్సరం అని డేట్ తీసుకోవడం జరిగింది. ఇళ్ల స్థలాల గురించి తెలుగుదేశం పార్టీ సభ్యుడు ఒకాయన మాట్లాడారు. ఖమ్మం జిల్లాలో ఆక్యుపై చేసిన స్థలం ..... అయిదు సంవత్సరాల నుండి పది సంవత్సరాల నుండి ఉన్నది కాదు, వారు 15 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు కూడా ఉంది. దానికి పరిష్కారాన్ని ఆలోచించలేదు. కొన్ని ఇళ్లు శాంక్షన్ చేసినప్పుడు చిన్న చిన్న హ్యాబిటేషన్‌కు భూమి అవసరం పడితే అక్వైర్ చేసి, ఇళ్ల స్థలాలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని గడచిన ఆరు సంవత్సరాలుగా పెద్ద ఎత్తున చేసిన విషయాన్ని రంగారెడ్డి గారు మరచిపోకూడదు. బహుశ: రాజకీయ పార్టీలకు కొన్ని లక్ష్యాలు ఉన్నాయి కనుక మరచిపోతే మరచిపోయి ఉండొచ్చు కాని, ప్రజలైతే మరచిపోలేరు. ఆ నేపథ్యంలో పట్టణాలలో కూడా ఇటువంటి ఆక్యుపేషన్స్ ఉన్నాయి. జీవో నెం. 166 లో విషయాలు చాలా క్లియర్‌గా ఉన్నాయి. అన్ అబ్జక్షనబుల్ గవర్నమెంట్ ల్యాండ్ ఏదైనా ఉంటే దానిని రెగ్యులరైజ్ చేయడానికి ఎనభై స్క్వేర్‌యార్డ్స్ వరకు ఫ్రీ అఫ్ కాస్ట్‌తో ఇవ్వచ్చు. అతను బి.పి.ఎల్ ఫ్యామిలీకి చెందిన వాడై ఉండాలి. అయితే ఒకవేళ అతనికి ఎలీనబుల్ రైట్ కావలసి వస్తే, 2003 సంవత్సరం మార్కెట్ వాల్యూ ప్రకారం ఇరవై అయిదు శాతం చెల్లిస్తే ఎలీనబుల్ రైట్స్ ఇచ్చే కార్యక్రమాన్ని కూడా ఇందులో పెట్టాము. 2000 వరకూ మాక్సిమమ్ అని పెట్టాము. ఎందుకు పెట్టామో మీకు అర్థం అవుతుంది. పెద్ద వాళ్ల కోసం చేసే కార్యక్రమం కాదని మీకు అర్థం అవుతుంది. మీరు రెగ్యులరైజ్ చేసిన సంఖ్యను చూసినప్పుడు

అట్రిబ్యూట్ చెయ్యలేరు. ప్రభుత్వం చేసిన దాంట్లో టోటల్ అప్లికేషన్స్‌లో 80 స్క్వేర్ యార్డ్స్ ఉన్న వాటిలో 6867 అప్లికేషన్స్‌ని కన్సిడర్ చేయడం జరిగింది.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ మోత్కుపల్లి నర్సింహులచే అంతరాయం)

MR. SPEAKER: Please resume your seat.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ మోత్కుపల్లి నర్సింహులచే అంతరాయం)

When you are thinking it is an important subject, listen to what the Minister is saying. దయచేసి కూర్చోండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : దీంట్లో పెద్దలకు చేసామని అన్నారు. ఎక్కడ పెద్దలకు చేసామో చప్పమనండి. ఒక స్టేట్‌మెంట్‌ను మీకు ఇస్తాను. పెద్దలకు చేసిన కార్యక్రమం ఎక్కడ ఉంది దీంట్లో ? ఇది ప్యూర్‌లీ పేద వారి కోసం తెచ్చిన కార్యక్రమం. పట్టణాలలో సంవత్సరాల తరబడి, దశాబ్ధాల తరబడి ఆక్యుపై చేసిన వారికి ... ఏనాడు ఆలోచించనటువంటి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ చేసింది. దానినిహర్షించాలా వద్దా? ఇంకా కొంతమందికి చేయగలమని చెప్పగలము. గవర్నమెంట్‌కి ఇంటెన్షన్ లేదనే విషయంలో ఎంతమాత్రం వాస్తవం లేదు. ఈ నేపధ్యంలో కొంతమంది అధికారుల పేర్లు చెప్పారు. ప్రభుత్వంలో ఎవరు అధికారంలో ఉన్నా కలెక్టర్, సి.సి.ఎల్.ఏ ఇటువంటి అధికారులే వీటిని ఫ్రేం చేస్తారు. ఒక పర్టిక్యులర్ ఇష్యూలో గైడ్‌లైన్స్ డీవియేట్ అయినా, లేదంటే విధానపరమైన వయిలేషన్స్ ఉంటే దాని మీద కంప్లెయింట్స్ వస్తే వెరిఫై చేసి తొలగించడమో, స్టాప్ చేయడమో జరుగుతుంది. స్పెసిఫిక్‌గా కంప్లెయింట్స్ ఇవ్వమనండి. పర్టిక్యులర్ కేసును జీవో నెం. 166 లోకి రానివ్వకుండా చేశారని చెబితే దానిపై ఎంక్వైరీ చేయిద్దాము. ఏమైనా ఉంటే ఆపు చేయిద్దాము. ఇంటెన్షనల్‌గా ఎవరైనా చేశారు అని అంటే చర్య తీసుకుందాము. ప్రతి దానికి మోటీవ్స్‌ని అట్రిబ్యూట్ చేసి, నిరసన తెలియచేయడం, వాళ్లను కించపరిచి వాళ్లను డిఫెండ్ చేసుకోవడానికి అవకాశం లేకుండా చేసి మాట్లాడడం అనేది పద్ధతి కాదు. హైదరాబాద్ కలెక్టర్ అని, ఒక పర్టిక్యులర్ వ్యక్తి అన్నది ప్రశ్న కాదు. ఎవరు కలెక్టర్ అయినా, ఎవరు సెక్రటరీ అయినా, సీనియర్ అధికారి అయినా ఎప్పుడైనా పొరపాటు పడితే, చెక్ చేయడానికి సుపీరియర్ అథారిటీ ఉంటుంది. గవర్నమెంట్‌లో చెక్స్ అండ్ బ్యాలెన్సెస్ ఉంటాయి. ఇవన్నీ చేసి ఫైనల్ చేస్తాము. ఇర్రెగ్యులర్ గా చేసామనడానికి ఒక కేసును చూపించమనండి. రెగ్యులరైజేషన్ విషయంలో కేవలం 250 స్క్వేర్ యార్డ్స్ లోపు ఉంటే, జీవో నెం. 166 పరిధిలో అన్ని కండిషన్స్ ఫుల్‌ఫిల్ అయినటువంటివి మాత్రమే కలెక్టర్ కమిటీ పరిధిలో జరుగుతాయి. 250 స్క్వేర్ యార్డ్స్ దాటిన ప్రతి అప్లికేషన్ మళ్లీ అయిదు వందల స్క్వేర్ యార్డ్స్ వరకూ సి.సి.ఎల్.ఏలో ఉండే ఆఫీసర్స్ కమిటీలో మాత్రమే పరిశీలన చేయబడుతుంది. అయిదు వందల స్క్వేర్ యార్డ్స్ దాటి అప్ టు 2000 స్క్వేర్ యార్డ్స్ వరకూ గవర్నమెంట్ లెవల్‌లో జరుగుతుంది. 2000 స్క్వేర్ యార్డ్స్ దాటిన అప్లికేషన్స్ కేటాయించబడవు. ఇది కూడా 2003 సంవత్సరం ముందు ఆక్యుపై చేసినవే కాని తరువాత ఆక్యుపై చేసినవి కాదని మనవిచేస్తున్నాను. దీనిని వేరు వేరు పద్ధతుల కింద ఆమోదించవచ్చు. వివరాలు చాలా క్లియర్‌గా ఇచ్చాము. రంగారెడ్డి గారికి ఛార్జ్ పంపిస్తాను. ఏ జిల్లాలో ఏ కేటగిరీ కింద ఎన్ని చేసామో ఇందులో క్లియర్‌గా ఉన్నాయి. ఇప్పుడు అప్లై చేసినటువంటి వారు ఎవరైనా 80 స్క్వేర్ యార్డ్స్‌కి సంబంధించి ఎలిజిబుల్ పీపుల్ ఉంటే entertain చేయమని చెబుతాము. ఇది ఒక మార్గం. కేవలం పేద వారికి ఇళ్లు కల్పించే ప్రక్రియలో జీవో నెం. 166 ఒకటే కాదు. అనేక రకాలుగా ల్యాండ్ అక్వైర్ చేసాము. లక్షలాది మందికి భూపంపిణీ చేస్తున్నాము. ఈ ఆలోచనలన్నీ ఈ ఆరు సంవత్సరాలలో వచ్చినవే. ఇంతకు ముందు ప్రభుత్వం ఈ పనిచేయలేదు కదా! ఈ ప్రభుత్వానికి సంబంధించి పేద వారికి వ్యతిరేకంగా ఏ నిర్ణయం తీసుకోలేదని మనవిచేస్తున్నాను. ఈ ఛార్ట్‌ను వారికి

పంపిస్తున్నాను. ఏదైనా స్పెసిఫిక్‌గా కంప్లెయింట్ ఉంటే రాయమనండి, తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము, రెక్టిఫై చేస్తాము.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, పెద్ద వాళ్లకు మాక్సిమమ్ ఎంతవరకూ నామినల్ రేటు మీద ఇవ్వడానికి గవర్నమెంట్‌కు అధికారం ఉంది? మీకు రికార్డ్స్ చూపిస్తాము. కొంతమంది పెద్దవారికి ఇవ్వాలని, దరఖాస్తు చేసుకున్నప్పుడు, విలువైన ల్యాండ్ ఇవ్వడం సాధ్యం కాదని రెవెన్యూ ఆఫీసర్స్ రికార్డెడ్‌గా రాసుకొచ్చారు. మీకు చూపిస్తాము. మళ్లీ 15, 20 రోజుల తరువాత అదే పర్సన్‌కు పొసెషన్‌లో ఉన్నారు, ఇవ్వొచ్చు అని రికమండ్ చేశారు. రెవెన్యూ అధికారులు రాసినటువంటి మినెట్స్ ఉన్నాయి. చూపిస్తాను. పేద వాళ్ల వేల సంఖ్యలో దరఖాస్తులు పెట్టుకుంటే ఏదో సాకుతో అన్ని దరఖాస్తులను రిజక్ట్ చేసి, వాళ్ల గుడిసెలను తీసివేశారు. ఇప్పుడు 89 వేల పేద మంది దరఖాస్తు పెట్టుకుంటే వారికి క్రమబద్ధీకరణ చేసే విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు? ఎందుకు చిన్న చూపు చూస్తున్నారు? కేవలం 6867 మందికి ఇచ్చి మిగతా దరఖాస్తులన్నింటినీ ఎందుకు రిజక్ట్ చేశారు? పెద్ద వాళ్లు దరఖాస్తు పెట్టుకుంటే మీరు నిర్ణయించిన రేటు ప్రకారం, ఎవరి అప్లికేషన్స్‌ను నిరాకరించకుండా ఇచ్చారు. మీరు పేద వాళ్ల కోసం ఉన్నారా లేక వాళ్ల కోసం ఉన్నారా? నేను డాక్యుమెంట్స్ చూసాను. నేను కచ్చితంగా వారికి అందిస్తాను. దాని పైన యాక్షన్ తీసుకుంటారా, రద్దు చేస్తారా ? వాస్తవాలను చూపిస్తాను, రద్దు చేస్తారా? దానికి సమాధానం చెప్పమనండి.

శ్రీ మల్లాది విష్ణు(విజయవాడ సెంట్రల్): అధ్యక్షా, జీవో నెం. 166 కింద విజయవాడ నగరంలో చాలా మందికి రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం ఉంది. అప్లికేషన్స్ చాలా ఉన్నాయి. ముఖ్యంగా జీం నెం. 257, జీవో నెం. 258 లలో కూడా ఇరవై నాలుగు వేల వరకూ బి.పి.ఎల్ ఫ్యామిలీకి చెందిన వారికి వర్తిస్తుందని చెప్పారు. అది ఎనభై వేల వరకూ, అవకాశం ఉంటే ఇప్పిస్తే బాగుంటుంది. ఈ జీవో ప్రకారం రెవెన్యూకి సంబంధించి న ల్యాండ్స్ మాత్రమే రెగ్యులరైజ్ చేయడం జరుగుతుంది. ఇరిగేషన్ ల్యాండ్స్, ఆర్ అండ్ బి, ఎండోమెంట్స్ కి సంబంధించి అప్లై చేసుకున్న వారిలో అర్హులైన వారు విజయవాడ నగరంలో చాలా మంది ఉన్నారు.

ఉ.10.30

ఇందుకు గత నెల 28వరకు మాత్రమే సమయం ఉంది. వీలైతే పెంచే అవకాశం ఉంటే, సమయాన్ని మరికొంత పెంచడానికి పరిశీలించవలసిందిగా మీద్వారా మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 80 గజాల లోపు ఉన్నవారికి నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని కలెక్టర్లకు ప్రభుత్వంనుంచి ఉత్తర్వులు ఇస్తే బాగుంటుంది. విజయవాడ నగరంలో దాదాపు ఇరవై వేల మందికి ఇంతకు ముందు డి–ఫారం పట్టాలు ఇచ్చి ఉన్నాయి. ఆ స్థలాలపై పూర్తి హక్కుకోసం పట్టాదారులందరూ కోరుతున్నారు. ఆ విషయంలో ప్రభుత్వం సానుకూల ఆలోచన చేస్తే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MOHD.VIRASAT RASOOL KHAN (NAMPALLY): Sir, the answer given by the Hon'ble Minister is vague. Here the Hon'ble member has asked about the regularization of land under G.O.Ms.No.166. According to G.O.Ms.166, Government has power to regularize land up to 2000 sq. yards. Answer was given only for 80 sq.yards.

Many officers earned crores of rupees on this regularization scheme. I am not taking their names. The Joint Collector of Ranga Reddy district and number of MROs are involved in this regularization scheme. Government has suspended them. I want to

know what steps the Government is taking on those illegal regularizations. One more thing I want to know from the Hon'ble Minister is not even 1% of the land belonging to minorities haS been regularized. Why this discrimination against minorities? When a minority person approaches the concerned officer, they put number of questions whereas without any document hundreds of properties have been regularized.

I just want to quote one example. For regularization of his land, a person has submitted electricity bill. That person belongs to Minorities community. The concerned officer did not regularize his plot instead, he had sent his officers to Electricity department to find out whether the electricity bill is genuine or not. What is this Sir? I request the Hon'ble Minister to assure on the Floor of the House that all illegal regularizations would be revived.

శ్రీ కె.హరీశ్వర్‌రెడ్డి (పరిగి): అధ్యక్షా, మా జిల్లాలో గత ప్రభుత్వంలో పేదవారికి దాదాపు ముప్పై వేల మందికి పట్టాలు ఇచ్చారు. ఇంకా ముప్పై వేల మందికి పట్టాలు ఇవ్వడానికి తయారై సిద్ధంగా ఉన్నాయి. ఆ సమయంలో ఎన్నికలు రావడంతో అప్పుడు ఇవ్వలేదు. కానీ ఎన్నికల పూర్తి అయి సంవత్సరం పూర్తయినా కానీ ఇంతవరకు ఇవ్వలేదు. సర్వే పనులు పూర్తి అయి సిద్ధంగా ఉన్నాయి. కానీ నగరంలో ఈఎన్‌టీ ఆసుపత్రికోసం ఆ స్థలాన్ని నవాబులు ఇస్తే దానిని ఈ ప్రభుత్వం ధనవంతులకు రెగ్యులరైజ్ చేయడం ఏమిటి? అదే విధంగా ప్రభుత్వ భూముల్లో ఉన్న పేదలకు ఆయా స్థలాలను రెగ్యులరైజ్ చేయడానికి అనువుగా ఈ జీవోను ఇస్తే, దానిని అడ్డం పెట్టుకుని చాలా దారుణాలు జరుగుతున్నాయి. పేదవారికి ఇవ్వవలసిన భూములు సర్వేచేసి జారీచేయడానికి సిద్ధంగా ఉన్నా మా జిల్లాలో ఇంతవరకు ఇవ్వలేదు. అటువంటివి మంజూరు చేయకుండా పేదవారికోసం జారీచేసిన జీఓను అడ్డం పెట్టుకుని ఈ విధంగా చేస్తే మా జిల్లాలో మాత్రం పేదవారికి చాలా నష్టం జరుగుతుంది. గత ఆరు సంవత్సరాలనుంచి మీరు కేవలం అయిదారు వేల పట్టాలు మాత్రమే పేదలకు ఇచ్చారు. అధికార్లు చేసే తప్పుల గురించి మాట్లాడుతుంటే కలెక్టర్ల పేర్లు చెప్పవద్దని మీరు అంటారు. కావున ఆయా కలెక్టర్లు జారీచేసిన ఉత్తర్వులు, కేటాయింపుల మీద నిషేధం పెట్టి, సర్వే చేసి, ఎంక్వయిరీ చేసి బాధ్యులైన వారిమీద చర్యలు తీసుకోండి. ప్రతి చిన్నదానికి కోట్ల రూపాయలు ఇస్తున్నారు. కలెక్టర్లు ఇలా చేసినందుకు వారు జారీచేసిన ఉత్తర్వులమీద బ్యాన్ విధిస్తానని ఇప్పటికైనా మంత్రిగారు చెప్పలేదు. ఆ విషయాలు గత కొన్ని నెలలుగా పత్రికల్లో వస్తున్నాయి. కాబట్టి వాటిపై విచారణ జరిపించి, సంబంధిత అధికార్లు తప్పు చేశారా, లేదా అని చూసుకోవాలి. అదే విధంగా పేదలకు మా జిల్లాలో పట్టాలు ఎపుడు ఇస్తారో చెప్పాలి. ముప్పై వేల పట్టాలు సిద్ధంగా ఉన్నాయి. దాదాపు ఆరు సంవత్సరాలనుంచి ఒక్క పట్టా కూడా ఈ ప్రభుత్వం ఇవ్వలేదు.

శ్రీ గుండ మల్లేశ్(బెల్లంపల్లి): అధ్యక్షా, తమద్వారా మంత్రిగారిని ఒక ప్రశ్న సూటిగా అడుగుతున్నాను. క్రమబద్ధీకరణ అంటే అర్థం మారిపోయే విధంగా పేదవారి భూములను క్రమబద్ధీకరణ అంటే ఇరవై సంవత్సరాల నుంచి ఆయా స్థలాల్లో ఇళ్లు నిర్మించుకొని నివసిస్తున్నవారిని ఆ భూములనుంచి తొలగించడమా అని అడుగుతున్నాను. హైదరాబాదు నగరం నడిబొడ్డులో అనేక ఇళ్లను ఈ ప్రభుత్వం నేలమట్టం చేసింది. ఉదాహరణకు ఒక ఇంటి గురించి చెబుతున్నాను. వారి ఇంటిలో వారం రోజుల్లో పెండ్లి ఉండడంతో కార్డులు ముద్రించుకొని పెళ్లి ఏర్పాట్లు జరుగుతున్నాయి. అవి కూడా చూడకుండా మునిసిపాలిటీ అధికారులు పోలీసు బలగాలతో వచ్చి ఆ ఇంటితోబాటు చుట్టుపక్కల ఇళ్లను నేలమట్టం చేశారు. మీద్వారా మనవి చేసేదేమంటే, జీఓ 166 ద్వారా ఎంతమంది పేదవారికి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వారి స్థలాలను రెగ్యులరైజ్ చేశారు? ప్రభుత్వం ఫిక్స్ చేసిన రేట్ల ప్రకారం జిల్లా కలెక్టర్ గానీ, జాయింట్ కలెక్టర్‌గానీ ఎక్కడైతే అలాంటి సమస్యలున్నాయో ఆ సమస్యలను వారు అటెండ్ అయి, ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కూడా తీసుకోవడంలేదు. పెద్ద పెద్ద

ధనవంతులు ఇల్లీగల్‌గా ఆక్రమించిన ఎకరాల కొద్దీ భూములను క్రమబద్ధీకరణ పేరుతో వారికి అప్పగిస్తున్నాను. రెవిన్యూ శాఖమంత్రిగారు చాలా బాగా మాట్లాడే నైపుణ్యం కలిగినవారు. మంత్రులలో వీరే ఎక్కువగా మాట్లాడతారు. ఏదైనా గట్టిగా చెప్పే శక్తి ఉన్న మంత్రిగారు. వారు ఇవన్నీ ఆలోచించవలసిన అవసరముంది. దీనిమీద ఏ రకంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది? దీనిపై సమగ్ర విచారణకు సభా సంఘాన్ని వేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందా?

శ్రీ జి.కిషన్‌రెడ్డిః అధ్యక్షా, ఈరోజు మంత్రిగారు మాట్లాడుతూ రెండు వేల గజాలవరకు ధనవంతులకు క్రమబద్ధీకరణ చేయవచ్చునని చెప్పారు. వారు రికమెండ్ చేశారు. బంజారా హిల్స్‌లో ఒక కంపెనీకి సంబంధించిన భూమికి రికమెండ్ చేశారు. ఆ భూమిని క్రమబద్ధీకరించడానికి 1110, 1110, 1423, 1110 గజాలుగా డివైడ్ చేశారు. ధనవంతులకు సంబంధించి చట్టాన్ని ఎలా తూట్లు పెట్టవచ్చో తెలియజేస్తుంది. జీవోలు ధనవంతులకు చుట్టాలవుతున్నాయి. కానీ పేద ప్రజలకు మాత్రం ఇవి ఉపయోగపడలేదు. నేను వారి పేర్లు ప్రస్తావించదలచుకోలేదు. నా నియోజకవర్గంలో గత యాభై సంవత్సరాలనుంచి ఇరవై, ముప్పై, నలభై గజాలలో ఇళ్లు నిర్మించుకుని ఉంటున్నవారు వాటిని రెగ్యులరైజ్ చేయమని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే వారి స్థలాలను రెవిన్యూ అధికారులు రెగ్యులరైజ్ చేయరు. కానీ ధనవంతులకు మాత్రం వెంటనే రెగ్యులరైజ్ చేస్తారు. మీరు ధనవంతులకు రెగ్యులరైజ్ చేసిన స్థలాల లిస్టు నా వద్ద ఉంది. నేను సమాచార హక్కు చట్టంద్వారా తీసుకొన్నాను. ధనవంతులకు ఏవిధంగా రెగ్యులరైజ్ చేశారో ఆ పూర్తి లిస్టు నావద్ద ఉంది. పేద ప్రజలు సుమారు 89 వేల మంది తమ స్థలాలకు సంబంధించి రెగ్యులరైజ్ చేయమని దరఖాస్తు చేసుకుంటే అందులో 77 వేల దరఖాస్తులను మీరు తిరస్కరించారు. ధనవంతుల దరఖాస్తులను ఎన్ని తిరస్కరించారు? ఆ లిస్టులన్నీ నావద్ద ఉన్నాయి. ఈరోజు పేద ప్రజలు చాలా మంది హైదరాబాద్ నగరంలో అనగా సంజయ్‌గాంధీ నగర్‌తోబాటు అనేక బస్తీలలో రెగ్యులరైజేషన్‌కు దరఖాస్తు చేసుకుంటే వారి స్థలాలను రెగ్యులరైజ్ చేయలేదు. వారికి నీటి కనెక్షన్లు ఉన్నాయి, రేషన్ కార్డులున్నాయి, ఓటర్ల జాబితాలో వారి పేర్లున్నాయి. అయినా కూడా వారి దరఖాస్తులను తిరస్కరించి వేధిస్తున్నారు. వారు కలెక్టర్లు, తహశీల్దారు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అటువంటి పేదవారికోసం ఈ 166 జీఓను తీసుకొచ్చారు. కానీ ఆ జీఓ పేదవారికి ఉపయోగపడడంలేదు. పెద్దల భూములను ఈ జీఓను ఆధారంగా చేసుకొని ఏ విధంగా రెగ్యులరైజ్ చేశారో విచారించడానికి హై లెవల్ ఎంక్వైరీ కమిటీని వేయవలసిన అవసరముంది. పేదవారి స్థలాలకు సంబంధించి వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, జీవో నంబరు 166, 80 గజాలలో నివసిస్తున్న పేదవారి స్థలాలను రెగ్యులరైజ్ చేయడానికి జారీ చేశారు. ఇంత లిబరల్ జీవో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ ఇచ్చి ఉండరని నేను చెబుతున్నాను.

**ఉ.10.40**

ఏడు ప్రూఫుల్లో ఏ ఒక్కటి ఉన్నా 80 square yards స్థలాన్ని ఉచితంగా ఇవ్వాలని ఇచ్చిన దాంట్లో registered document of purchase 2003 కు ముందు పర్చేస్ చేసిన డాక్యుమెంటు ఉన్నా, ఎలక్ట్రిసిటీ కనెక్షన్ ఆ ఇంటికి కలిగి ఉన్నా, construction permission from the Local body కాంపిటీటివ్ అథారిటీ ఏది ఉంటే అది ఉన్నా, Receipt of payment of property tax ఉన్నా, వాటర్ సప్లై కనెక్షన్ డాక్యుమెంటు

ఉన్నా, హౌస్‌హోల్డ్ సప్లై కార్డు ఉన్నా, టెలిఫోన్ కనెక్షన్ డాక్యుమెంటు ఉన్నా ఈ ఏడు ప్రూఫుల్లో ఏ ఒక్కటి ఉన్నా 80 square yards వరకు బీదవానికి అభ్యంతరం లేని గవర్నమెంటు ల్యాండులో రెగ్యులరైజ్ చేసే జీఓ మీరు 65 సంవత్సరాల్లో ఎప్పుడైనా చూపించండి (తెలుగుదేశం పార్టీ సభ్యులనుద్దేశించి) అంటే ఈ ప్రభుత్వం బీదవాళ్లకు అనుకూలంగా చేసిందని మీరంటారా, చేయకూడని దాన్ని చేసిందా, చెప్పండి. మల్లేశ్ గారూ, మీరు పెద్దలు, సీనియర్ మెంబరు, ఈ జీఓ బీదవాళ్లకు చేయాలనే ఇంటెన్షన్‌తో వచ్చిందంటారా, కాదంటారా మీరు చెప్పండి. మీరు aggravate చేస్తున్నారు. 2000 square yards చేసిన ఒక వ్యక్తి 2003 రిజిస్టర్డ్ మార్కెట్ వాల్యూ ఏదైతే ఉందో ఆ రేటు చెల్లించాలి. ధనవంతులెవరికీ మేము ఉచితంగా చేసే కార్యక్రమం దీంట్లో లేదు. ధనవంతుల అడ్రస్‌లు చెప్పాల్సి వస్తే కాంగ్రెస్ పార్టీ దగ్గర ఎక్కడుంటాయి? కాంగ్రెస్ పార్టీ దగ్గర బీదవారి తాలూకు అడ్రస్‌లు ఉంటాయి. ఏదైనా ఉంటే కిషన్‌రెడ్డి గారి దగ్గర బీజెపి పార్టీ దగ్గర ధనవంతుల అడ్రస్‌లు ఉండాలి. వారేమైనా చెబుతారామో?

మీరు చూడండి, మొత్తం ఎన్ని square yards చేసారో. District Level Regularisation Committee అన్ని స్థాయిల్లో కలిపి ఇప్పటి వరకూ చేసింది 13094 దరఖాస్తులైతే State Level Regularisation Committee కి కేవలం 1276 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ప్రభుత్వానికి వచ్చింది కేవలం 469 దరఖాస్తులు మాత్రమే. అంటే ఏవైతే 500 square yards కంటే ఎక్కువ అంటే ధనవంతుల కేటగిరికి చేస్తామని చెప్పినవి ఇప్పటి వరకు State Government Level Committee కి పంపించినవి కేవలం 469 దరఖాస్తులు మాత్రమే. మీరు మాట్లాడేది అంతా ధనవంతుల కోసమని అంటున్నారు. ఈ రెండు పట్టాల్లో చేసినవి దాదాపు 6 వేల దరఖాస్తులు ఉంటే కేవలం 469 మాత్రం ఇంకా గవర్నమెంటుకి పంపాలి. అందులో చేసినవి ఇంకా 100 లేదా 150 కంటే ఎక్కువ ఉండవు. అంటే కేవలం ఈ జీఓ బీదవాళ్ల కోసం తెచ్చినదని రెగ్యులరైజ్ చేసినదాంట్లో కూడా మీకు క్లియర్‌గా కనిపిస్తున్నది.

విజయవాడ ఎంఎల్ఏ విష్ణు గారు అడిగారు, ఈ జీఓలో మరికొన్ని లిబరల్‌గా తీసుకునే అంశం ఉందా, బిపిఎల్ కేటగిరీ క్రింద ఉన్న ఇన్‌కమ్ క్రైటేరియాను ఏమన్నా మారుస్తారా అని అడిగారు. ఇవన్నీ పరిశీలించి ఎప్పటికప్పుడు బీదవాళ్లకు ప్రయోజనం చేకూర్చడంలో ఈ ప్రభుత్వానికేమీ అభ్యంతరం లేదు. అయితే unobjectionable పోరంబోకులు కాకుండా అన్నింటికీ అనుమతిస్తే కాలువ గట్లు, సుప్రీం కోర్టు ఆర్డరుకి వ్యతిరేకంగా ఉండే భూములన్నీ చేయవలసి వస్తుంది కాబట్టి అది సాధ్యం కాదని మనవి చేస్తున్నాను. చేయగలిగినవి ఏమన్నా ఉంటే తప్పకుండా వారు చెప్పినవి పరిశీలన చేస్తాము, సందర్భం వచ్చినప్పుడు ఆలోచన చేస్తామని మనవి చేస్తున్నాను. ఇతరత్రా రెగ్యులరైజేష్లకు సంబంధించి జీఓ 166 పరిధిలోకి వచ్చినవి నేను చెబుతాను. హరీశ్వర్‌రెడ్డి గారు ఎన్ని పట్టాలిచ్చారని అడిగారు. వారు సపరేట్‌గా ప్రశ్న వేస్తే గడచిన 6 సంవత్సరాలుగా రంగారెడ్డి జిల్లాలోనూ, హైదరాబాదు చుట్టుప్రక్కలా రకరకాల ప్రోగ్రామ్స్ కింద ఇళ్ల స్థలాలను ఇచ్చిన లిస్టంతా వివరంగా ఇస్తాను. ఏదేమైనా ఇంకా ఇళ్ల పట్టాలివ్వాలని వాదన చేస్తున్న ఏ పార్టీని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించదు. దానికి మేము కట్టుబడే ఉన్నాం. మా విధాన నిర్ణయం కూడా మేము చెబుతాం. ఇల్లు లేని ప్రతి బీదవాడికి స్థలం లేకపోతే స్థలం కూడా ఇచ్చి పూర్తిగా ఇల్లు నిర్మించే విధాన నిర్ణయం ఉంది. దానికే ప్రభుత్వం కట్టుబడి ఉంది. అది సంవత్సరం కావచ్చు, రెండు సంవత్సరాలు కావచ్చు లేకపోతే అదనంగా ఇంకా రెండు సంవత్సరాలు కావచ్చు. 65 సంవత్సరాల్లో పూర్తి చేయలేని లక్ష్యం మేము ఈ రెండు టర్మ్స్‌ల్లో పూర్తి చేస్తున్నందుకు నాకు సంతృప్తిగానే ఉంది కాబట్టి దానికి కట్టుబడి ఉంటామని, పూర్తి చేస్తామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

MR.SPEAKER: I think we had enough. ఇప్పటికి 45 నిమిషాలు అయింది. We will go on next question. No more, we had enough discussion, please cooperate with me. Firstly we had disturbances in the House. We lost one hour time. Then we had 45 minutes' discussion. How can we go on like this?

(అంతరాయం కొనసాగింపు)

Please leave it here. If you want to protest, please protest. We had enough discussion. If it is protest okay. Nothing else. They are requesting for review of the whole thing. నేను ఎక్కువ మంది సభ్యులకు ఎక్కువ సమయం ఇచ్చాను. దయచేసి సహకరించండి. Please leave it here.

Narasimhulu garu, you are on protest.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : సార్, ఎప్పుడు ఏ పర్టిక్యులర్ రెగ్యులరైజేషన్ మీద ఫిర్యాదు వచ్చినా యాక్షన్ చాలా సివియర్‌గా ఉంటుంది. ఇప్పుడే హరీశ్వర్‌రెడ్డి గారు చెప్పారు, ఒక ENT హాస్పిటల్‌కి, ఒక ఇండివిడ్యుయల్‌కి తగాదా ఉన్న కేసులో గవర్నమెంటు రెగ్యులరైజ్ చేసిందని కంప్లైంటు వచ్చింది. కంప్లైంటు రాగానే abeyance లో పెట్టడం జరిగింది. ఇప్పటికీ కూడా అది రెగ్యులరైజ్ చేయడానికి అనుమతించ లేదు. అలాగే ప్రతి కేసులోనూ ఎక్కడ కంప్లైంటు వచ్చినా యాక్షన్ తీసుకొంటున్నాము. అలాగే రసూల్‌ఖాన్ గారు అడిగారు, మైనారిటీలకు ఇవ్వకూడదనే జీఓ ఎక్కడా లేదు. ఏ అధికారైనా మీరు మైనారిటీ కాబట్టి మీకు ఇవ్వమని అంటే వాళ్ల మీద యాక్షన్ తీసుకొంటాము. ఒక్క కంప్లైంటు ఇవ్వమనండి, స్పెసిఫిక్‌గా అది రుజువైతే సంబంధిత అధికారిని సస్పెండ్ చేస్తాము. అలాగ ఈ జీఓలో ఎక్కడుంది? ఈ జీఓ పరిధిలోకి రాకుండా ఉన్న కేసుల్లో రిజెక్ట్ చేసి ఉంటారు. ఒకవేళ తగిన అర్హతలు ఉండి కూడా మైనారిటీ అయిన కారణంగా చేయకపోతే మాత్రం ఆ అధికారి ఎవరైతే ఉన్నారో వారిని సస్పెండ్ చేయడానికి వెనుకాడమని ఈ సభలోనే హామీ ఇస్తున్నాను.

MR.SPEAKER: I think we had enough. You are in protest, let it be short and sweet. Narasimhulu garu, please be brief.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు (తుంగతుర్తి): అధ్యక్షా, ధర్మాన ప్రసాదరావు గారు రెవెన్యూ శాఖామాత్యులు ఎప్పుడు మాట్లాడినా కూడా జారుడు బండ మీద జారినట్లుగా ఉంటుందే తప్ప నిలకడగా మాట్లాడినట్లు కనపడదు. నేను ఒక్క మాట మనవి చేస్తున్నాను. మంత్రి గారికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ప్రజల ఆస్తిని కాపాడటానికి ప్రయత్నం చేయమనండి. మేము ఖచ్చితంగా సపోర్ట్ చేస్తాము. ఎవరెవరు ఎక్కడెక్కడ కబ్జా చేశారో చెప్పవలసిన బాధ్యత అందరి మీద ఉంది. ప్రతిపక్ష సభ్యులుగా మా మీద మరింత బాధ్యత ఉంది. జీఓ నెం.166 ప్రకారంగా పేదవాళ్లకు 80 చదరపు గజాల కంటే ఎక్కువ ఇవ్వకూడదనేది మీరింతకు ముందు నుంచి చెబుతున్నారు. సంతోషం.

సార్, వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు ఏ జీ.ఓ. క్రింద కబ్జా చేశారో ఆలోచన చేయవలసిన అవసరం ఉంది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

శ్రీ ధర్మాన ప్రసాదరావు : సార్, పేదవాళ్లకి ఉచితంగా ఇవ్వాల్సి ఉంటే 80 చదరపు గజాలు ఇవ్వవలసి ఉంటుంది. అది కూడా alienable rights కావాలంటే 25 శాతం 2003లో మార్కెట్ వాల్యూ ప్రకారం

చెల్లించవలసి ఉంటుంది. బిపిఎల్ కూడా 80 చదరపు గజాల కంటే ఎక్కువ కావలసి వస్తే అతను ఆ మ్యాట్రిక్స్‌లో ఉన్న ఛార్జెస్ చెల్లించవలసి వస్తుంది తప్ప బీదవానికి 80 చదరపు గజాల కంటే ఎక్కువ భూమిని రెగ్యులరైజ్ చేయకూడదనే మాట నేను చెప్పని మాటను చెప్పానని అంటున్నారు. అది కాదు. జీఓలో చాలా కేటగారికల్‌గా ఉంది. అధికారులు కూడా ఎక్కడా తప్పించుకోవడానికి లేకుండా జీఓలో రేట్లు మ్యాట్రిక్స్ అన్ని ఫిక్స్ చేశాము. అందువలన ఎవరూ తప్పించుకోవడానికి వీలు లేదు. 80 చదరపు గజాలైతే ఉచితంగా ఇవ్వాలంటే బిపిఎల్ కేటగిరి క్రిందకు రావాలి. ప్రభుత్వానికి చెందిన అన్‌అబ్‌జెక్షనబుల్ ల్యాండ్ అయి ఉండాలి. అదే ల్యాండుకి అతనికి alienable rights కావాలంటే 2000 వ సంవత్సరంలో ఉన్న మార్కెట్ వాల్యూ ప్రకారం 25 శాతం చెల్లించాలి. 80 చదరపు గజాల కంటే ఎక్కువ కావాలంటే బిపిఎల్‌కైనా ఇస్తారు. కానీ అతను ఆ మ్యాట్రిక్స్‌లో ఉన్నటువంటి 2000 వ సంవత్సరం రేట్లు చెల్లించాలి. కాబట్టి బీదవాడైతే 80 చదరపు గజాలు దాటి రెగ్యులరైజ్ చేయకూడదని జీఓలో ఎక్కడా చెప్పలేదు. నేను అనని మాటల్ని మీరు అన్నట్లుగా చెబుతున్నారు. అది కరెక్ట్ కాదు. జీఓ నెం.166 ప్రకారం ఎక్కడా, ఎవరూ తప్పించుకోలేని విధంగా తయారు చేయడం జరిగింది. అందుకోసం ఏ కమిటీ కూడా డీవియేట్ కావడానికి అవకాశం లేదు. అయినా డీవియేట్ అయితే ఎక్కడ కంప్లైంటు వస్తే, మా స్థాయిలో అయితే మేము ఆపుతున్నాం, కలెక్టర్ స్థాయిలో అయితే కలెక్టర్ ఆపుతున్నారు, సీసీఎల్ఏ స్థాయిలో సీసీఎల్ఏ ఆపుతున్నారు. దానికే ఉదాహరణగా నేను చెప్పాను. ఒక పర్టిక్యులర్ కేసు మీద ఆరోపణలు వస్తే దాన్ని వెంటనే మేము abeyance లో పెట్టడం జరిగింది. అనేక కేసుల మీద సీసిఎల్ గారు దర్యాప్తు జరుపుతున్నారు. ఇంకొన్ని కేసుల మీద కలెక్టర్ దర్యాప్తు జరుపుతున్నారు. ఇది నిరంతర ప్రక్రియ. దీన్ని అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : సార్, మాకు అర్థమవుతున్నదో లేదో తెలియదు కానీ ప్రజలకైతే అర్థమయ్యేటట్లు చేద్దాం. మంత్రి గారూ మీకు ఒక మాట మనవి చేస్తున్నాను. కంచే చేను మేసినట్లుగా ప్రభుత్వంలో ఉన్న పెద్దలే పేద ప్రజలకు చెందాల్సిన భూములను పెత్తందార్లు అధికారంలో ఉన్నటువంటి ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న నాయకులే కబ్జా చేస్తే ఎవర్ని అడగాలి? ★★[*] గారు ఏ జీఓ క్రింద భూమిని కబ్జా చేశారని అడుగుతున్నాను. ★★ గారు కూడా గురుకుల ట్రస్టు భూములను కబ్జా చేసినట్లుగా మనం పత్రికల్లో చూశాం.

MR.SPEAKER : You are on protest.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : ★★ గారు కూడా ఎకరాలకు ఎకరాలు కబ్జాలో ఉన్నట్లుగా పత్రికల్లో చూస్తున్నాం. ఏ జీఓ క్రింద ఆయన కబ్జాలో ఉందో చెప్పండి? జూబ్లిహిల్సులో ఉన్నటువంటి భూములన్నీ కూడా మీ మంత్రుల పేరు మీద కబ్జా చేసి దోపిడీ చేస్తున్నారా లేదా మీరు గమనించాల్సిన అవసరం ఉంది.

ఉ.10.50

MR. SPEAKER: You are on protest. Narasimhulu garu, you are on protest, please.

---

[*] Expunged as ordered by the Chair.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: ఇవాళ నేను చెప్పేదేమంటే సార్.. అంబేద్కర్ నగర్‌లో ఎకరం రూ. 50 లక్షల విలువ గలిగిన భూములు, 50 ఏళ్ల నుంచి కబ్జాలో వున్నటువంటి భూములు ఇవాళ కాంగ్రెస్ పార్టీ వాళ్లు రూ.2 వేలు, 3 వేలకు ఇచ్చి వాళ్లను అక్కడ నుంచి లేపినటువంటి ప్రయత్నం గురించి ఏం చెప్తారనేది ఈ ప్రభుత్వం చెప్పాల్సిన అవసరముంది.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: ఇది కరెక్టు కాదు. మెయిన్ అపోజిషన్ వాళ్లు. వాళ్లకు ధైర్యముంటే స్పెసిఫిక్ కేసులుంటే నోటీసులిమ్మనండి. నోటీస్ ఇచ్చి ప్రస్తావన తెమ్మనండి, మేము జవాబు చెప్పుకుంటాం. అలా మాట్లాడటమనేది బాధ్యత లేని తనం. కేవలం పత్రికల్లో చూసి.. మెయిన్ అపోజిషన్‌లో కూర్చుంటున్నారు. దీని క్రింద మీరు డిస్కషన్‌కు అలౌ చేయండి. అలౌ చేస్తే బ్రహ్మాండంగా ప్రభుత్వం జవాబు చెబుతుంది. వూరికే మాట్లాడి పారిపోవడం కాదు. మీరు డిస్కషన్‌కు రండి. మీరేదన్నా అలౌ చేస్తే డిస్కషన్‌కు అలౌ చేయండి, అప్పుడు చెబుతాం. వూరికే మీరు మాట్లాడి.. రాజశేఖర్ రెడ్డి గారు అని మాట్లాడటం ఇది పిరికివాని తనం తప్ప కరెక్టు కాదు.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : సార్, ★★ * గారి బావమరిది.. ★★ గారు....

MR. SPEAKER: No names will go into the record. You are on protest. All names are removed from the record. I request you to confine to your protest. I have allowed you to protest only. Otherwise if you give notice I will allow you. Now, you are under the concluding protest.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: అధ్యక్షా, మంత్రి గారిని ఈ లిస్టంతా కూడా సభ ముందు పెట్టమనండి. ఎవరెవరు, ఎక్కడెక్కడ కబ్జాలు పెట్టారో ఈ హైదరాబాదులో, జూబ్లీహిల్స్‌లో మొత్తం లిస్టంతా కూడా సభ ముందు పెట్టగలుగుతారా, లేదా అనేది వారిని చెప్పమనండి.★★ అనే ఆమె....

MR. SPEAKER: You are under a protest. You, please conclude your protest.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : సార్, హైదరాబాదులో★★ అనే ఒక మహిళ సార్. ఆమె భూమిని ★★ గారు కబ్జాలో పెట్టారు. పాపం పేదామె కోర్టుకు పోయింది సార్.

MR.SPEAKER: No names will go on records.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : కోర్టులో ఆమెకు అనుకూలంగా తీర్పు వచ్చింది. తీర్పు వచ్చినా కూడా ఇవాళ కేవలం మీకు రూ. 2 కోట్లిస్తాము, 4 కోట్లిస్తాము అని చెప్పి ఆమెను బెదిరించి, ఆ భూమిలో అక్రమంగా వాళ్లు ఇళ్లు కట్టుకుంటున్నటువంటి పరిస్థితి వుంది సార్. ఇది ఎంతవరకు న్యాయమని నేను అడుగుతున్నాను. మంత్రి గారూ....

MR. SPEAKER: Please conclude, other wise I will have to remove your mike. You are on protest. Please conclude.

* Expunged as ordered by the Chair.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులుః సార్... ప్రభుత్వ భూములు అమ్ముకుంటిరి, దేవాలయ భూములు అమ్ముకుంటిరి, భీంరావ్‌వాడలో వున్న హరిజనుల భూములు అమ్ముకుంటిరి, గ్రామాల్లో వున్న ప్రభుత్వ భూములన్నీ అమ్ముకుంటిరి. ఇవాళ ప్రతి ప్రభుత్వ భూమినీ మీ సొంత ఆస్తులుగా మార్చుకునే దానికే ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందే తప్ప, మరొకటి కాదని కూడా ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

MR. SPEAKER: Please conclude... Please conclude.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులుః ఈ సభ ముందు పెట్టండి. సార్, నేను మాట్లాడినవన్నీ మీరు పేర్లు కూడా తీసేశారు కదా. సార్.. సార్... (తమ స్థానం నుండి స్పీకర్ గారి వెల్ వద్దకు వచ్చారు). సార్, దయచేసి మీకు (శ్రీ ధర్మాన ప్రసాదరావు గారిని ఉద్దేశించి) దండం పెడతాను. మీకు ఏమాత్రం నిజాయితీ వున్నా లిస్టు సభ ముందు పెట్టండి. (అధికార పక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగడంతో తిరిగి తమ స్థానానికి వెళ్లారు)

MR. SPEAKER: Why did you come inside? I didn't understand. Your mike is on. Why did you come inside? What is this?

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు ః ఓకే సార్. నేను ఒక్కమాట చెబుతున్నాను సార్. స్పీకర్ గారూ... దయచేసి ఒక్క నిమిషం. ఎందుకంటే గుండె మండుతున్నది. పేదవాళ్లకు ఇవ్వాల్సిన భూములు, పేదవాడికి ఒక గుడిసె కోసం 40 గజాలు ఇవ్వలేని ఈ ప్రభుత్వం, పెత్తందార్ల కోసం కోట్ల రూపాయల విలువ చేసే భూములు కట్టబెట్టడం న్యాయం కాదని గుండె మండుతోంది సార్. గుండె మండి చెబుతున్నాను.

MR. SPEAKER: Please conclude.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులుః దయచేసి, ఇవాళ నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. ఈ కబ్జాదారులు ఎంతమంది కబ్జాలో వున్నారో, ఎవరెవరైతే ★★ * గారికి సంబంధించి గాని, ఈ మంత్రులకు సంబంధించిన వాళ్ల గాని....

(అధికార పక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

MR. DEPUTY SPEAKER: No names will go on the record.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులుః మొత్తం లిస్టంతా కూడా అసెంబ్లీలో పెట్టాలని ఈ సందర్భంగా మేము డిమాండ్ చేస్తున్నాం, దానికి మంత్రి గారు సమాధానమివ్వాల్సిందిగా నేను కోరుతున్నాను.

MR. SPEAKER: Yes, Q.No. 2660...

శ్రీ జూలకంటి రంగారెడ్డి ః సార్... సార్...

---

* Expunged as ordered by the Chair.

MR. SPEAKER: Do you want to protest? If it is protest I will allow you. Otherwise, the question is closed. You have already taken one hour. There should be some conclusion. Actually, six minutes' time is given for each question. We have to conclude here.

శ్రీ జూలకంటి రంగారెడ్డి ః చెప్తాం సార్.

మిస్టర్ స్పీకర్ ః ఇంకా చెప్పేదానికి సమయం లేదండీ. We have already spent one hour on this question.

శ్రీ జూలకంటి రంగారెడ్డి ః సార్, మన గౌరవ మంత్రి గారు......

MR. SPEAKER: See, there should be some end. మనం ఒక్క క్వశ్చన్‌కే గంట సమయం తీసుకున్నాము. We have to conclude here.

శ్రీ జూలకంటి రంగారెడ్డి ః సార్, ఇప్పుడూ.. మేమేదో అడిగామని మీరు సమాధానం చెప్పాలనేది కాకుండా ఈ జీఓ అనేది పేదవాళ్లకు న్యాయం జరిగేందుకు, పేదవాళ్ల స్థలాలకు క్రమబద్ధీకరణ జరిపేందుకు ప్రత్యేకంగా వచ్చింది. చాలా పెద్దఎత్తున పేదవాళ్లు, చాలా సంవత్సరాల నుంచి గుడిసెలు వేసుకుని వుంటున్నవాళ్లు దరఖాస్తులు పెట్టుకున్నా కూడా కేవలం 5, 6 శాతం మందికి మాత్రమే క్రమబద్ధీకరణ చేశారు. మిగతా దరఖాస్తులన్నీ ఏదోఒక సాకుతో రిజెక్ట్ చేయడం జరిగింది. ఇది అన్యాయం. కానీ, అదే సమయంలో ఈ జీఓను కొంచెం సవరిస్తూ, ఇంకా వేరే జీఓలను తీసుకొచ్చి ధనికులకిచ్చారని మేము చెబుతున్నాం. ఇచ్చింది వాస్తవం. ఆ విషయం ధర్మాన ప్రసాదరావు గారికి కూడా తెలుసు. వాళ్లేమన్నా కౌలుదారులా? లేకపోతే వాళ్లు ఎందుకు ప్రభుత్వ భూముల్లో వున్నారు? అందుకనే ప్రభుత్వ భూముల్లో ఒక్కొక్కరు అంత పెద్ద ఎత్తున ఎందుకున్నారు వాళ్లు? గుడిసెలు వేసుకుని వున్నారా వాళ్లు? లేకపోతే అక్కడేమన్నా వ్యవసాయం చేసుకుంటున్నారా వాళ్లు? మరి వాళ్లకు పెద్ద మొత్తంలో ఏ రకంగా ఇచ్చారనేదానికి గౌరవ మంత్రి గారిచ్చిన సమాధానంలో సరైన సమాధానం చెప్పలేదు. ఈ పేద వాళ్లకు మిగతావాళ్లకు కూడా న్యాయం చేస్తామని చెప్పలేదు కాబట్టి, ఇందులో చాలా అన్యాయం జరుగుతోంది. పేదవాళ్లకు చెందవలసిన భూములు కూడా పెద్దవాళ్లకు ఇస్తున్న విషయం వాస్తవమది. కాబట్టి, వారిచ్చిన సమాధానంలో సమాచారం సరిగ్గా రాలేదు కాబట్టి, నిరసిస్తూ వాకౌట్ చేస్తున్నాం.

(ఈ సందర్భంలో సిపిఎం పార్టీ గౌరవ సభ్యులు శ్రీ జూలకంటి రంగారెడ్డి గారు సభ నుంచి వాకౌట్ చేశారు)

MR.SPEAKER: Yes, you want to protest Satyananda Rao Garu?

శ్రీ బండారు సత్యానందరావుః అధ్యక్షా, సార్ పేదలకు గృహ స్థలాల క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తులు 89,313 వస్తే, అందులో 77,736 దరఖాస్తులు పేదలకు సంబంధించి 80 గజాల లోపల వున్న దరఖాస్తులను తిరస్కరించడం జరిగింది. దీన్నిబట్టి, ఈ జీఓ నెం.166 పేదలకు ఎంతవరకు ఉపయోగపడుతోంది? దీని ద్వారా ప్రభుత్వం ఏవిధంగా పేదలకు న్యాయం చేస్తోంది? అసలు ఎందుకు ఈ దరఖాస్తులు తిరస్కరించడం జరిగింది? ఏవిధమైన కారణాలతో ఈ దరఖాస్తులు తిరస్కరించారు? పేదల కోసం ఈ జీఓ పెట్టి పేదలకు ఉపయోగపడే రీతిలో వ్యవహరించకుండా, 166 జీఓ ముసుగులో ధనవంతులకు, పెద్దలకు 2 వేల గజాల వరకు

క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించడం జరిగింది. పేదలకు ఉపయోగపడని రీతిలో 5, 6 శాతం మందికే దరఖాస్తు చేసుకున్న వారిలో ఈ జీఓ ప్రకారం న్యాయం చేశారు. ఇంకా చాలామంది దరఖాస్తు చేసుకున్న పేదలకు న్యాయం చేయని పరిస్థితి వుంది. ఆ విధానానికి నిరసనగా, ప్రభుత్వ విధానానికి నిరసనగా ప్రజారాజ్యం పార్టీ తరపున మా నిరసన తెలియజేస్తున్నాం.

శ్రీ గుండ మల్లేష్ః అధ్యక్షా, భూముల క్రమబద్దీకరణకు సంబంధించిన విషయంలో గతంలో కూడా జీఓలొచ్చాయి. రన్నింగ్ కామెంటరీ బంద్ చేయండి. (మంత్రివర్యులు శ్రీ దానం నాగేందర్ గారిని ఉద్దేశించి) ఇప్పుడు కూడా 166 జీఓ తీసుకురావడం జరిగింది. అధ్యక్షా, 80 గజాల వరకు పేదవాళ్లకు ఉచితంగా భూమిని ఇవ్వడమనేది చాలా హర్షించదగ్గదే. కానీ, నేను ఈ సందర్భంగా మనవి చేసేదేమంటే 80 గజాలుండేటువంటి వాళ్లను, 20 ఏళ్ల నుంచి నివాసముండేటటువంటి వాళ్లకు చెందిన ఇళ్లను హైదరాబాదు నడిబొడ్డులోనే నేలమట్టం చేసినటువంటి సంఘటన మంత్రి గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రజలు వీధుల్లో ఆందోళన చేస్తున్నారు. అలాంటి వారి స్థలాల క్రమబద్దీకరణ పోయి, ఎక్కువగా పెద్దవాళ్లకు క్రమబద్దీకరణ చేయడంలో ఆంతర్యమేమిటి?

రెండవది, ఇది రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో చాలా తీవ్రంగా వుండే సమస్య. దీని మీద కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు సరైన పద్దతుల్లో స్పందించడం లేదు. పేదవాళ్లకు సంబంధించిన భూముల క్రమబద్దీకరణ విషయంలో ఇన్‌వాల్వ్ అయితే ప్రభుత్వానికి ఈ రేటు ఫిక్సేషన్‌కు సంబంధించిన విషయంలో ఆదాయం వస్తుంది. క్రమబద్దీకరణ ద్వారా వాళ్లకు పట్టాపై హక్కు వస్తుంది. అది కూడా చేతకాకపోతే ఈ గవర్నమెంట్ ఎందుకు సార్? నేను ఒక్క ఉదాహరణ చెబుతాను. ఆదిలాబాద్ జిల్లా బెల్లంపల్లిలో పెద్దలపల్లి అనే సెంటర్‌లో రెండు, మూడేళ్ల నుంచి క్రమబద్దీకరణకయ్యే డబ్బులు మేము కడతామంటే కూడా గవర్నమెంట్ దానికి సిద్ధంగా లేకపోతే మేమేం చెయ్యాలి? కాబట్టి, మంత్రి గారి సమాధానం సరిగ్గా లేనందువల్ల మేము ప్రొటెస్ట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంలో సీపీఐ పార్టీ గౌరవ సభ్యులు శ్రీ జి. మల్లేష్ గారు సభ నుంచి వాకౌట్ చేశారు)

ఉ.11.00

శ్రీ జి.కిషన్‌రెడ్డి : అధ్యక్షా, నేను రెండు విషయాల మీద నిరసన తెలియచేస్తున్నాను. ఎవరి మీదా ఆరోపణలు చేయడం లేదు. వాళ్లు చేయవలసిన పని నేను చేస్తుంటే, ఉదాహరణకు నా నియోజక వర్గంలో బర్కత్‌పురా బస్టాండు దగ్గర ఎస్సీ బాలికల అనాధాశ్రమం కోసం (బాల సదన్ అంటారు) 400 గజాలు రెవెన్యూ డిపార్టుమెంటు హ్యాండోవర్ చేస్తే నా ఏసిడి ఫండు నుంచి రూ.37 లక్షల ఖర్చు పెట్టి కన్‌స్ట్రక్షన్ మొదలు పెట్టిన తరువాత ఇదే రెవెన్యూ మంత్రి గారు దానికి స్టే ఇచ్చి 5 సంవత్సరాల నుంచి కట్టకుండా ఆపివేశారు. నేను రాజశేఖర్‌రెడ్డి గారి దగ్గరకు వెళ్లిన తరువాత నా నియోజక వర్గంలో 10 వేల గజాల అదనపు భూమిని స్కూలు బిల్డింగ్ కట్టడం కొరకు నాకు ఎలాట్‌మెంట్ చేశారు. రూ.1 కోటి 30 లక్షలు ప్రభుత్వం నుంచి శాంక్షన్ చేయించారు. రూ.40 లక్షల దాకా వెచ్చించి స్లాబు వేసే దశకు వచ్చిన తరువాత స్కూలు బిల్డింగ్ కొరకు నిర్దేశించిన ఆ స్థలాన్ని రద్దు చేసి రియల్ ఎస్టేట్ కంపెనీకి ఇచ్చింది ఈ ప్రభుత్వం.

(ఈ సందర్భంలో షేమ్, షేమ్ అని తెలుగుదేశం పార్టీ సభ్యులు అన్నారు)

గరల్స్ ఉర్దూ మీడియం స్కూలులో 500 మంది ఉన్నారు, మీకు నిన్న ఫొటోలు కూడా చూపించాను. అంత దయనీయంగా ప్రభుత్వానికి సంబంధించిన ఇన్‌స్టిట్యూషన్స్ విషయంలో కూడా ఆలోచన చేయకుండా రియల్ ఎస్టేట్ కంపెనీలకు, డబ్బున్న వాళ్లకు ఈ ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తున్నది. ఇంతకు ముందే చెప్పినట్లుగా పేదవారికి సంబంధించిన దరఖాస్తులు అనేకం పెండింగులో ఉన్నాయి. వాటి గురించి ప్రభుత్వం మాట్లాడటం లేదు. ఈ రకంగా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా నేను భారతీయ జనతా పార్టీ తరపున ప్రొటెస్ట్ రిజిస్టర్ చేస్తూ వాకౌట్ చేస్తున్నాను.

**(అనంతరం బిజెపి కి చెందిన గౌరవ సభ్యులు శ్రీ జి.కిషన్‌రెడ్డి సభ నుంచి వాకౌట్ చేశారు)**

డా.జయప్రకాశ్ నారాయణ్ (కూకట్‌పల్లి): అధ్యక్షా, పేదలు భూముల్ని ఆక్రమించుకుంటే క్రమబద్ధీకరించడం గానీ లేక మధ్య తరగతి వాళ్లు తెలియక ప్రభుత్వం టైటిల్స్ గ్యారెంటీ చేయట్లేదు కాబట్టి తెలియక కొనుక్కుని రిజిస్టర్ చేసుకుంటే దాన్ని క్రమబద్ధీకరించటం ఇవి రెండూ కూడా మంచి సాంప్రదాయాలు. కానీ ఇంత చర్చ జరిగినా కూడా బినామీల పేరుతో గానీ, సొంత పేర్లతో గానీ నిబంధనలు అతిక్రమించి 2000 గజాలు దాటిన వాళ్లకు క్రమబద్ధీకరించకూడదని స్పష్టంగా వచ్చినా కూడా వివరాలు బయట పెట్టడానికి ప్రభుత్వం దగ్గర ఏ మాత్రం మనసు లేదు. మళ్లీ ఇంకోసారి ఇంకో రూపంలో ప్రశ్న అడిగితే ఇస్తామంటున్నారు కానీ మీరు 80 గజాలు దాటి కలెక్టర్ స్థాయిలో గానీ రాష్ట్ర స్థాయిలో గానీ, ప్రభుత్వ స్థాయిలో గానీ ఎవరెవరకి ఎంతెంత క్రమబద్ధీకరించారు పరిస్థితులు ఏమిటో చెప్పడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా లేదని అంటే ఈ ప్రభుత్వం దగ్గర సమాచారం సేకరించాలని అంటే పళ్ల డాక్టర్ దగ్గర పళ్లు పీకించుకోవడానికి రోగి ఎంత కష్టపడతాడో ఈ ప్రభుత్వం సమాచారం ఇవ్వడానికి అంత కష్టపడుతున్నది. దీన్ని నిరసిస్తున్నాను.

రెండవ విషయం ఈ విధానంలో ఉన్న మౌలిక లోపం ఏమిటంటే తెలియక భూమిని కొనుక్కునట్లైతే టైటిల్స్ గ్యారెంటీ లేకుండా రిజిస్ట్రేషన్ ఉంది కాబట్టి వారికి న్యాయం చేయడం కోసం ఉద్దేశించిన ప్రకరణాన్ని తెలిసి బలవంతులైన వాళ్లు ఆక్రమించుకుని ప్రభుత్వంలో ఉన్న పలుకుబడిని ఉపయోగించుకొని ఆ తరువాత భూమిని

**క్రమబద్ధీకరించుకోవడానికి ప్రయత్నం చేయడం దానికి ఉపయోగించిన విధానం చాలా దారుణమైనటువంటిది. ఆ విధానాన్ని కొనసాగించడాన్ని నిరసిస్తున్నాను.**

جناب سید احمد پاشاہ قادری (Sri Syed Ahmed Pasha Quadri, Charminar Constituency): جناب اسپیکر صاحب! اس G.O.Ms.No.166 کے تحت، جس کے ذریعہ غریبوں کو اپنی زمینوں کے regularization کا موقع دیا گیا تھا، اس میں مسلمانوں سے بے شمار درخواستیں وصول کی گئیں، جو آج تک التوا میں ہیں۔ ہمارا مطالبہ ہمیشہ سے یہ رہا کہ جب regularization ہو رہا ہے تو اس میں یقیناً مسلمانوں کو بھی تناسبِ آبادی کے لحاظ سے برابر کا حصہ دیا جانا چاہئے۔ میں ہمارے منسٹر صاحب کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ ہماری بے شمار درخواستیں التوا میں پڑی ہوئی ہیں۔ آپ ان کو بھی اس جی۔او۔ کے تحت شامل کیجئے۔ اس میں ایک خاص بات یہ ہے کہ آپ نے اپنے جواب میں جن التوا میں پڑی ہوئی درخواستوں کا ذکر کیا، میں سمجھتا ہوں کہ اس میں غریبوں کی درخواستیں کم اور مالداروں کی زیادہ ہیں۔ آپ اس کے ذریعہ غریبوں کو سہولت پہنچائیے۔ اسپیکر صاحب! میں آخری بات یہ کہنا چاہتا ہوں کہ مجلس اتحاد المسلمین ہمیشہ یہ مطالبہ کرتی رہی ہے، آج بھی کرتی ہے، اور پھر دوبارہ بھی آپ کو یاد دلاتی رہے گی کہ آپ اس regularization کے ذریعہ جو کاروائی کر رہے ہیں، وہ صرف سرکاری زمینات کی حد تک ہی ہے۔ اوقاف کی زمینات پر جو لوگ ناجائز طور پر قابض ہیں، آپ ان کو اس میں شامل مت کیجئے۔ وجے واڑہ میں جو لوگ اوقافی زمینات پر قابض ہیں، آپ نے ان کے لئے regularization کر دیا۔ اوقافی زمینات پر آپ regularization کس طرح کر سکتے ہیں؟ آپ کو اس کا کیا حق ہے؟ کیا آپ اس کے مالک ہیں؟ آپ اس میں اوقاف کی زمینات کو مستثنٰی رکھئے۔ اس سلسلہ میں حکومت مسلمانوں کو جو نظر انداز کر رہی ہے، میں اس کے خلاف احتجاج کرتا ہوں۔

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

శ్రీ ధర్మాన ప్రసాదరావు : సార్, ఖాద్రి గారు అడిగారు, జీఓలో స్పెసిఫిక్‌గా ఒక ప్రాంతానికి రెస్ట్రిక్ట్ చేస్తూ గానీ లేదా ఒక మతానికి సంబంధించి గానీ ఒక కులానికి సంబంధించి గానీ ఎలాంటి ఆంక్షలు లేవు. వారు చెప్పినట్లుగా అధికారులను ఆదేశించడం జరుగుతుంది. మైనారిటీస్ గానీ ఇతరత్రా మెజారిటీస్ గానీ ఎక్కడా పరిగణనలోకి తీసుకోకుండా యాజిటీజ్‌గా జీఓలో ఉన్న కండిషన్స్ అమలు చేయాలని కోరడం జరుగుతుంది. కిషన్‌రెడ్డి గారు ఒక విషయం చెప్పారు. మంత్రి గారు ఎస్సీ బాలికల వసతి గృహానికి స్థలం ఇస్తే.... అసలు స్థలం ఎవరిచ్చారు, చెప్పమనండి. ఆ స్థలం ఇచ్చింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అని మనవి చేస్తున్నాను. ఆ స్థలం మీద క్వాజీ జ్యూడిషియరీ అథారిటీ క్రింద ఒక అప్లికేషన్ వస్తే తీసుకోకుండా ఉండలేము. దాన్ని ఎంటర్‌టైన్ చేసి అది వెకేట్ చేసిన విషయం కూడా నేను కిషన్‌రెడ్డి గారికి జ్ఞాపకం చేస్తున్నాను. స్థలం ఇచ్చింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే, క్వాజీ జ్యూడిషియరీ అథారిటీ క్రింద స్టే ఇచ్చి వెరిఫై చేసి ఒక ఆపర్ట్యునిటీ ఇచ్చి వెకేట్ చేయించింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే. ఇట్లాంటి నోటీస్ ఎట్రిబ్యూట్ చేయడం వలన కేవలం మీ స్థాయి పడిపోతుందే తప్ప ఇంకొకటి కాదు.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ స్థానాల నుంచి ముందుకు వచ్చి సభకు అంతరాయం కల్గించసాగారు)

MR.SPEAKER: I don't allow you. Please go to your respective seats.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : పెద్దలు జయప్రకాశ్ నారాయణ్ గారు దీని గురించి సభా సమక్షంలో ఉంచడానికి ఏమిటి అభ్యంతరం అన్నారు. అది కాదు. ఒక పర్టిక్యులర్ జీఓ క్రింద రెగ్యులరైజ్ చేసిన ప్రతీదీ ఆ

ఇండివిడ్యుయల్ పేరు, ఎక్స్‌టెంట్, సర్వే నెంబరు అన్ని వివరాలు నెట్‌లో ఉన్నాయి. కావలసిన సమాచారం అంతా అన్ని స్థాయిల్లో లభిస్తుంది. అదేమీ సీక్రెట్ డాక్యుమెంటు కాదు. తాలూకా ఆఫీసులో లభిస్తుంది, కలెక్టరేట్‌లో లభిస్తుంది, అన్నింటి కంటే మీరు కంప్యూటర్ లో ఇష్యూ చేసిన ప్రతి జీఓ డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం ఉంది. ఇంకా కాదని స్పెసిఫిక్‌గా ఏ మెంబరన్నా అడిగితే ఇప్పటి వరకూ చేసిన ప్రతి రెగ్యులరైజేషన్ జాబితా ఇవ్వడానికి కూడా ప్రభుత్వానికేమీ అభ్యంతరం లేదు. అదేమీ దాచిపెట్టేది కాదు, ఓపెన్‌గా ఉన్న విషయమేనని నేను మనవి చేస్తున్నాను. జీఓ ఎక్కడ కావాలంటే అక్కడ కంప్యూటర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని చూసుకునే వెసులుబాటు ఉంది, ట్రాన్స్‌పరెన్సీ ఉందనే విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

నర్సింహులు గారు చాలా విషయాలు చెప్పారు, వారేదో బీదలకు అనుకూలం అన్నట్లు చెప్పారు. అధ్యక్షా, మీరు చూస్తున్నారు, రాష్ట్రంలో పెద్ద యెత్తున బీదలకు స్థలాలు, ఇళ్లు సమకూర్చే కార్యక్రమం గడచిన 4, 5 సంవత్సరాలుగా జరిగిందనే విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇంత కంటే నేను చెప్పను.

(ఈ సందర్భంలో ట్రెజరీ బెంచెస్ నుంచి సభ్యులు బల్లలు చరిచారు)

కేవలం మాటలు మాట్లాడి కన్నీరు వొలకబోసినంత మాత్రాన మీరు పేదల పక్షపాతి అయిపోరు. పేదల పక్షపాతిగా క్రియాశీలకంగా కార్యక్రమం తీసుకున్నది కాంగ్రెస్ పార్టీ. మీరు గ్రామ, గ్రామాన చూడండి. ప్రతి హ్యాబిటేషన్‌లో ల్యాండ్ ఎక్వైర్ చేయడానికి పెద్దయెత్తున ప్రైవేట్ సర్వేయర్‌ని ఎక్వైర్ చేయడం, పెద్దయెత్తున ల్యాండ్ ఎక్విజిస్టుకి డబ్బు సమకూర్చడం ఊరూరా ఈ జాబితాలను ఐడెంటిఫై చేసి 1, 2, 3 కేటగిరీల కింద అనౌన్స్‌చేసి ఈ కేటగిరి 3 క్రింద వచ్చినవి రిజర్వ్ చేసి వాళ్లకు సైట్ సమకూర్చడానికి నిర్ణయం తీసుకోవడం ఈ ప్రభుత్వ కాలంలో జరిగింది తప్ప కేవలం పేదల ప్రక్కన ఉన్నట్లు మీరు మాట్లాడినా మీ ప్రభుత్వంలో పేదలకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవడానికి ఒప్పుకోరని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. కేవలం మీ మాటలు మిగిలిపోతాయి తప్ప దీన్ని సమర్థించిన వాళ్లు మీ పార్టీలో మీ విధానాలు ఉండవన్న విషయం గడచిన 15 సంవత్సరాల మీ పాలనలో మీకు అర్థమై ఉండాలి. మీరు మాట్లాడటం వలన ఇంపాక్ట్ ప్రజల మీద ఉండదనే విషయాన్ని మనవి చేస్తున్నాను. మీరు తీసుకునే ఒక నిర్ణయం వల్ల ఒక బీదవాడికి ఒక ప్రయోజనం కలిగితే దాని ఇంపాక్ట్ ఉంటుంది తప్ప మీరు ఇక్కడ శాసన సభలో కన్నీరు ఒలకబోయటం వలన కాంగ్రెస్ బీదలకు వ్యతిరేకం అని చెప్పడం వలన ఏమిటి ప్రయోజనమని అడుగుతున్నాను. 15 సంవత్సరాల్లో మీరు ఎందుకు ఇవ్వలేకపోయారని అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో ఉన్న బీదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి 15 సంవత్సరాల కాలం సరిపోలేదా అని అడుగుతున్నాను. మాకు ఇప్పుడు అధికారం ఉంది. ఆ అధికారం పూర్తయ్యే లోపు ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ పూర్తి చేస్తుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుకి మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని తెలుగు దేశం పార్టీ సభ్యులు సభకు అంతరాయం కల్గించసాగారు)

MR.SPEAKER: Please go and sit down. నేను పదే పదే నర్సింహులు గారికి ప్రొటెస్ట్ తెలియచేయడానికి మాత్రమే అవకాశం ఇస్తానని పదే పదే చెప్పాను. That is what was agreed upon. అందువల్లనే నేను ఆయనకు మాట్లాడటానికి అవకాశం ఇచ్చాను. I think the protest is over. It cannot go on like this. ఇప్పటికి ఈ ప్రశ్నకు 70 నిమిషాల సమయం అయింది. It cannot go on like this. I think there should be some procedure to stop this. I think we should leave it here.

ఉ.11.10

నర్సింహులు గారూ మీరు ప్రొటెస్ట్‌పైన ఉన్నారని నేను పదే పదే చెప్పాను. You cannot go on dictating terms like this. This is not correct. I request you to co-operate with me. We are just in the second question. I request you to kindly co-operate. It is not proper.

(Interruptions from TDP Members)

Now, the House is adjourned for Tea Break for 15 minutes.

**(The House then adjourned at 11-12 AM for Tea-Break for 15 minutes)**

ఉ.11.30

**(తేనేటి విరామానంతరం సభ ఉదయం గం.11.35 ని.లకు తిరిగి సమావేశమైంది)**
**(మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో వున్నారు).**

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

MR.SPEAKER: Now, we will make it single supplementary and try to finish it as soon as possible.

### రాష్ట్రంలో బియ్యం ఎగుమతి

ప్రశ్న నెం.42(2660)

SRI AMBATI BRAHMANAIAH (AVANIGADDA), ERRABELLI DAYAKAR RAO (PALAKURTHY), V.CHANDER RAO(KODAD), DNARENDRA KUMAR(PONNUR),

POCHARAM SRINIVASA REDDY (BUNSUVADA)- Will the Minister for Marketing be pleased to State:-

a) Whether it is a fact that Government have issued orders recently for waiver of collection of marketing cess on export of rice from the State;
b) If so, the extent of revenue loss to Government Exchequer on waiver of the said cess;
c) Whether the Government has noticed the irregularities being committed by the exporters after issuance of these orders; and
d) The action taken by the Government to arrest the irregularities in export of rice?

MINISTER FOR MARKETING AND WAREHOUSING (SRI C.DAMODAR RAJA NARASIMHA):

a) Yes Sir,
b) Rs. 8 crores approximately per year
c) No, Sir,
d) Does not arise.

శ్రీ అంబటి బ్రాహ్మణయ్య(అవనిగడ్డ): అధ్యక్షా, మంత్రివర్యులు మొదటి ప్రశ్నకు సమాధానం ''అవునండి'' అని ఇచ్చారు. ఒక సంస్థ లేదా పరిశ్రమ నష్టాల్లో వున్నప్పుడు గానీ, లేదా విదేశీ మారకద్రవ్యం ఆర్జించే అవకాశాలున్నప్పుడు గానీ, రాయితీలు ఇచ్చేటటువంటి సాంప్రదాయం వుంది. కానీ, రాష్ట్రంలో ఒక ప్రక్కన బియ్యం ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఈ బియ్యం ధరలు పెరగడం వల్ల సామాన్యుడి కడుపు మంట పెరిగేటటువంటి పరిస్థితులు. ఆ సందర్భంగా ప్రభుత్వం జి.వో.ఎం.ఎస్. నెంబర్. 171, తేది: 15-06-2010న విడుదల చేసింది. ఇది ఎవరి ప్రయోజనం గురించి ప్రభుత్వం జి.వో.ను విడుదల చేసిందో మంత్రివర్యులు సభకు తెలియపర్చాలని నేను మీద్వారా కోరుతున్నాను.

మీరే చెబుతున్నారు, ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలుపరిచేటటువంటి అనేక సంక్షేమ పథకాలను అమలుపరచడానికి ఖజానా ఖాళీ అయిందని చెబుతున్నారు. మరోప్రక్కన సెస్ 1% ను ఖచ్చితంగా మార్కెటింగ్ శాఖ వసూలు చేసేటటువంటి అధికారం ఆ శాఖకు వున్నప్పటికీ కూడా మీరు సుప్రీమ్ కోర్టు ఇచ్చినటువంటి నిర్ణయాన్ని కూడా ప్రక్కనపెట్టి, గత ఆరు సంవత్సరాల నుంచి ఉదాసీన వైఖరి అవలంభించి ఈ రాయితీని ఇవ్వడం వల్ల సుమారుగా యాభై నుంచి అరవై కోట్ల రూపాయల దాక ఈ రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం వాటిల్లింది. ఇది వాస్తవం అవునో, కాదో మంత్రివర్యులు తెలియపరచాలి.

మిస్టర్ స్పీకర్: మీరు సెస్‌ను కలెక్ట్ చేయమంటారు. అంతే కదా! You are requesting him to collect cess of 1%.

శ్రీ అంబటి బ్రాహ్మణయ్య: సార్, నేను ప్రశ్న వేయడమే చాలా అరుదు. మాట్లాడడం కూడా చాలా తక్కువ. దయచేసి నా ప్రశ్నను ముగించేందుకు సమయం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : అందుకనే, అదికాదు, నాకు అర్థమయ్యేందుకే నేను మిమ్మల్ని అడుగుతున్నాను. మీరు 1% సెస్‌ను కలెక్ట్ చేయమని అంటున్నారు. అంతే కదా!

శ్రీ అంబటి బ్రాహ్మణయ్య: అవునండి. సుప్రీమ్ కోర్టు ఇచ్చినటువంటి నిర్ణయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలుపరచలేదు. దానివల్ల ప్రభుత్వానికి యాభై నుంచి అరవై కోట్ల రూపాయలు సంవత్సరానికి నష్టం వస్తుందనేది అవునో, కాదో ఆలోచన చేయాలి. అంతేకాదు, బియ్యం ధరలు ఈనాడు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈవిధంగా బియ్యం ధరలు పెరుగుతున్నటువంటి ఈ పరిస్థితుల్లో ఈ జి.వో.ను తీసుకురావల్సినటువంటి అవసరం ఎందుకు వచ్చింది. ఐదు సంవత్సరాల నుంచి ఉదాసీన వైఖరిని ప్రభుత్వం ఎందుకు అవలంభించింది?

అదేవిధంగా రెండవ ప్రశ్నకు సంబంధించి నేను అడిగిందేమిటంటే, నష్టం సంవత్సరానికి ఎంత మేరకు వాటిల్లుతుందంటే, మంత్రిగారు సమాధానంగా ఎనిమిది కోట్ల రూపాయలని చెప్పారు. నష్టం వాటిల్లిందని తెలిసినా కూడా హైకోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చినా కూడా, మిల్లర్స్ లాబీకి మీరు లోబడి ఈ విధమైనటువంటి నిర్ణయం తీసుకోవడం సమంజసమా! ఎవరికి ఆ జి.వో. ప్రయోజనం చేకూరుస్తుందో ఆలోచించాలి.

అదేవిధంగా మూడవ ప్రశ్నకు సంబంధించి, ''ఈ ఉత్తరువులను జారీ చేసిన తరువాత ఎగుమతిదారుల ద్వారా జరుగుతున్న అవకతవకలను ప్రభుత్వం గమనించిందా'' అన్న ప్రశ్నకు మంత్రి గారు ''లేదండి'' అని సమాధానం ఇచ్చారు. ఈ మిల్లర్స్ అవలంభించేటటువంటి అవకతవకలు లేకపోతే అక్రమాలను ప్రభుత్వం గమనించిందా అని ప్రభుత్వాన్ని అడిగితే, సమాధానం ఇచ్చినటువంటిది ఆశ్చర్యకరంగా వుంది. దానిమీద మంత్రిగారి నుంచి వివరణ కావాలి. లేకపోతే మిల్లర్స్ చేసేటటువంటి అక్రమాలను మేము పరిశీలించడం లేదని మేము ఆ సమాధానం ద్వారా అర్థం చేసుకోవాలా? ఎందుకంటే మంత్రిగారు ''లేదండి'' అని సమాధానం చెప్పారు. ఒకసారి దయచేసి మంత్రిగారిని ఆలోచనచేయాల్సిందిగా నేను మీద్వారా వారికి మనవిచేసుకుంటున్నాను.

అదేవిధంగా కోట్లాది రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతున్నప్పుడు ఈ నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఏముంది. ఇది మిల్లర్స్ లాబీకి లోబడడం కాదా! రాష్ట్రం నుంచి మన దేశంలోని ఇతర రాష్ట్రాలకు అదేవిధంగా ఇతర దేశాలకు ఎగుమతి చేసేటటువంటి బియ్యం మీద ఖచ్చితంగా సెస్‌ను విధించాలి. దాన్ని ప్రభుత్వం దాన్ని తుంగలో త్రొక్కడం జరిగింది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి మొత్తం మీద కనుక ఆలోచన చేసుకున్నట్లైతే వెయ్యి నుంచి పదహేను వందల కోట్ల రూపాయలదాక నష్టం వస్తుంది. ఇది సామాన్య మానవునికి ఏ విధంగా కూడా ఉపయోగపడనటువంటి జి.వో.అని మీద్వారా మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను. వారి సమాధానంలో ఏ ప్రయోజనాన్ని ఆశించి ప్రభుత్వం ఆ జి.వో.ను విడుదల చేసిందో, ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందో, ఈ జి.వో.ను అమలుపరుస్తున్నారో అనే విషయాలను తెలియపరచవలసిందిగా మీద్వారా నేను మంత్రివర్యులను కోరుతున్నాను.

ఉ.11. 40

శ్రీ సి. దామోదర రాజనర్సింహ : అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు అంబటి బ్రహ్మణయ్య గారు ఈ మధ్య కాలంలో ఇష్యూ చేసిన జీఓ కు సంబంధించి ఎవరికీ ఉపయుక్తంగా లేదు. ఇది కేవలం మిల్లర్స్ లాబీయింగ్‌కు సహకరించే విధంగా ఈ జీఓ విడుదల చేశారనే అంశాన్ని ప్రస్తావన చేశారు. దీని పూర్వాపరాలు

మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తాను. 2000-01వ సంవత్సరంలో మొదటిసారి మిల్లర్స్ కోర్టును ఆశ్రయించడం జరిగింది. రెండవ గ్రూపు వారు కూడా రెండు సంవత్సరాల తర్వాత కోర్టును ఆశ్రయించడం జరిగింది. ఈ రెండు వర్గాలు కూడా కోర్టును ఆశ్రయించి notified commodity గా ప్యాడీ ఉన్నది, రైస్ ఉన్నది గనుక రెండు ఒకటే, రెండింటి పైన separate, separateగా మార్కెట్ ఫీజ్ వసూలు చేయకూడదు, ఒక దాని మీద కలెక్ట్ చేయాలి, ఇంకొక దాని మీద కలెక్ట్ చేయకూడదని చెప్పి వాళ్లు వాదనను వినిపించారు. ఆ మధ్య కాలంలో 2004-05వ సంవత్సరంలో group of Ministers ను ఏర్పాటు చేసి, ఉన్న వినతి పత్రాలను తీసివేసి కోర్టులో పెండింగులో ఉన్నప్పుడు తాత్కాలికంగా ఏమి చేయాలి? ప్రభుత్వ స్టాండ్ ఏమి ఉన్నదంటే rice notified commodity separate, ప్యాడీ notified commodity separate దాని మీద మార్కెట్ ఫీజ్ కలెక్ట్ చేయాలి. రైస్ మీద మార్కెట్ ఫీజ్ కలెక్ట్ చేయాలి. కోర్టులో కేస్ పెండింగులో ఉంది గనుక తాత్కాలికంగా ఈ representations పైన ఏ రకంగా రిలీఫ్ ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సమయస్ఫూర్తితో ప్రతిసారి టైమ్ టు టైమ్ ఒక జీఓ ఇష్యూ చేసుకుంటూ ఆ సంవత్సరానికి సంబంధించి ఏదైతే రైస్ వేరే దేశానికి ఎక్స్‌పోర్ట్ చేస్తుందో ఆ మార్కెటింగ్ సెస్‌ను కొంత క్లియర్ చేసుకుంటూ వచ్చింది. ఈ మధ్య కాలంలో డిసెంబర్, 2009వ సంవత్సరంలో ఒక జడ్జిమెంట్ వచ్చింది. గవర్నమెంట్ స్టాండ్ ఏదైతే ఉందో ఆ స్టాండ్‌ను upheld చేసుకుంటూ హై కోర్టు ఒక జడ్జిమెంట్ ఇచ్చింది. ఆ జడ్జిమెంట్‌ను ప్రభుత్వం పరిశీలించిన తర్వాత తాత్కాలికంగా ఈ జీఓ ను ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో ఒక పాలసీ నిర్ణయం తీసుకుంటాము. ప్రభుత్వానికి ఎలాంటి నష్టం వాటిల్ల కుండా ఈ మార్కెట్ ఫీజ్ వసూలు చేస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ అంబటి బ్రహ్మణయ్య: అధ్యక్షా, హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చినప్పుడు ఆ తీర్పును అమలు పరచవల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందా, లేదా? అది తెలియపర్చవల్సిందిగా నేను మంత్రివర్యులను మీ ద్వారా కోరుతున్నాను.

SRI C.DAMODAR RAJANARSIMHA: Speaker Sir, basically the stand of the Government is that rice is a separate commodity and paddy is a separate commodity, a notified commodity wherein if any transaction takes place, the Government will collect the market fees or market cess. This stand of the Government has been upheld by the Hon'ble High Court. When the court has agreed, the Government has no objection in implementing in toto.

## కూరగాయల సాగు కోసం ప్రత్యేక జోన్

ప్రశ్న నెం.43 (2663)

శ్రీ జి. కిషన్ రెడ్డి – గౌరవనీయులైన వ్యవసాయ, ఉద్యానవన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) కాయగూరల సాగును ప్రోత్సహించడానికి రంగారెడ్డి జిల్లాను స్పెషల్ జోనుగా ప్రకటించిన విషయం వాస్తవమేనా;

ఆ) నల్గొండ, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలలోని కొన్ని ప్రాంతాలను సదరు జోనులో చేర్చాలని ప్రభుత్వానికి ఏవేని డిమాండ్లు అందాయా;

ఇ) స్పెషల్ జోనుగా ప్రకటించిన ప్రాంతాలలోని రైతులకు సమకూర్చే సదుపాయాలేమిటి?

**వ్యవసాయ, ఉద్యానవన శాఖ మంత్రి (శ్రీ ఎస్. రఘువీరా రెడ్డి ): అధ్యక్షా,**

అ) 10,000 ఎకరాల విస్తీర్ణంలో కాయగూరలను పండించేందుకు 2010-11వ సంవత్సరంలో ప్రత్యేక కాయగూరల కార్యాచరణ ప్రణాళికను అమలు పరచడానికి రంగా రెడ్డి జిల్లా కలెక్టరు నుండి ఒక ప్రతిపాదన అందింది. ఉద్యానవనాలు, ఎస్‌సి కార్పొరేషను, గ్రామీణాభివృద్ధి మున్నగు శాఖలకు చెందిన వివిధ పథకాలను కలపడానికి ఇది ఒక జిల్లా కార్యక్రమం. ఎన్‌హెచ్ఎం, ఆర్‌కెవివై, ఎపిఎంఐపి పథకాలను కలపడం ద్వారా ఉద్యానవన శాఖ ఈ కార్యక్రమానికి తోడ్పడుతుంది.

ఆ) లేదండీ.

ఇ) నూటికి నూరు శాతం సమకూర్చాల్సి ఉన్నట్టి సేద్యపు కుంటలు (ఫామ్ పాండ్స్ ) మినహా, ఈ క్రింది అంశాలకు 50 శాతం సబ్సిడీని సమకూరుస్తున్నారు.

1. హైబ్రిడ్ కూరగాయల విత్తనాలు.
2. శాశ్వత పందిళ్లు.
3. ప్లాస్టిక్ క్రేట్స్.
4. గ్రీన్ హౌసెస్ క్రింద ఎక్కువ విలువ గల కూరగాయల సాగు.
5. ప్యాక్ హౌస్‌లు.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, నేను ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఈ రోజు హైదరాబాద్ జనాభా వంద లక్షలకు పెరిగిపోయింది. పెరుగుతున్నటువంటి జనాభాకు కావల్సినంటువంటి కూరగాయలు కాని, ఆకుకూరలు గాని ఇతర ప్రాంతాల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి హైదరాబాద్‌కు మనం పెద్ద ఎత్తున దిగుమతి చేసుకోవల్సి వస్తున్నది. దీని కారణంగా రవాణా ఛార్జీలు, కమిషన్‌లు పెరిగిపోయి, మధ్యదళారులు పెరిగిపోయి హైదరాబాదులో ఉండే ప్రజలు ఎక్కువ ధరకు కూరగాయలు కొనవల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు బాధ పడుతున్నటువంటి ఈ పరిస్థితులలో కూరగాయలను మనం ఈ రకమైనటువంటి జోనులను ఏర్పాటు చేయడం ద్వారా తక్కువ ధరకు మధ్యదళారుల వ్యవస్థ లేకుండా రైతులకు మేలు కలుగిస్తూ ప్రజలకు అందించే వ్యవస్థను చేయడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ రోజు రంగా రెడ్డి జిల్లా చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ఈ యొక్క real estate boom వచ్చిన తర్వాత అన్ని భూములను కూడా మధ్యదళారులు కొన్నారు. Plotting చేస్తూ పెట్టారు, కడ్డీలు పాతారు. ఈ రోజు అగ్రికల్చర్ చేసుకోలేనటువంటి పరిస్థితులలో హైదరాబాద్ చుట్టు ప్రక్కల అన్ని ప్రాంతాలు ఉన్నాయి. కాబట్టి దీనిని ప్రోత్సహిస్తేనే ఈ రోజు బీడుపడినటువంటి ఆ భూములు అన్నింటి కూడా సాగు చేయడానికి అవకాశం ఉంటుంది. దీనిని ఆ రకంగా రైతులు సాగు చేసుకోవాలంటే రైతులకు ప్రత్యేకమైనటువంటి ప్యాకేజీ ద్వారా సబ్సిడీలు ఇతరత్రా సౌకర్యాలు కల్పించవలసిన అవసరం ఉందని నేను మీ ద్వారా కోరుతున్నాను. ఎందుకంటే రంగారెడ్డి జిల్లాను కూరగాయలకు, పండ్ల తోటలకు చాలా అనువైన ప్రాంతంగా ప్రభుత్వం గుర్తించడం జరిగింది. రెండవ ప్రశ్నకు సమాధానం మంత్రి గారు లేదండీ అని అన్నారు. నేను మంత్రి గారిని కోరేదొకటే ఈ రోజు హైదరాబాద్ surroundings లో ఉన్నటువంటి భూములు చాలా తక్కువ భూములు రంగారెడ్డి జిల్లాలో ఉన్నవి. అదే మీరు పటాన్‌చెరువు, సంగా రెడ్డి, ఒక దిక్కు నర్సాపూర్, ఒక దిక్కు తూప్రాన్‌ను, మెదక్ జిల్లాకు సంబంధించి భువనగిరి గాని, చౌటుప్పల్ కాని, మహబూబ్ నగర్ జిల్లాకు

సంబంధించి కల్వకుర్తి గాని, షాద్‌నగర్ గాని ఈ హైదరాబాద్ surroundingsలో వేరే జిల్లాలు ఉన్నప్పటికీ కూడా నేను అనేదేమిటంటే మీరు distanceను తీసుకోండి. రంగారెడ్డి జిల్లా అనేటటువంటిది రెవెన్యూ పరిధి కాకుండా మీరు ఆ జిల్లా వాళ్లతో కూడా మాట్లాడండి. నేను మంత్రి గారిని కోరేది ఒకటే మీరు distanceను తీసుకోండి. అక్కడ కూడా రియల్ ఎస్టేట్ వచ్చిన తర్వాత వ్యవసాయం పూర్తిగా దెబ్బతిన్నది. కాబట్టి మీరు కొన్ని కూడా కూరగాయల జోన్ పరిధిలోకి తీసుకొని వచ్చి, మీరు అక్కడ కావల్సినటువంటి సౌకర్యాలు కల్పించవల్సిన అవసరం ఉంది. ఎందుకంటే మీరు వాళ్లకు ఆర్‌టిసి కార్గో బస్సులను డెవెలప్ చేయాలి. ఇవన్నీ కూడా కార్యాచరణ ప్రణాళికలో ఉండాలి. మీరు సమాధానంలో చెప్పారు ఇక్కడ కొన్ని గ్రీన్ హౌసెస్ వేయాలంటే పవర్ అవసరం అధ్యక్షా, కాబట్టి నిరంతరమైన పవర్ కూడా వారికి ఇవ్వాలి. ఎందుకంటే ఇప్పుడు చాలా తక్కువ సమయం అగ్రికల్చర్‌కు పవర్ ఇస్తున్నాము. అగ్రికల్చర్‌కు 7 గంటలకు మించి పవర్ ఇవ్వడం లేము. కొన్ని ప్రాంతాలలో అగ్రికల్చర్‌కు 5 గంటలకు మించి పవర్ ఇవ్వడం లేదు. కాబట్టి, మీరు నిరంతరం పవర్ ఇవ్వాలి. మధ్యదళారి వ్యవస్థను నిర్మూలించడం కోసం ఆధునికమైనటువంటి రైతు బజారులను కూడా హైదరాబాద్‌లో ప్రోత్సహించాల్సినటువంటి అవసరం ఉంది. ఇంతకు ముందే భూముల గురించి చర్చించుకున్నాము. కాబట్టి భూములన్నింటిని కూడా మీరు అమ్ముకుంటున్నారు. ఆ రకంగా అమ్ముకోకుండా కొన్ని భూములను రైతు బజారుల కోసం కేటాయించండి. చాలా రైతు బజారులు మీరు పెట్టవల్సిన అవసరం ఉందని మీ ద్వారా నేను కోరుతున్నాను. అదేవిధంగా ఈ యొక్క రైతు బజారుల managementను కూడా మీరు మధ్యదళారులు కాకుండా అక్కడ ఉన్నటువంటి రైతులకు ఎలక్షన్స్ పెట్టి రైతు బజారులను వాళ్లే మేనేజ్ చేసుకునే విధంగా మీరు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా శీతలీకరణ గిడ్డంగులను కూడా హైదరాబాద్ చుట్టు ప్రక్కల మీరు డెవెలప్‌మెంట్ కోసం అత్యధికంగా ప్రోత్సహించవల్సిన అవసరం ఉంది. వీటన్నింటిని కూడా అందులో ప్యాకేజీలో ఏదైతే మీరు declare చేయబోతున్నారో, దీనికి సంబంధించినటువంటి ఒక సమగ్రమైన ప్యాకేజీ చేస్తారా, లేదా? నేను చెప్పినట్లు వంటి హైదరాబాద్ చుట్టుప్రక్కల ప్రాంతంలో distance ను ఆధారంగా తీసుకోవాలి, రెవెన్యూ కాకుండా అనే విషయం కూడా మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఏరాసు ప్రతాప్ రెడ్డి(శ్రీశైలం): సార్, ఫస్ట్ క్వశ్చన్‌కు ఒక గంట తీసుకున్నారు. ఒక నిమిషం మాట్లాడడానికి ఇవ్వండి.

MR. SPEAKER: For second question, I have rejected lot of people. I have to be fair to everyone. Come in some other form. We will take it up.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, రంగా రెడ్డి జిల్లాలలో గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు చెప్పినట్లు రియల్ ఎస్టేట్ ఇవి అంతా రావడం సేద్యాలు బాగా తగ్గిపోవడం, గతంలో పండిస్తున్నటువంటి ఉత్పత్తి కూడా తగ్గిపోవడం, జనాభా పెరగడం ఇవి అన్ని కూడా ఇబ్బందులను చూసి ఆ జిల్లా హోం మంత్రి సబితా అమ్మ గారు నాతో చాలా సార్లు represent చేశారు. రంగారెడ్డి జిల్లాకు ప్రత్యేకమైనటువంటి తోడ్పాటు ఇస్తే గానీ ఇక్కడ మళ్లీ దానిని revived చేయడానికి కాదు అని చెప్పారు. హోం మినిస్టర్ గారు, వ్యవసాయ కమిషనర్ గారు మరియు రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ గారు వీళ్లందరూ కూడా మళ్లీ కూర్చొని వర్క్ అవుట్ కూడా చేశా అరు. జిల్లాలో ఫైనల్‌గా కలెక్టర్ గారు కూర్చొని 10 వేల ఎకరాలలో అక్కడ లోకల్‌గా ఉండేటటువంటి వాళ్ల infrastructure, లోకల్‌గా ఉన్న ఫండ్స్ అవన్నీ కూడా పరిగణనలోకి తీసుకొని మా సహాయాన్ని కూడా అడిగారు. ఇవి అన్ని కూడా జోడింప చేసి ఈ రోజు 1,60,000 మెట్రిక్ టన్నులు అదనంగా ఇప్పుడు వుండే దానికి అదనంగా 1,60,000 మెట్రిక్ టన్నులు రంగా రెడ్డి జిల్లాలలో ఉత్పత్తి చేసినట్లైతే ఇప్పుడు కిషన్ రెడ్డి

గారు చెప్పినట్లు ఈ పెరిగినటువంటి జనాభాకు అనుగుణంగా ఉంటుంది. అతను చెప్పినది కరెక్ట్ అధ్యక్షా, ఈనాటికి కూడా దూర ప్రాంతాల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి కూడా 25% 30% per cent requirement of vegetables వస్తున్నాయి. కాబట్టి ఇది రంగా రెడ్డి జిల్లాలలో చేస్తున్నాము. కోల్డ్‌స్టోరేజిల గురించి కూడా అడిగారు.

ఉ.11.50

సార్ నేను కిషన్ రెడ్డి గారికి, మిగిలిన గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఎవరైనా రూ. కోటీ 20 లక్షలు కోల్డు స్టోరేజీకి మేం సబ్సిడీ యివ్వడానికి కూడా సిద్ధంగా వున్నాము. 40 పర్సెంట్ ఆర్ రూ. 1 కోటి 20 లక్షలను ప్రభుత్వం చేయదు, ఎవరైనా ప్రైయివేటు వారు వస్తే వారికి ప్రభుత్వం తప్పకుండా చేయడానికి సిద్ధంగా వున్నాము.

అధ్యక్షా, ఇందాక సభ్యులు రైతు బజారులు, మార్కెటింగ్ గురించి అడిగారు. ఇప్పటికే 25 లేక 30 శాతం కాయగూరలను ఈ రైతు బజారుల ద్వారానే విక్రయించడం జరుగుతోంది. సబంధిత మంత్రి గారితో దానిని సెంటర్సు చేయడం గురించి కూడా మేం మాట్లాడటం జరుగుతోంది. మిగిలిన జిల్లాలలో కూడా చేయాలని వారు అడుగుతున్నారు. మిగిలిన జిల్లాల కలెక్టర్సును కూడా ఈ విషయంలో చొరవ తీసుకోమని మేం అడుగుతాము. ఎక్కడైతే వీటిని పండించడానికి ఆవకాశం, ఆస్కారం వుంటుందో అక్కడ ప్రతిపాదనలతో ప్రభుత్వం ముందుకు వారు వస్తే , మా ఆఫీసర్సు , వారు కూర్చుని మాట్లాడి, చేస్తాము. వియ్‌విల్ వర్కౌట్.

(అంతరాయం)

MR.SPEAKER: I request you to please sit down. You are senior Member. We have got procedures. I will not deviate the procedure. Please sit down.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నేను అడిగేది ఒకటే విషయం. మీరు రంగారెడ్డి జిల్లా రెవిన్యూ ఎలాగూ తీసుకున్నారు కాబట్టి, (అంతరాయం)

MR.SPEAKER: Once we are adopting the procedures, we cannot deviate.

(INTERRUPTIONS FROM SRI E.PRATAP REDDY AND SRI C.MUTYAM REDDY)

Please cooperate.

SRI C.MUTYAM REDDY (DUBBAKA)(without mike): How can we cooperate Sir?

(INTERRUPTIONS CONTINUED)

MR.SPEAKER: You are not a signatory to the question. What is this? Mutyam Reddy Garu, please resume your seat.

SRI EARASU PRATAP REDDY (without mike): They (TDP) have wasted nearly two hours’ time on one question. Please give us opportunity.

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వమే, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంటే ఈ ఇనిసియేషన్ తీసుకుని ఆ చుట్టుప్రక్కల వున్నటువంటి కలెక్టర్సుతో ప్రత్యేకమైన వేరే సమావేశం ఏర్పాటు చేసి, హైదరాబాదుకు సంబంధించి, మునిసిపల్ లిమిట్సు నుంచి కొంత ఏరియా డిస్టెన్సు తీసుకుని , ప్రభుత్వమే రీ మార్కింగ్ చేసుకుని, అక్కడున్నటువంటి రైతులను ఎడ్యుకేట్ చేసి, దీనికి సంబంధించి సమగ్ర ప్లాన్ తయారు చేయవలసిందిగా నేను ఇంతకు ముందూ చెప్పడం జరిగింది. ఆర్‌టిసి డిపార్ట్‌మెంట్‌ను యిందులో యిన్వాల్వ్ చేయాలి. కార్గో బస్సులను ఏర్పాటు చేయాలి. అలాగే రైల్వేలో ఎంఎంటిస్ లను గాని, లోకల్ ట్రెయిన్సును అక్కడి వరకూ పొడిగించే విధంగా చేయాలి. అలాగే నిరంతరం అక్కడ పవర్ యివ్వాలి. ఎందుకంటే అక్కడ పూలు, కూరగాయలు పండించాలంటే అక్కడ ఎలక్ట్రిసిటీ అవసరం. అలాగే హైదరాబాదు సబర్బన్ ఏరియాలలో రైతు బజార్లను పెంచేందుకు ప్రయత్నంచేయవలసిందిగా నేను ప్రభుత్వానికి సూచిస్తున్నాను. ఈ సూచనలను ప్రభుత్వం సానుకూలంగా తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా , కిషన్ రెడ్డి గారు చెప్పిన దానితో నేనేమీ డిఫర్ అవలేదు. నేను చెప్పింది ఏమంటే, రంగా రెడ్డి జిల్లాలో డిస్ట్రిక్ అడ్మినిస్ట్రేషన్ బాగా చొరవ తీసుకుని, ఆరు మాసాలుగా బాగా వెంటబడి ఈ రోజు వారు 10 వేల ఎకరాలలో సాగు చేసేందుకు ఆస్కారం సంపాదించుకున్నారు. దానికి ప్రభుత్వం తోడ్పాటునిస్తున్నది. అలాగే నగరానికి దగ్గరగా వున్నటువంటి మెదక్ గాని, మహబూబ్ నగర్, నల్గొండ డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్స్ అక్కడ కూడా చేయడానికి ఆస్కారం వున్నది. అలాంటి చోట్ల నుంచి ప్రభుత్వం వద్దకు ప్రపోజల్స్‌తో రమ్మని అడుగుతున్నాము. మా కమీషనరు గారితో కూడా ఈ విషయం చెప్పి వారు ఏవిధంగా చొరవ తీసుకోవడానికి ఆస్కారం వుందో తెలుసుకుని మా దగ్గరకు రమ్మందాము. తప్పకుండా వారికి పాజిటివ్‌గా వియ్ విల్ వర్కౌట్.

ప్రశ్న నెం.44(2359)

MR.SPEAKER: Question No.44(2359) is postponed at the request of the Member. Question No.45(2755), Minister for Forests and Environment.

ప్రశ్న నెం.43(2663) (కొనసాగింపు)

(Sri C.Mutyam Reddy was on his legs in front of the Chief Minister's seat.)

MR.SPEAKER: On some other occasion, I will give you an opportunity. Please resume your seat. Under some other provision, I will allow you. Now, please resume your seat.

## సెల్‌కాస్ట్ ఫ్యాక్టరీ వల్ల కాలుష్యం

ప్రశ్న 45 (2755)

సర్వశ్రీ బి. దుర్గా ప్రసాద రావు(గూడూరు), పి. వెంకట రత్నయ్య (సూళ్లూరుపేట), బి. మస్తాన్ రావు(కావలి) , కె.రామకృష్ణ (వెంకటగిరి) గౌరవనీయులైన అడవులు,పర్యావరణ,శాస్త్ర, సాంకేతికశాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) నెల్‌కాస్ట్ ఫ్యాక్టరీ చుట్టుపక్కల ప్రాంతాలలోని దళితులు, బలహీన వర్గాలు, పేద ప్రజలు సదరు ఫ్యాక్టరీ
నుండి వస్తున్న కాలుష్యం వల్లఅనారోగ్యానికి గురవుతున్నారన్న విషయం వాస్తవమేనా;

ఆ) రాష్ట్ర స్థాయీ అధికారులకు ప్రజల నుండి అందిన ఫిర్యాదుల ఆధారంగా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు వారి విచారణ నివేదికలను సమర్పించిన విషయం వాస్తవమేనా;

ఇ) ఇప్పటి వరకూ చర్య తీసుకోలేదన్న విషయం కూడా వాస్తవమేనా; అయితే ఎప్పటిలోగా చర్యలు తీసుకోవడమవుతుంది?

**అడవులు,పర్యావరణ,శాస్త్ర, సాంకేతికశాఖ మంత్రి ( శ్రీ పి.రామచంద్రా రెడ్డి):**

అ ) లేదండీ.

ఆ) అవునండీ.

ఇ) లేదండీ. ఇటీవల వచ్చిన ఫిర్యాదుల కాలుష్య నియంత్రణ వ్యవస్థల పరిస్థితిని సమీక్షించడానికి ఆంధ్ర
ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రధాన కార్యస్థానంలో 13.7.2010 తేదీన న్యాయ విచారణను చేపట్టాలని ప్రతిపాదించడమయింది.

శ్రీ బల్లి దుర్గాప్రసాద రావు : అధ్యక్షా, ఈ నెల్‌కాస్ట్ ఫ్యాక్టరీ నుంచి రెండు యూనిట్స్ 50 టన్నులకు పైగా వ్యర్థ పదార్థాలు బయటకు వస్తున్న విషయం వాస్తవమా కాదా?

దీనివల్ల డంపింగ్ యార్డు చుట్టుపక్కల నివశించే ప్రాంతాలలో వున్న బడుగు బలహీన వర్గాల ప్రజలు అనారోగ్యం పాల్పడుతున్న విషయం వాస్తవమేనా?

నెగిటివ్ ఎమిషన్సు మూలంగా అనాథ పిల్లల ఆశ్రమంలో వుండే పిల్లలు ఆరోగ్యానికి బదులు అనారోగ్యానికి గురి అవుతున్న విషయం వాస్తవమా కాదా?

వర్షాకాలంలో సాలిడ్ వేస్టుతో కలిసి వున్న కలుషిత నీరు 1,050 ఎకరాల ఆయకట్టు వున్న గూడూరు పెద్ద చెరువులో కలసి అందులోని మత్స్య సంపదను తగ్గిస్తున్నది, పశువులు అందులో నీరు త్రాగడం మూలంగా అనారోగ్యానికి గురవుతున్నాయి. జబ్బుల బారిన పడుతున్నాయి అన్న విషయం వాస్తవమేనా?

ఆ కలుషిత నీటితో సాగవుతున్న పంటలు తెగుళ్ల బారిన పడి, దెబ్బతినడం జరుగుతోంది. ఇటీవల మనం నెల్లూరు సన్న బియ్యం గురించి, దానికి మచ్చ వచ్చిన విషయం చూశాము. దానికి ధరలేకుండా పోయింది. ఈ విధంగా కలుషితమైన నీటి మూలంగా యిబ్బందులెదుర్కొంటున్న విషయాన్ని, నెల్లూరు చెరువు నీరు కలుషితమవుతున్న విషయాన్ని అక్కడి ఇ.ఇ గారు పై అధికారులకు తెలియజేయడం అన్నది వాస్తవమా కాదా?

ఈ విధమైన నెగిటివ్ ఎమిషన్స్ మూలంగా చవటపాలెం గ్రామంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవం అవునా కాదా?

అసలు ఈ వదులుతున్న వ్యర్థ పదార్థాలతో ఎలాంటి నష్టం లేదని మంత్రి గారు ఏమైనా తెలియజేయగలరా లేదా?

ఈ విషయమై పంచాయతీల నుంచి ఎన్ని ఫిర్యాదులు అందాయి? వాటిపైన తీసుకున్న చర్యలేమిటి?

బాధితులు హ్యూమెన్ రైట్స్ కమిషన్‌కు కంప్లైట్ చేస్తే అన్నీ సక్రమంగా వున్నాయని, సంబంధిత ఇ.ఇ. వివరణ యిచ్చిన విషయం వాస్తవమా కాదా? 20.11.2009 లో ఫిర్యాదును డిస్మిస్ చేయమని కోరిన మాట వాస్తవమా కాదా?

అదే అధికారి 18.05.2010 న ఫ్యాక్టరీ నిర్వహణ సక్రమంగా వున్నదని , నియమ నిబంధనలు సక్రమంగా అమలు చేయడం లేదని, ఫ్యాక్టరీ యాజమాన్యానికి షోకాజ్ నోటీసు జారీ చేసిన విషయం వాస్తవమా కాదా? అదే అధికారి కాంపౌండ్ వాల్ వున్నదని ఒకసారి, మరోసారి లేదని చెప్పిన విషయం వాస్తవమా కాదా?

రాష్ట్ర స్థాయి అధికారులు టాస్క్‌ఫోర్సు మీటింగు పెట్టకుండా, ఈ రోజు మీటింగు పెడుతున్నామని మంత్రి గారు చెబుతున్నారు అధ్యక్షా. అంటే అసెంబ్లీలో ఈ క్వశ్చన్ వచ్చిన తర్వాత, నాలుగు సార్లు వాయిదా పడిన ఈ సమావేశం ,యిక్కడ వున్నటువంటి పరిస్థితి గురించి కూడా మంత్రి గారు సంపూర్ణ సమాచారాన్ని తెలియజేయాలి.

కింది స్థాయి అధికారులు వ్యర్థ పదార్థాలు అక్కడ వుండ కూడదని, దూర ప్రాంతాలకు పంపాలని అంటున్నారు. గుంటూరు చుట్టూ, సైదాపురం మండలంలో అబైండెడ్ మైన్సు వున్నాయి. దానిలో ఈ వ్యర్థ పదార్థాలను డంప్ చేయాలి. దానికి వ్యతిరేకంగా ఇన్ని అవకతవకలు కనిపిస్తున్నా, అధికారులకు నివేదికలు అందుతున్నా కూడా ఎలాంటి చర్యలూ తీసుకునే పరిస్థితి అక్కడ లేదు అధ్యక్షా.

తమిళనాడులో యిదే ఫ్యాక్టరీ యాజమాన్యం ,.......... సార్, తమిళనాడులో థర్డ్ ప్లాంట్ పెడితే అక్కడ సిస్టెమెటిక్‌గా చేస్తున్నారు. ఎందుకంటే తమిళనాడులో దుమ్ముపడినా కూడా ఒప్పుకునే పరిస్థితి లేదు. కాబట్టి అక్కడ సిస్టెమెటిక్‌గా, ఖచ్చితంగా నియమనిబంధనలు అమలు అవుతాయి. ఇక్కడ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తారు కాబట్టి, ఎవరైనా ఒక ఫిర్యాదు చేస్తే అది వారికి వరంగా మారుతున్నది. కాబట్టి అధికారులు ఈ విధంగా మీనమేషాలు లెక్కిస్తున్నారు.

గతంలో పొల్యూషన్ కంట్రోలు బోర్డు వారు ఈ ఫ్యాక్టరీలో నియమనిబంధనలు సక్రమంగా అమలు పరచడం లేదని, నిర్వహించడంలేదని, ఫ్యాక్టరీని బ్యాన్ చేయడం జరిగింది. అన్ని అబ్జెక్షన్సును రెక్టిఫై చేసిన తర్వాత తిరిగి ఫ్యాక్టరీ నడపడానికి అవకాశం యివ్వడం జరిగిందన్న విషయం వాస్తవమా కాదా?

ఈ రోజు అధికారులు చెప్పిన విషయాలన్నీ కూడా అధికారులు పంపిన నివేదికలనే నేను తెలియజేస్తున్నాను. రికార్డెడ్ ఎవిడెన్సు వుంది. పాపం మంత్రి గారికి, అవునండీ, కాదండీ అనే స్టీరియో టైప్ ఆన్సర్స్ పంపించారు. ఈ రోజు అడ్డ దిడ్డంగా వ్యవహారాలున్నాయి. ఈ చిత్రం చూస్తేనే తమకు తెలుస్తుంది. అక్కడ లెవెల్ చేసి వేస్ట్ వేయాలి. సాలిడ్ వేస్ట్, అన్‌లోడ్ చేసే విధానం కూడా లోపభూయిష్టంగా వుంది. తమరికి దానిని తెలియజేసే ఛాయా చిత్రం కూడా చూపుతున్నాను. ( రెండు ఫొటోలను చేతిలో పట్టుకుని సభాధ్యక్షులకు చూపారు. ) సాలిడ్ వేస్ట్‌ను వేసే ప్రాంతాన్ని ఆనుకుని వున్న అనాథ పిల్లల శరణాలయం చూస్తే మీ అందరికీ అర్థం అవుతుంది.

మంత్రి గారు పేద ప్రజల పట్ల వారికి సహాయం చేయాలనే దీక్షలో వున్నారు. కాబట్టి వారు ఈ పేద, అనాథ పిల్లల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించి , ... సార్ తమకు ఈ రెండు చిత్రాలనూ,అన్నింటినీ మీకు పంపిస్తాను అధ్యక్షా. ఈ ఫ్యాక్టరీకి సంబంధించిన వేస్ట్‌ని అంతటినీ దూరప్రాంతాలకు తరలించాలని, కాంపౌండ్ వాల్ కట్టించాలని, అక్కడ ఈ ఫ్యాక్టరీ కలుషితాల మూలంగా అనారోగ్యం పాలవుతున్న పేదవారందరికీ నష్టపరిహారం చెల్లించవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతూ, వెంటనే చర్యలు తీసుకునేందుకు తమకు ఏమి అడ్డంకులున్నాయో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను

మ.12.00

శ్రీ పి. రామచంద్రారెడ్డి: అధ్యక్షా, సెల్‌కాస్ట్ ఇండస్ట్రి క్యాస్టింగ్ ఇండస్ట్రీ. గూడూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఉన్నది. దీని ప్రక్కన రెండు వీకర్ సెక్షన్స్ కాలనీలు కూడా ఉన్నాయి. చౌటుపాలెం, అడవికాలని అనేవి దేవీపాలెం పంచాయితీకి సంబంధించినవి ఇక్కడ ఉన్నాయి. దీనికి రెండు యూనిట్లు ఉన్నాయి. దీని కెపాసిటి ఒక యూనిట్‌లో 36,000 టన్నులు సంవత్సరానికి, రెండవ యూనిట్ కెపాసిటి సంవత్సరానికి 24,000 టన్నులు. గతంలో ఇక్కడ కాలుష్యంవల్ల ఇబ్బందవుతుందని ఈ ఇండస్ట్రీకి షోకాజ్ నోటీస్ ఇచ్చి 21-06-2007 నాడు టెంపరరీగా క్లోజ్ చేయటం జరిగింది. తరువాత వారు పొల్యూషన్ కంట్రోల్ సిస్టమ్స్ అన్నీ ఏర్పాటుచేసుకుని Fume Expansion System, Wet Scrubbers, Back Filters arrange చేయటం జరిగింది. రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఉండే 18 ఎకరాల డంపింగ్ యార్డ్‌కు మార్చటం జరిగింది. బోర్డ్ ఇన్‌స్పెక్ట్‌చేసి రీఓపెన్ చేసిన తరువాత ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ ప్లాన్ ఇవ్వాలని 4-9-08 నాడు ఇండస్ట్రీకి నోటీస్ ఇవ్వటం జరిగింది. తరువాత కూడా సరౌండింగ్ విలేజెస్‌నుండి మరల కంప్లైంట్ వస్తే 7-5-10 నాడు బోర్డ్ కొన్ని లాప్సెస్ అబ్జర్వ్‌చేసి fugitive emissions, అంటే తెలియకుండా జరిగే గ్యాస్ లీకేజెస్; గ్రీన్‌బెల్ట్ డెవలప్‌మెంట్, అంటే చెట్లు నాటటం; సాలిడ్ వేస్ట్ ల్యాండ్ ఫిల్లింగ్, ఈ మూడు చేయలేదని, అవి చేయమని చెప్పటం జరిగింది. ఆవిధంగా షోకాజ్ నోటీస్ 18-05-2010 నాడు ఇవ్వటం జరిగింది. ఈవిధంగా షోకాజ్ నోటీస్ ఇచ్చిన తరువాత డంప్ యార్డ్‌ను అక్కడనుండి షిఫ్ట్ చేస్తామని, పొల్యూషన్ కంట్రోల్ సిస్టమ్స్ అన్నీ రెక్టిఫై చేస్తామని చెప్పిన తరువాత తిరిగి ఈరోజు 13-07-2010 నాడు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సెంట్రల్ ఆఫీస్, హైదరాబాద్‌లో లీగల్ హియరింగ్ ఏర్పాటుచేయటం జరిగింది. పొల్యూషన్ కంట్రోల్ విషయమై పీరియాడికల్ టెస్ట్‌లు జరుగుతున్నాయి. ఫ్యాక్స్ ఎనాలిసిస్ పేరుతో polluted airను టెస్ట్ చేసిన తరువాత 115 మిల్లీగ్రామ్స్ స్టాండర్డ్స్ ప్రకారం ఉండటానికి అవకాశం ఉండగా 74.97 యూనిట్-1లో, అదేవిధంగా యూనిట్-2లో 89.83 ఉంది. అదేవిధంగా పరిసరాలలో ఉండే గాలి, అంటే యాంబియన్స్ ఎనాలిసిస్ చేసిన తరువాత 200 వరకు ఉండటానికి అవకాశం ఉండగా యూనిట్-1లో 197.67 ఉంది, యూనిట్-2లో 105.24 ఉంది. లీగల్

హియరింగ్ కూడా ఈరోజు పెట్టింది కాదు. అది ఫిక్స్‌చేసి కూడా చాలా రోజులు అయినది. ఈరోజే ఈ క్వశ్చన్ అసెంబ్లీలో రావటం జరిగింది. సభ్యులు చెప్పినట్లు క్వశ్చన్ వచ్చిన తరువాత లీగల్ హియరింగ్ పెట్టారనటం వాస్తవం కాదు. వాటర్ ట్యాంక్‌లో కూడా ఎనలైజ్ చేయటం జరిగింది. అక్కడ క్వాలిటి వాటర్ ఉన్నది. అక్కడ ఎటువంటి ఇబ్బంది కలుగలేదు. అవన్నీ స్టాండర్డ్స్ ప్రకారమే ఉన్నాయని చెప్పటం జరిగింది. ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ ప్లాన్‌లో భాగంగా చాలా చర్యలు తీసుకోమని వారికి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్‌వారు చెప్పటం జరిగింది. 18 ఎకరాలకు కాంపౌండ్ వాల్ కట్టటం, శాండ్ పీసెస్ తోలేటువంటి ట్రక్స్‌కు tarpaulin covering చేసి తక్కువ లోడ్‌వేసి బయటపడకుండా తోలమని, తోలేప్పుడు రోడ్డుమీద వాటర్ స్ప్రేయింగ్ చేయమని, స్టాక్‌యార్డ్‌కు తోలిన తరువాత 15 రోజులకు ఒకసారి స్పిన్నింగ్‌చేసి దానిపైన కాయిర్ కవర్ చేయమని, ఆ ప్రాంతంలో bushy type green plants, creepers కాంపౌండ్ వాల్ చుట్టూ పెంచమని ఈ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ ప్లాన్‌లో చెప్పటం జరిగింది. వారు కలెక్టర్‌ను అప్రోచ్ అయి ఇండస్ట్రీకి 20 కిలోమీటర్ల దూరంలో బాలాయపల్లి మండలంలో వెంకటరెడ్డిపల్లెలో ఒక అబాండెడ్ మైన్ ఉంటే అక్కడ వేస్ట్ శాండ్‌ను డంప్ చేయటానికి పర్మిషన్ అడిగారు. పర్మిషన్ వచ్చిన తరువాత 20 కిలోమీటర్ల దూరంలో డంప్ చేయబడుతుంది.

శ్రీ బల్లి దుర్గాప్రసాదరావు: అక్కడ ట్రెంచ్ లేదు, గ్రీనరి పెంచలేదు, గత మూడు సంవత్సరాలనుండి కాంపౌండ్‌వాల్ కడుతున్నామని చెబుతున్నారు. 2000 సంవత్సరంలో కాంపౌండ్ వాల్ ఉందని అధికారి ఒక లెటర్ వ్రాశారు. అదే అధికారి 18-05-2010లో కాంపౌండ్ వాల్ లేదని చెప్పారు. అధికారులు ఇచ్చే తప్పుడు నివేదికలు ఆధారంగా చెబుతున్నారు. ఎవరైనా ఫిర్యాదు ఇస్తే కాసుల వర్షం కురిసేట్లు ఉంది. మంత్రిగారు మేము క్రొత్తగా వచ్చాము. అక్కడి పరిస్థితులను అధ్యయనంచేసి మేమిచ్చిన రికార్డెడ్ ఎవిడెన్స్‌లోనే చెరువులో నీరు కలుషితం అవుతుందని అధికారులు చెప్పిన నివేదిక ఉన్నది. ఈరోజు వెంటనే నిర్ణయం తీసుకోమని మంత్రిగారిని కోరటంలేదు. దానిని టోటల్‌గా ఎగ్జామిన్‌చేసి ఇక భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు చేయవద్దని చెప్పండి. పంచాయితీ రోడ్డు కూడా ఆక్రమించి ఫ్యాక్టరి నిర్మించారు. వారికి టాక్సెస్ కట్టటంలేదు, వారిపైన దౌర్జన్యం చేస్తున్నారు. రాజ్యాంగేతర శక్తులు కూడా ఇందులో ఉన్నాయనే విషయం ప్రస్ఫుటంగా తెలియచేస్తూ వెంటనే తగు చర్య తీసుకోవటానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి: అధ్యక్షా, గతంలో కాంపౌండ్ వాల్ లేదని 18-05-2010 నాడు ఇచ్చిన నివేదికలో ఇవ్వటం జరిగింది. అక్కడ కాంపౌండ్ వాల్ లేదు కాబట్టి ఇండస్ట్రీకి చుట్టుప్రక్కల డంప్ చేసినదంతా క్లియర్ చేయించి రెండున్నర కిలోమీటర్ల దూరంలో వారికి ఏదైతే డంప్‌యార్డ్ ఉన్నదో అక్కడకు తరలించటం జరిగింది. కలెక్టర్‌గారు పర్మిషన్ ఇచ్చిన తరువాత 20 కిలోమీటర్ల దూరానికి తోలటం జరుగుతుంది. అక్కడ ఏమైనా తప్పులు జరిగి ఉంటే, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పరిధిలోకి వస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకోవటానికి ఈరోజు లీగల్ హియరింగ్ పెట్టాము. అంతేకాకుండా రూ.25 లక్షల బ్యాంక్ గ్యారంటీ కూడా వారు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్‌కు ఇవ్వటం జరిగింది. తప్పు చేస్తే ఈ బ్యాంక్ గ్యారంటీని కూడా తప్పనిసరిగా ఇన్‌వోక్ చేస్తామని మనవిచేస్తున్నాము.

ప్రశ్న నెం.43(2663) (కొనసాగింపు)

(శ్రీ సి. ముత్యంరెడ్డి సభలో నిలబడి ఉన్నారు.)

శ్రీ ధర్మాన ప్రసాదరావు: వ్యవసాయానికి సంబంధించి, ముఖ్యంగా కూరగాయలకు సంబంధించిన క్వశ్చన్ వచ్చినప్పుడు గౌరవసభ్యులు మాట్లాడారు. గౌరవసభ్యులు ఇందులో చాలా ఎక్స్‌పర్ట్. మీరు తీసుకున్న డెసిషన్‌నుండి డీవియేట్ అవ్వమని చెప్పదలచుకోలేదు, చెప్పను కూడా. కాని వారు ప్రాక్టికల్ నాలెడ్జ్ ఉన్నటువంటి సీనియర్ మెంబర్. ఈరోజు మన సెక్రటేరియట్ ముందు ఆర్గానిక్ కూరగాయలు దొరుకుతున్నాయంటే ఆ సజెషన్ ఇచ్చింది, ఆ ప్రాంతాన్ని డెవలప్‌చేసింది వారే.

MR. SPEAKER: Let him come in Special Mention, I will allow him.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: నా రిక్వెస్ట్ ఏమిటంటే ఇది అయిపోయిన వెంటనే వారికి ఒక అవకాశం ఇవ్వండి. మంత్రిగారు నోట్ చేసుకుంటారు. వారి సలహాలు అవసరమని భావిస్తున్నాము. వారికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

MR. SPEAKER: I will allow him in Special Mention.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: స్పీకర్‌గారు వారి అభిప్రాయాన్ని మన్నించారు కాబట్టి సభ్యులు కూడా కూర్చోవాలని కోరుతున్నాను.

MR. SPEAKER: I request you to resume your seat. I will allow him in Special Mention.

(గౌరవసభ్యులు శ్రీ సి. ముత్యంరెడ్డి ఈ సందర్భంగా వారికి కేటాయించిన సీటులో ఆసీనులయ్యారు.)

## ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో వ్యవసాయానికి భూమిని అప్పగించుట

ప్రశ్న నెం.46(2471)

శ్రీ ఎం. మహీధర్‌రెడ్డి(కందుకూరు), శ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు రూరల్)- గౌరవనీయులైన రెవెన్యూ, సహాయ, పునరావాస, యు.ఎల్.సి. శాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

- అ) మునిసిపల్ ప్రాంతాలలో 5 కిలోమీటర్ల వ్యాసార్ధంలోగల ప్రభుత్వ భూములను వ్యవసాయ అవసరాలకు కేటాయించకూడదన్న విషయం వాస్తవమేనా;
- ఆ) అయితే, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో నిబంధనలను అతిక్రమిస్తూ ఎన్ని ఎకరాల భూమిని కేటాయించటం జరిగింది; వాటి వివరాలు ఏమిటి;
- ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**రెవెన్యూ, సహాయ, పునరావాస, యు.ఎల్.సి. శాఖామంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు):**

- అ) మండల ప్రధాన కార్యస్థానాల ప్రాంతాల కైవారంనుండి 2 కిలోమీటర్ల లోపల ఉన్న ప్రభుత్వ భూములన్నింటిని పి.ఓ.బి.లో నమోదు చేయాలని ఆదేశిస్తూ 1-12-2007 తేదీగల రెవెన్యూ

(అసైఎన్.పిఓటి) శాఖ జి.ఓ.ఎమ్.ఎస్.నెం.1493లో ప్రభుత్వ ఉత్తర్వులను జారీచేసింది. అట్టి భూముల కేటాయింపును నిషేధించింది.

ఆ) శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విషయంలో అట్టి కేసులు లేవు. ప్రకాశం జిల్లా విషయంలో 2008 సంవత్సరంలో ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లఘిస్తూ కందుకూరు మునిసిపాలిటీలోని దూబగుంట, వెంకటాద్రిపాలెం, కందుకూరు గ్రామాలలో 25 ఎకరాల 45 ½ సెంట్ల భూమిని కేటాయించటమయినది.

ఇ) <u>ప్రకాశం జిల్లా:</u>
కందుకూరు మునిసిపాలిటీలో ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ 25 ఎకరాల 45 ½ సెంట్ల భూమి మేరకు చేసిన కేటాయింపులను రద్దుచేయటానికి చర్యను తీసుకోవటం జరుగుతున్నది.

శ్రీ ఎం. మహీధర్‌రెడ్డి: అధ్యక్షా, నేను వేసిన ప్రశ్న మునిసిపాలిటీలకు సంబంధించినది. ప్రశ్న మునిసిపాలిటీలకు సంబంధించినది అయితే మంత్రిగారికి ఇచ్చిన సమాధానంలో అధికారులు దీనిని మండల ప్రధాన కార్యస్థానాలనుండి అని చెప్పటం జరిగింది. ఇప్పటికీ నేను స్పష్టంగా మంత్రిగారిని అడుగుతున్నాను. మునిసిపల్ పరిధిలో ఎంత దూరంవరకు ప్రభుత్వ భూములను వ్యవసాయపరమైన అవసరాలకు కేటాయించకూడదన్న విషయం తెలియచేయాలి. ఎన్ని కిలోమీటర్ల పరిధికి ఇది వర్తిస్తుందో మంత్రిగారు తెలియచేయాలి. కందుకూరు మునిసిపాలిటి పరిధిలో 25 ఎకరాల 45 ½ సెంట్ల భూమిని కేటాయించాము, వాటిని రద్దుచేస్తామని అంటున్నారు. ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన తరువాత కూడా ఆ ఉత్తర్వులను పూర్తిగా ఉల్లంఘిస్తూ, ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకోకుండా అటువంటి కేటాయింపులు చేసిన అధికారులను ఎందుకు ఉపేక్షిస్తున్నారో, ఎందుకు సానుభూతి చూపిస్తున్నారో అర్థంకావటంలేదు. కేటాయింపులు ఇవ్వటం, రద్దుచేయటం, అంటే అడగకపోతే కేటాయింపులు కొనసాగుతూనే ఉంటాయన్న మాట. వీటిమీద కూడా నిర్దిష్టమైన చర్యను దిగువస్థాయి అధికారులకు తెలియపరచకపోతే ఇది ఒక్క కందుకూరుకే పరిమితం కాకుండాపోతుంది. ఇచ్చిన సమాచారం కూడా సరైన సమాచారం కాదు, ఇది సత్యదూరమైన సమాచారం. ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ. తేది:28-2-2005 ప్రకారం 10 కిలోమీటర్ల రేడియస్‌వరకు ప్రభుత్వ భూములను ఏరకమైన వ్యవసాయ అవసరాల కోసం ఇవ్వటానికి, ఎలియనేషన్ చేయటానికి లేదు. వీటిని కేవలం హౌస్ సైట్ పట్టాల కోసం మాత్రమే వినియోగించుకోవాలి. ఒక్క రెవెన్యూకు సంబంధించిన భూములనే కాదు. ఇతర శాఖలకు సంబంధించిన భూములు ఏవైతే నిరుపయోగంగా ఉన్నాయో వాటిని కూడా ల్యాండ్ బ్యాంక్ పెట్టి చేయాలన్న ఆదేశాలు ఉన్నాయా, లేదా? ఉన్నట్లయితే, ఉల్లంఘన జరిగిన ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఎంతమేరకు ఉల్లంఘన జరిగిందో తెలియచేయాలని కోరుతున్నాను.

మ.12.10

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, సభ్యులు చెప్పిన మాట వాస్తవం. 28.02.2005న ల్యాండ్ బ్యాంక్ క్రియేషన్ కోసం జిఓ నెం.242 ఇష్యూ చేయడం జరిగింది. Institutions located in and around 120 municipalities with clear title. The land has to be within 25 kms radius for A category, 15 kms for B category, 10 kms for C category. ~~ఈ~~ విధంగా ఫలానా పర్పస్ కోసం ల్యాండ్ క్రియేషన్ చేస్తూ ల్యాండ్ బ్యాంకును ఏర్పాటు చేయాలంటూ జిఓ ఇవ్వడం జరిగింది. వారు చెప్పిన స్పెసిఫిక్ కేసులకు సంబంధించి జిఓను అతిక్రమించి, జిఓను రిలాక్జేషన్ చేయకుండా చేసిన కేసులుంటే, తప్పకుండా అవన్నీ

క్యాన్సల్ చేయడం జరుగుతుంది. వారి మీద యాక్షన్ ఇనీషియేట్ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. మహీధర్‌రెడ్డిః అధ్యక్షా, ప్రభుత్వం విడుదల చేసిన జిఓని పై అధికారులుగాని పాలనా యంత్రాంగం గాని ఎంతో ఆలోచించి భవిష్యత్ అవసరాల కోసం పేదలు తదితరుల గృహ అవసరాలకు స్థలాలు సేకరించుట కొరకు రాబోయే 20 సంవత్సరాల వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయాలన్న ఆలోచనతో తయారుచేసిన జిఓ అది. ఈ జిఓను జిల్లా కలెక్టర్లందరికీ పంపించడం జరిగింది. అయినా ఈ జిఓ మేరకు పిఒబి లో ఎంటర్ చేసి తగిన చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ ఎప్పటికప్పుడు ఆ వివరాలను సమీక్షించమని ఆ జిఓలో చెప్పడం జరిగింది. కాని జిల్లా లెవెల్‌లో ఆ విధంగా సమీక్షలు జరగటం లేదు. 2005లో ఈ జిఓ జారీ అయిన తరువాత ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో ప్రభుత్వ భూములు ఏ రకంగా వ్యవసాయ పనుల కోసం అసైన్ చేశారో, ఆ వివరాలు కనీసం ఇప్పుడు మంత్రిగారి దగ్గర లేకపోయినా తర్వాత అయినా వాటిని పంపించే ఏర్పాటు చేయించగలరా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, సభ్యులు ప్రకాశం, నెల్లూరు జిల్లాల గురించి స్పెసిఫిక్‌గా అడిగారు. ఈ ల్యాండ్ బ్యాంక్ జిఓ ఇష్యూ అయిన తరువాత ఎక్కడెక్కడ డీవియేషన్స్ ఉన్నాయో వెరిఫై చేసి రెవ్యూ చేసి, ఫ్యూచర్ అవసరాల కోసం అందులో పెట్టడం జరుగుతుంది. మళ్లీ దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని వారి కోరిక మేరకు మనవి చేస్తున్నాను.

ప్రశ్న నెం.47(2342)

MR. SPEAKER : Q.No.47(2342) is postponed at the request of the Member.

## డెక్కన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ భూముల ఆక్రమణ

ప్రశ్న నెం. 48 (2385)

సర్వ శ్రీ మంచి రెడ్డి కిషన్ రెడ్డి(ఇబ్రహీంపట్నం), టి. ప్రకాష్ గౌడ్(రాజేంద్రనగర్), పి. మహేందర్ రెడ్డి(తాండూరు), కె.ఎస్.రత్నం (చేవెళ్ల) – గౌరవనీయులైన రెవెన్యూ, సహాయ, పునరావాస, యుఎల్‌సీ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) డెక్కన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ భూములను ఆక్రమించుకుంటున్నారన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

ఆ) డెక్కన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఆధీనంలో ఉన్నటువంటి ప్రాంతం వారీ భూ-వివరాలు ఏమిటి;

ఇ) ఆక్రమణ క్రింద ఎన్ని ఎకరాల భూమి ఉన్నది, అట్టి ఆక్రమణలను తొలగించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**రెవెన్యూ, సహాయ, పునరావాస, యుఎల్‌సీ శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు) :**

అ) అవునండీ.

ఆ) డిఐఎల్‌ఎల్ ఆధీనంలో ఉన్న ప్రాంతం వారీ భూ-వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| వరుస సంఖ్య | జిల్లా | విస్తీర్ణం (ఎకరాలలో) |
|---|---|---|
| 1. | మెదక్ | 1041.12 |
| 2. | మహబూబ్ నగర్ | 1728.10 |
| 3. | నల్గొండ | 1818.65 |
| 4. | రంగారెడ్డి | 2158.53 |
| 5. | హైదరాబాదు | 28.19 |
| 6. | విశాఖపట్నం | 160.15 |
| | మొత్తం | 6934.74 |

ఇ) డిఐఎల్‌ఎల్ కి చెందిన 695.90 ఎకరాల విస్తీర్ణం గల భూమి ఆక్రమణలో ఉంది. ఆక్రమణలను తొలగించడానికి కార్యచరణ ప్రణాళికను రూపొందించడమయింది. అనధికార ఆక్రమణలను నివారించడానికి ప్రహరి గోడ / కంచె నిర్మాణం కోసం చర్యలను చేపట్టడమవుతున్నది. భద్రతా సిబ్బందిని నియమించడమయింది.

శ్రీ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి : సార్, నేను మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నదేమంటే, ఈ దిల్ అనే కార్యక్రమాన్ని నాలుగైదు సంవత్సరాల క్రితం తీసుకోవడం జరిగింది. వారికి 6,934 ఎకరాలు ఇవ్వడం జరిగింది. ఇంతవరకు వారు సెజ్‌ల పేరు మీద, ఐటీ పేరు మీద అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తీసుకోవడం జరిగింది. ఈ 6,934 ఎకరాల్లో 695 ఎకరాలు మాత్రమే కబ్జాకు గురైందన్న విషయం వాస్తవం కాదు. వాస్తవంగా దాదాపు యాభై శాతం భూమి కబ్జాకు గురయ్యింది. వాళ్లు ఇంకొక భూమి కావాలని అడగడానికి కారణాలేమిటో నాకు తెలియదు. కానీ, వారు తమ ల్యాండ్ సెక్యూరిటీ విషయంలో ప్రైవేట్ సెక్యూరిటీ వ్యవస్థకు ఏదైతే ఇచ్చారో, వాళ్లే కబ్జా చేసుకున్నారు. వాళ్లు తీసుకున్న దాదాపు 7 వేల ఎకరాల్లో ఇంతవరకు ఒక్క ఎకరాను కూడా అభివృద్ధి చేసే కార్యక్రమం జరగలేదు. అదేవిధంగా వీళ్లు బి.ఓ.టి. క్రింద ఏదైతే ల్యాండ్ తీసుకున్నారో దాన్ని కనీసం హౌసింగ్ బోర్డు వారు చేసిన మాదిరిగానే రాజీవ్ గృహకల్ప, లేదా రాజీవ్ స్వగృహ ఈ పద్ధతిలో ఇళ్ల నిర్మాణం కోసం ఉపయోగించినట్లైతే కనీసం ప్రజల సంక్షేమం కోసమైనా కార్యక్రమాలు చేపట్టినట్లు వుండేది. వాళ్లు ఆ పర్పస్ కోసమని తీసుకుని ఇంతవరకు ఏ కార్యక్రమాలు చేపట్టడం లేదు. అదేవిధంగా ఎవరి దగ్గర నుంచైతే ఆ భూములను సేకరించారో వాళ్లకు ఇవ్వాల్సిన డబ్బులు కూడా ఇంతవరకు చెల్లించలేదు. రంగారెడ్డి

జిల్లాలో 2000 ఎకరాలు వారికి ఇవ్వడం జరిగింది. ఇంతవరకు వారికి కూడా డబ్బులు చెల్లించడం జరగలేదు. వాళ్ళ ఆ భూమిని తీసుకున్నప్పటి నుంచి ఆ భూములపై ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టని పరిస్థితి వుంది. దిల్ అనే పేరు మాత్రం చాలా బ్రహ్మాండంగా వుంది. అంటే వీళ్లేదో మనస్సుతో కూడుకున్న కార్యక్రమం చేస్తారనుకుంటే వాళ్లు తీసుకున్న ఈ ల్యాండు విషయంలో అన్ని అవకతవకలు చేస్తున్నారు. హైదరాబాదు జిల్లాలో కూడా జవహర్ నగర్, మల్కాజ్‌గిరి, నందగిరి హిల్స్, ఎమ్మెల్యే కాలనీలో 6 ఎకరాలు వీరి కబ్జాకు గురైంది. ఈ విధంగా కొన్ని వేల కోట్ల రూపాయల విలువైన భూములు వీరి కబ్జాకు గురయ్యాయి.

MR. SPEAKER: Please conclude.

శ్రీ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి : ఈ దిల్ కంపెనీ రాష్ట్ర వ్యాప్తంగా సెజ్‌ల ఏర్పాటుకు మరియు ఐటీ వ్యవస్థ అనుమతి కోసం తీసుకున్న భూములను వాపస్ ఇవ్వాలని ప్రభుత్వం కూడా కోరడం జరిగింది. ఈ కంపెనీ పేరుతో కొంతమంది పెద్దలు భూములను కబ్జాలు చేసి వున్నందున ప్రభుత్వం ఇప్పుడు ఏదైతే 80 గజాల లోపు వున్న పేదల గృహస్థలాల క్రమబద్దీకరణ ఏవిధంగా చేస్తుందో, ఆ పద్ధతుల్లోనే దిల్ కంపెనీ పేరుతో పెద్దల కబ్జాకు గురైన ఈ భూములను కూడా క్రమబద్దీకరించే కార్యక్రమాలు జరిగే అవకాశముంది. కాబట్టి, ప్రభుత్వం దీనిని వెంటనే వాపస్ తీసుకుని ఏపీఐఐసీ సంస్థకు ఇచ్చి హౌసింగ్ బోర్డు తరహాలో ప్రజల ఇళ్ల నిర్మాణానికి ఉపయోగించాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు చెప్పినట్లు ఈ దిల్ అనే కంపెనీ మనసుకు సంబంధించినది కాదు. ఇది ప్రభుత్వ సంస్థ. దిల్ అంటే డెక్కన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ సంస్థ. ఈ సంస్థకు రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని చోట్ల భూములివ్వడం జరిగింది. అవి కొన్ని చోట్ల ఆక్రమణలకు గురయ్యాయన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిన వెంటనే రెవిన్యూ డిపార్టుమెంటు ద్వారా వాటిని తొలగించడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారికి నా మనవి ఏంటంటే వారు రెవిన్యూ డిపార్టుమెంటుకు క్వశ్చన్ పోజ్ చేశారు. ఆక్రమణలకు సంబంధించిన వివరాలన్నీ నా దగ్గర వున్నాయి. ఈ దిల్ కంపెనీకి ప్రభుత్వం వారు కోరిన విధంగా అవసరమైన ల్యాండ్ ఇవ్వడం జరిగింది. ఇందులో కొంత ఆక్రమణ వుందంటే ఆక్రమణల తొలగింపు కోసం చర్యలు తీసుకోవడం జరిగింది. ఆ కంపెనీ వాళ్లు ఏం చేశారంటూ యుటిలైజేషన్‌కు సంబంధించిన ప్రశ్నలు అడిగారు. ఆ భూమి దేనికిచ్చారు, వాళ్లు ఏమి చేశారు, ఎంత ఇన్వెస్ట్ రెయిజ్ చేశారనేది సెపరేట్ క్వశ్చన్. బహుశా అది హౌసింగ్ మినిస్టర్‌కి సంబంధించింది అనుకుంటాను. వారికి వేస్తే, వారు ప్రిపేరయ్యి కావాల్సిన ఇన్ఫర్మేషన్ ఇస్తారు. ఈ దిల్‌కి భూమి ఇవ్వడం లేదా ఏ పర్పస్‌కి పర్మిట్ చేయాలనే అంశాలన్నీ విధానపరమైన నిర్ణయాలు. వేరే ఫార్మ్‌లో వారు కన్సర్న్డ్ మినిస్టర్‌ను సెపరేట్‌గా అడిగినప్పుడు తగిన సమాచారం వస్తుంది. వీటికి సంబంధించిన ఆక్రమణలను తొలగించడం కోసం ఒక యాక్షన్ ప్లాన్ ఉంది. హైదరాబాదు, రంగారెడ్డి రెండు జిల్లాలలో ప్రత్యేకమైన అధికారులున్నారు. వారు దీనిపై అవసరమైన చర్యలు తీసుకుంటారు. వాటిని కొద్ది కాలంలోనే తొలగించే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది.

శ్రీ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి : అధ్యక్షా, ఇది హౌసింగ్ బోర్డు మినిస్టరు గారికి సంబంధించింది అని మంత్రి గారు అంటున్నారు. ఇలాంటి కంపెనీలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడమనేది చాలా కాలంగా జరుగుతున్నది. దీనివల్ల ఎలాంటి ఉపయోగం లేదు. అంతకుముందు ఇప్పుడున్న హిందూజా గాని, హిందూ అరణ్య గాని పది నుంచి

పదిహేను శాతం మీద అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని భూములు తీసుకోవడం జరిగింది. కానీ, అక్కడ కూడా అవకతవకలు జరుగుతున్నాయి.

MR.SPEAKER: It is a different Ministry. మాకు సంబంధం లేదంటున్నారు కదా!

శ్రీ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి : సార్, నేనేమంటున్నానంటే అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. డెవలప్‌మెంట్ లేదు. అక్కడ హౌసింగ్ బోర్డు వారు చేయవలసింది ఏమీ లేదు. ఇది టోటల్‌గా రెవిన్యూ డిపార్టుమెంటుకు సంబంధించింది. ప్రభుత్వానికి సంబంధించిన భూమి ప్రైవేటు వ్యక్తుల కబ్జాలకు గురయ్యింది. ఆ వ్యక్తుల కబ్జా లకు గురి కాకుండా చూడవలసిన బాధ్యత రెవిన్యూ మినిస్టరు గారికి వుంది.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఈ కబ్జాలకు సంబంధించి నేను రెవిన్యూ డిపార్టుమెంటు తరపున తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కేటగేరికల్‌గా చెప్పాను.

మ.12.20

గడ్డిఅన్నారం గురించి నేను చాలా కేటగారికల్‌గా చెప్పడం జరిగింది. డెక్కన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ యాక్టివిటీస్‌కు సంబంధించి వాళ్లు సెపరేటుగా క్వశ్చన్ వేస్తే సమాధానం వస్తుంది. ఆక్రమణల విషయం అడిగారు, వాటిని క్లియర్ చేసి ఆ భూమిని ప్రభుత్వం ప్రొటెక్ట్ చేస్తుంది, దాన్ని ప్రభుత్వ అవసరాలకు ఉంచుకుంటుంది.

## రాజంపేట నియోజకవర్గంలోని రైతులకు నష్టపరిహారం

ప్రశ్న నెం.49(2496)

శ్రీ ఎ. అమర్‌నాథ్‌రెడ్డి (రాజంపేట)- గౌరవనీయులైన వ్యవసాయ, ఉద్యానవన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాజంపేట నియోజకవర్గంలో ఏప్రిల్, మే నెలలలో సంభవించిన వడగాలుల వల్ల వందలాది ఎకరాలలో మామిడి, అరటి, బొప్పాయి చెట్లు దెబ్బతినడం వల్ల రైతులు భారీగా నష్టపోయారన్న విషయం వాస్తవమేనా;

ఆ) వెంటనే రైతులకు ఏదేని నష్టపరిహారాన్ని చెల్లించడమవుతుందా;

ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**వ్యవసాయ, ఉద్యానవన శాఖ మంత్రి(శ్రీయన్.రఘువీరారెడ్డి):**

అ) అవునండీ. 2010 ఏప్రిల్, మే నెలలలో సంభవించిన అకాల భారీ వర్షాలు, తీవ్రమైన గాలుల కారణంగా కడప జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని 320.90 హెక్టార్ల ప్రాంతంలోని మామిడి, అరటి, బొప్పాయి పంటలు దెబ్బతిన్నాయి.

ఆ & ఇ) ఈ ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ ఎ. అమర్‌నాథ్‌రెడ్డి : అధ్యక్షా, కడప జిల్లాలోని రాజంపేట ప్రాంతం చాలా కరవుకాటకాలతో ఉన్న ప్రాంతం . ఆ ప్రాంతంలో రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా గానీ, ప్రభుత్వ ప్రోత్సాహం ద్వారా గానీ ఎక్కువగా పండ్ల తోటలు పెంచడం జరుగుతోంది. అయితే ప్రకృతి వైపరీత్యాల మూలంగా అక్కడి రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. 2010 ఏప్రిల్‌లో ఒకసారి, మే నెలలో మరొకసారి వచ్చిన అకాల భారీ వర్షాల మూలంగా అరటి,బొప్పాయి వంటి పండ్ల తోటలు అన్నీ కూడా ధ్వంసం కావడం జరిగింది. 60 శాతం పంట నష్టం జరిగితేనే ప్రభుత్వం దాన్ని కౌంట్‌లోకి తీసుకుంటుందని అధికారులు చెబుతున్నారు. అయితే 20 శాతం నష్టం జరిగినా ఇక ఆ తోట పనికి రాదు. చెట్టు కదిలినట్లయితే అది పనికి రాకుండా పోతుంది. కావున జరిగిన నష్టానికి ఆ రైతులకు ఎంత చెల్లిస్తారు, ఎప్పటిలోగా ఆ నష్టపరిహారం చెల్లిస్తారో చెప్పాలని కోరుతున్నాను. నష్టపరిహారం వీలైనంత త్వరగా చెల్లిస్తే రైతులు ఆ భూమిని చదును చేసుకుని మరొక పంట వేసుకోవడానికి అవకాశం కల్పించిన వాళ్లం అవుతాం . నష్టపోయిన ఆ రైతులకు ఎంత నష్టపరిహారం చెల్లిస్తారు, ఎప్పటిలోగా చెల్లిస్తారో చెప్పాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, గత సంవత్సరం చాలా పెద్ద ఎత్తున కరవు రావడం, తర్వాత వరదలు రావడం జరిగింది. వాటికి సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం రూ.587కోట్లను రైతాంగానికి ఇన్‌పుట్ సబ్సిడీగా చెల్లించడం జరిగింది. అమర్‌నాథ్‌రెడ్డిగారు చెప్పినట్లుగా ఈ సంవత్సరం ఫిబ్రవరి మార్చి నెలల్లో వడగాలులు, ఈదురుగాలులు, లైలా సైక్లోన్ వల్ల పండ్ల తోటలు బాగా దెబ్బతిన్నాయి. దానికి సంబంధించి రూ.48కోట్ల నష్టపరిహారం చెల్లించే విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది, ప్రస్తుతం ఫైనాన్స్ డిపార్టుమెంటులో ఉంది. కడప జిల్లా రాజంపేటతో బాటుగా ఇతర ప్రాంతాలకు సంబంధించి ఈ రూ.48కోట్లను వీలైనంత త్వరగా విడుదల చేస్తాం. ఇప్పటికే రూ.587కోట్లు విడుదల చేయడం జరిగింది. ఆ రూ.48కోట్లు కూడా విడుదల చేయడం జరుగుతుంది. ఎంత పే చేస్తారని అడిగారు. కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ ప్రకారం హెక్టారుకు రూ.6వేల చొప్పున పండ్ల తోటలకు ఇవ్వాలి. కానీ మన రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి మరొక రూ.3వేలు భరిస్తూ మొత్తం రూ.9వేలు చెల్లిస్తున్నాం . దీన్ని కనీసం రూ. 15వేలకైనా పెంచాలని కోరుతూ భారత ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం . వాళ్లు ఎప్పుడు అంగీకరిస్తే అప్పుడు ఆ మొత్తాన్ని ఇవ్వడం జరుగుతుంది.

## ప్రైవేటు వైద్య కళాశాలల ఏర్పాటు

ప్రశ్న నెం.50(2762)

శ్రీ యన్. శేషారెడ్డి (అనపర్తి)– గౌరవనీయులైన వైద్య విద్యా శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో ప్రైవేటు వైద్య కళాశాలలను ఏర్పాటు చేయడం కోసం ఆవశ్యకతా ధృవపత్రాలను మంజూరు చేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా;

ఆ) ప్రభుత్వం వద్ద పెండింగులో వున్న దరఖాస్తులు ఎన్ని;

ఇ) ప్రైవేటు యాజమాన్యం క్రింద డెంటల్ కళాశాలలను ఏర్పాటు చేయడం కోసం ప్రభుత్వం వద్ద
పెండింగులో ఉన్న దరఖాస్తులు ఎన్ని?

వైద్య విద్యా శాఖ మంత్రి ( శ్రీ పి. సుదర్శన్ రెడ్డి)ః

అ) లేదండీ
ఆ) 50 దరఖాస్తులు పెండింగులో వున్నాయి.
ఇ) 25 దరఖాస్తులు పెండింగులో వున్నాయి.

శ్రీ నల్లమిల్లి శేషారెడ్డిః అధ్యక్షా, ఈ సమాజం అభివృద్ధి చెందిందని ఎప్పుడు చెబుతామంటే – సమాజంలో విద్య మరియు వైద్యం రెండూ సమపాళ్లలో ఉన్నప్పుడే ఆ సమాజం అభివృద్ధి చెందిందని అంటాం . ఈ ప్రశ్న రెండింటికీ సంబంధించినది, ఒకవైపు విద్య మరొక వైపు వైద్యం . ఈనాడు మనకు వైద్యం అందడం లేదు . చైనాలో ప్రతి ఐదు వందల మందికి ఒక డాక్టరు వున్నాడు . యూరప్‌లో ప్రతి ఆరు వందల మందికి ఒక డాక్టర్ వున్నాడు . కానీ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం 1377 మందికి ఒక డాక్టర్ వున్నాడు. ఈనాడు మన ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు ఖర్చు పెడుతోంది, హాస్పిటల్స్ కట్టిస్తున్నారు, నర్సులున్నారు, కానీ డాక్టర్లు ఉండడం లేదు. ఈ డాక్టర్ల కోసం ఎన్నిసార్లు కావాలని ప్రయత్నం చేసినా దొరకడం లేదు. ఎందుకంటే డాక్టర్లు తగిన సంఖ్యలో లేరు కాబట్టే ఈ ఇబ్బంది ఎదురవుతోంది. విద్యార్థుల విషయానికి వస్తే – ఇంటర్మీడియేట్‌లో బైపిసి తీసుకున్న విద్యార్థులు 60వేల మంది వుంటే , మనకున్న మెడిసిన్ సీట్లు కేవలం 4250 మాత్రమే. రాష్ట్రంలో తక్కువ సీట్లు ఉండడం వల్ల వైద్య విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులు పొరుగున వున్న తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు లేదా చైనాకు వెళుతున్నారు. కాబట్టి విద్యార్థులున్నారు, చదువుకోవడానికి శక్తి వుంది, కోరిక వుంది . మరో ప్రక్కన మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తామని చాలా ప్రైవేటు సంస్థలు ముందుకు వస్తున్నాయి. మేము కాలేజీలు పెడతాం, మాకు సేవ చేయాలనే కోరిక వుందని చాలా సంస్థలు ముందుకు వస్తున్నాయి. విద్యార్థుల డిమాండు వుంది, సంస్థలు ముందుకు వస్తున్నాయి, చాలా మంది నిబంధనల ప్రకారం హాస్పిటల్స్ కట్టారు, స్థలం సేకరించారు. అటువంటి సందర్భంలో మరి ప్రభుత్వం ఎందుకు అనుమానిస్తోందో తెలియడం లేదు. గత ఆరు సంవత్సరాల నుంచి రాష్ట్రంలో ఒక్క మెడికల్ కాలేజీకి కూడా అనుమతి ఇవ్వలేదు. ఇప్పటికే చాలా సంస్థలు హాస్పిటల్స్ కట్టి రోజుకు ఐదు వందల మంది పేషంట్స్‌కు ట్రీట్‌మెంటును అందజేస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే శ్రద్ధ వహించి నిజమైన సేవా సంస్థలకు, సత్ప్రవర్తన గల సంస్థలకు,ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనడానికి సంస్థలకు, హాస్పిటల్స్ అనుమతిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ప్రతి జిల్లాకు కనీసం ఒక మెడికల్ కాలేజీ వుండేలా ప్రయత్నం చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి ః అధ్యక్షా, మన రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు 13 వున్నాయి. వాటిల్లో 1800 మంది విద్యార్థులున్నారు. అదే విధంగా ప్రైవేటు సెక్టారులో 20 మెడికల్ కాలేజీలుంటే వాటిల్లో 2450 మంది విద్యార్థులున్నారు. అలాగే మూడు గవర్నమెంటు డెంటల్ కాలేజీలుంటే వాటిల్లో 80 సీట్లున్నాయి. ప్రైవేటు రంగంలో 17 డెంటల్ కాలేజీలున్నాయి, వాటిల్లో 1500 మంది విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నాం . ఈరోజు కొత్త మెడికల్ కాలేజీలకు అనుమతి ఇవ్వకూడదని ఏమీ లేదు. వంద సీట్లున్న మెడికల్ కాలేజీకి 21 మంది ప్రొఫెసర్స్ కావాలి. అదే విధంగా 26 మంది అసోసియేట్ ప్రొఫెసర్స్ కావాలి, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ 44 మంది కావాలి. దీన్ని దృష్టిలో పెట్టుకునే మన విద్యార్థులకు మెడికల్ ఎడ్యుకేషన్‌లో ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతో 58ఏళ్లకు ప్రభుత్వ సర్వీసు నుంచి పదవీ విరమణ పొందిన ఆయా కేటగిరీలకు చెందిన ప్రొఫెసర్స్

65 ఏళ్ల వరకు ప్రైవేటు మెడికల్ కాలేజీలలో టీచింగ్ చేయడానికి పర్మిషన్ ఇచ్చాం . ఏడు మెడికల్ కాలేజీలకు Essentiality Certificates ఇచ్చాం .

మ.12.30

రీసెంట్‌గా ఎమ్.సి.ఎ.లో ముగ్గురు సభ్యులకు క్లియర్ చేశారని చెప్పారు. డెంటల్‌కు సంబంధించి అడ్మిషన్లు లేవు. మేనేజ్‌మెంట్ కోటా కూడా ప్రభుత్వమే ఫిలప్ చేయాలని అంటున్నారు. శేషారెడ్డిగారు చెప్పినట్లు కాలేజీ కాని ఆసుపత్రికి కాని పర్మిషన్ ఇవ్వాలంటే ఏడు లక్షల ఎస్.ఎఫ్.టి. గల బిల్డింగ్ ఉండాలి. అటువంటివి ఉంటే కాలేజీకి కాని, హాస్పిటల్‌కు కాని మంచి సంస్థలుంటే తప్పనిసరిగా ఇవ్వడానికి మేము ప్రయత్నం చేస్తాము.

శ్రీ నల్లమిల్లి శేషారెడ్డిః హైదరాబాదులో రెండు, మూడు సంస్థల వారు హాస్టిటల్ బిల్డింగ్ పూర్తి చేసి రెండు సంవత్సరాల నుండి సేవలు చేస్తున్నారు. వారికి కాలేజి అలాట్ చేస్తే మరికొంతమందికి విద్యావకాశం కల్పించే అవకాశం ఉంటుంది.

శ్రీ సుదర్శన్ రెడ్డిః అటువంటి వారిని తప్పనిసరిగా పరిశీలిస్తాము.

## స్వల్పవ్యవధిప్రశ్నలు

### ఔక్ రిజర్వాయర్‌కు మాజీ ఉప ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ బి.వి. సుబ్బారెడ్డి పేరు పెట్టుట

స్వల్పవ్యవధి ప్రశ్న నెం.**50-** ఎ(2752-జె)

SRI E.PRATAP REDDY - Will the Minister for Major and Medium Irrigation be pleased to state:--

a) Whether there are any proposals with the Government to give late Sri B.V.Subba Reddy, Ex-Deputy Chief Minister's name to the Owak Reservoir, situated at Koilkuntla, Kurnool Distrit and
b) If so the steps taken in this regard?

MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI PONNALA LAKSHAIAH):

a) No Sir,
b) Does not arise.

SRI E ARASU PRATAP REDDY :For the question" whether there are any proposals with the Government to give late Sri B.V.Subba Reddy, Ex-Deputy Chief Minister's name to the Owak Reservoir, situated at Koilkuntla, Kurnool District ", he answered "no" and for the other question, If so, the steps to be taken in this regard, he said "does not arise"అలా చెప్పడం చాలా బాధాకరము. అక్కడ జరుగుతున్న డెవలప్‌మెంట్ పనులకు, ఫ్యాక్టరీలకు, ప్రాజెక్టులకు, రోడ్లకు ప్రముఖుల పేర్లు పెట్టడం ఆనవాయితీ. ఆ విధంగా పేర్లు పెట్టడం వల్ల భావి తరాల వారికి స్ఫూర్తిని ఇవ్వడం కోసం నాయకుల పేర్లు పెడతాము. బి.వి.సుబ్బారెడ్డిగారు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, ఒక సంవత్సరం కారాగారంలో గడిపిన వారు. 1955లో ఇండిపెండెంట్‌గా పెద్ద మెజారిటీతో

గెలిచిన వ్యక్తి. వారు ప్రముఖ న్యాయవాది. ప్రజల కోసం, సంఘం కోసం న్యాయవాది వృత్తి చేసి మంచి పేరు తెచ్చుకోవడం వల్లనే ఆయన అంత పెద్ద మెజారిటీతో గెలవడం జరిగింది. ఒకసారి గెలవడమే కష్టంగా ఉన్న ఈ రోజులలో రెండుసార్లు ఏకగ్రీవంగా గెలిచి ప్రజల ప్రేమాభిమానాలు పొందిన వ్యక్తి. కాంగ్రెస్ పార్టీ నుండి కూడా గెలిచారు. నాలుగు సార్లు ఎమ్.ఎల్.ఎ.గా, మంత్రిగా, స్పీకర్‌గా, డిప్యూటీ సి.ఎమ్‌గా వివిధ పదవులు అలంకరించిన వారు కాబట్టి ఔక్ రిజర్వాయర్‌కు వారి పేరు పెడితే ప్రజలందరూ హర్షిస్తారు. ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఔక్ రిజర్వాయర్‌కు వారి పేరు పెట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రామిరెడ్డి(బనగానపల్లి): అధ్యక్షా, బి.వి.సుబ్బారెడ్డిగారు కోయిలకుంట్ల నియోజక వర్గానికి నాలుగుసార్లు ఎన్నిక అయ్యారు. అందులో రెండు సార్లు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. స్వాతంత్ర్య సమర యోధునిగా, డిస్ట్రిక్ట్ బోర్డ్ ఛైర్మన్‌గా , స్పీకర్‌గా, ఉప ముఖ్యమంత్రిగా పని చేయడం జరిగింది. నైతిక విలువలు అనే పదానికి వన్నె తెచ్చిన వ్యక్తి ఆయన. స్పీకర్‌గా, రాజీనామా చేయడం జరిగింది. ఉప ముఖ్యమంత్రిగా రాజీనామా చేయడం జరిగింది. మా ప్రాంతంలో ఆయన ఎనలేని సేవలు చేయడం జరిగింది. ఆయన మొదటి నుండి కాంగ్రెసు వాది. ఔక్ రిజర్వాయర్‌కు అటువంటి వ్యక్తి పేరు పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: గౌరవ సభ్యులు ప్రస్థావించిన అంశాల మీద ఎవరికీ అనుమానం కాని అభ్యంతరం కాని లేదు. రెండు సార్లు ఏకగ్రీవంగా గెలిచిన మహానుభావుడు. మొత్తం నాలుగుసార్లు గెలిచారు. మంత్రిగా, స్పీకర్‌గా, డిప్యూటీ ముఖ్యమంత్రిగా పని చేయడం చాలా మంచి విషయం .దీని గురించి ఇప్పటి వరకు ప్రతిపాదన లేదు కాబట్టి లేదని అన్నాను. గౌరవ సభ్యులు చెప్పారు. కాబట్టి ప్రభుత్వపరంగా తప్పనిసరిగా ఈ విషయంలో పరిశీలించి వెంటనే తగు చర్యలు తీసుకుంటామని తెలియచేస్తున్నాను.

## మహబూబ్‌నగర్ జిల్లాలోని గండ్లుపడ్డ చెరువులకు మరమ్మత్తు

స్వల్పవ్యవధి ప్రశ్న నెం. 50 –బి(2751–డి)

సర్వశ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి), కె.ఇ.ప్రభాకర్ (పత్తికొండ), దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం), టి.వి.రామారావు (కొవ్వూరు), టి.ప్రభాకరరావు (నందిగామ), పి.రాములు (అచ్చంపేట) – గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. మహబూబ్‌నగర్ జిల్లాలో గత సంవత్సరంలో భారీ వర్షాలు, వరదల వల్ల గండిపడిన చెరువుల సంఖ్య, పంటలు దెబ్బతిన్న విస్తీర్ణం ఎంత;

ఆ. ఇప్పటి వరకు మరమ్మత్తులు చేసిన అట్టి చెరువుల సంఖ్య ఎంత? దాని కోసం ఖర్చు చేసిన మొత్తం ఎంత;

ఇ. మిగిలిన చెరువుల మరమ్మత్తుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి):**

అ. 2009, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో భారీ తుఫాను వరదల వల్ల మొత్తం 360 చెరువులకు గండ్లు పడినాయి. వరదల సమయంలో, చెరువుల క్రింద పంటలను వేయలేదు. పంటలకు సంభవించిన నష్టాలు నామమాత్రంగా ఉన్నాయి.

ఆ. తదుపరి నష్టాలను నివారించేందుకుగాను, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గారు గండిపడిన చెరువులతోపాటు, 783 చెరువులకు తాత్కాలిక మరమ్మత్తులను చేపట్టడం కోసం పరిపాలక ఆమోదాన్ని ఇచ్చారు. అన్ని పనులను పూర్తి చేయడమయింది. ఇప్పటి వరకు రూ.816.62 లక్షలను ఖర్చు చేయడమయింది.

ఇ. గండిపడిన దెబ్బతిన్న 783 చెరువులన్నింటికి తాత్కాలిక పునరుద్ధరణ పనులను ఇప్పటికే చేపట్టడమయింది. శాశ్వత మరమ్మత్తు పనులను త్వరలోనే చేపట్టడమవుతుంది.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః అధ్యక్షా, దాదాపు పది నెలల క్రితం చెరువులు తెగిపోయాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు వేసుకునే అవకాశాన్ని రైతులు కోల్పోతున్నారు. ఈ సంవత్సరం 783 చెరువులు తాత్కాలిక మరమ్మత్తులు చేసినట్లు మంత్రిగారు చెబుతున్నారు. వాటి క్రింద పంటలు వేసే పరిస్థితి లేదు. శాశ్వత మరమ్మత్తులు చేయకపోతే వర్షపునీళ్లు ఆపలేము. ఇప్పటికే వర్షాకాలం మొదలైంది. చాలా డిలే అయింది. దానికేమైనా టైమ్ ఫ్రేమ్ ఉందా? దీనికి ఎంత డబ్బు ఖర్చు అవుతుందని అంచనా వేశారు? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావుః వర్షాల వల్ల, వరదల వల్ల, తుఫానుల వల్ల కృష్ణా జిల్లాలో ఎన్ని చెరువులకు గండ్లు పడ్డాయి? ఎన్ని చెరువులు దెబ్బతిన్నాయి? తాత్కాలిక మరమ్మత్తుల కోసం ఎంత కేటాయించారు? ఎన్ని పనులు పూర్తి చేశారు? శాశ్వత మరమ్మత్తుల కోసం ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ట్రిబుల్ ఆర్ క్రింద ఎంత మేరకు డబ్బులు కేటాయించారు? నాగార్జున సాగర్ కాల్వ మోడ్రనైజేషన్ క్రింద చెరువుల రిపెయిర్సుకు సంబంధించి మైనర్ ఇరిగేషన్, మేజర్ ఇరిగేషన్, పిడబ్ల్యుడిలతో లక్ష్మయ్యగారు ఒక మీటింగు ఏర్పాటు చేసి రెవ్యూ చేయాలని కోరుతున్నాను. ఖమ్మం, నల్గొండ, కృష్ణ, గుంటూరు, ప్రకాశం జిల్లాలో దీని క్రింద ఉన్న ట్యాంక్సును బలోపేతం చేసి, రిజర్వాయర్సుగా చేయాలని కోరుతున్నాను. నా నియోజక వర్గంలో మడుసుపల్లి, పంగడి, వెల్వడం చెరువులను రిజర్వాయర్లుగా చేయవలసిన అవసరం ఉంది. దీని గురించి స్పీకర్‌గారు ఒక డైరెక్షన్ ఇస్తే , శాసనసభ్యులతో మీటింగ్ పెట్టి వాటిని బాగుచేసే అవకాశం ఉంది. ఆ విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. రాములుః అధ్యక్షా, మంత్రిగారి మీద మాకు నమ్మకం ఉంది. కాని జవాబులో మాత్రం మాకు కొంచెం నమ్మకం లేదు. ఎందుకంటే మొత్తం 360 చెరువులకు గండ్లు పడ్డాయి. వరదల సమయంలో చెరువుల క్రింద పంటలు వేయలేదు. పంటలకు సంబంధించిన నష్టాలు మాత్రం నామమాత్రం . చెరువుల క్రింద పంట వేయలేదు. కాని సంభవించిన నష్టం నామమాత్రం అన్నారు. పంటలు వేయకపోతే నష్టం జరగదు. 360 చెరువులకు గండ్లు పడ్డాయి. అందులో పంటలున్నాయి. మహబూబ్‌నగర్‌లో మొత్తం ఎన్ని చెరువులున్నాయి? గండ్లు పడిన చెరువులు 360 అని అన్నారు. తాత్కాలికంగా మరమ్మత్తులు చేసినటువంటివి 783 చెరువులని అన్నారు.

మ.12.40

మొత్తం జిల్లాలో ఎన్ని చెరువులున్నాయి? మహబూబ్‌నగర్ జిల్లా కరవుకాటకాలకు నిలయం. ఇప్పుడు ప్రాజెక్టులు కడుతున్నారు. అవి ఎప్పటికి కంప్లీట్ అవుతాయో తెలియదు. పూర్వ కాలంలో నిర్మించిన

చెరువులకు మరమ్మతులు చేయాలి. 350 చెరువులకు గండ్లు పడ్డాయి. ఇప్పుడు వర్షా కాలం మొదలయ్యింది. అక్కడక్కడ నీళ్లు వచ్చాయి. గండ్లుకు మరమ్మతులు చేయకపోతే పంటకు నష్టం వాటిల్లుతుంది. కాబట్టి తక్షణమే నిధులు కేటాయించి పూర్తి చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. తాత్కాలిక మరమ్మతులు చేసిన వాటికి పూర్తి స్థాయి మరమ్మతులు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతాలక్ష్మా రెడ్డి : అధ్యక్షా, రావుల చంద్రశేఖర రెడ్డి గారు పర్మినెంట్ రెస్టోరేషన్ని తొందరగా పూర్తి చేయాలని కోరారు. అప్పటికప్పుడు వచ్చిన వర్షపు నీరు వృథా కాకుండా రింగ్ బౌండ్స్ వేసి నీటిని ఆపుతున్నాము. దానికి టెంపరరీ రెస్టోరేషన్ చేయడం జరిగింది. పర్మినెంట్ రెస్టోరేషన్ నిమిత్తం 369 చెరువులకు సంబంధించి ఎస్టిమేషన్ వేయడం జరిగింది. ఇరవై కోట్ల రూపాయలకు ప్రతిపాదనలను తయారుచేయడం జరిగింది. 783 చెరువులలో 693కి టెంపరరీ రెస్టోరేషన్ చేస్తే 90 కి మాత్రం పర్మినెంట్గా రెస్టోరేషన్ చేయడం జరిగింది, వాటికి 816 కోట్ల రూపాయలను ఖర్చుపెట్టడం జరిగింది. మిగతా 243 కి సంబంధించి ఎస్టిమేట్స్ తయారుచేయడం జరిగింది. 60 ఎస్టిమేట్స్ ఎస్.ఇ ఆఫీసులో ఉన్నాయి. దాదాపు 30 కోట్ల రూపాయల మేరకు మహబూబ్నగర్ జిల్లాకు అవసరమయ్యే పరిస్థితి ఉంది. ఈ వర్షాకాలంలో ప్రత్యేక దృష్టి సారించి నీటిని వృథా కానివ్వకుండా తగిన చర్యలను అధికారులు తీసుకోవడం జరుగుతోందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. CBTMP కింద ఆరు కోట్ల రూపాయలు ఫ్లడ్ రిలీఫ్ కోసం ప్రత్యేకంగా శాంక్షన్ చేయడం జరిగింది. టెండర్ ప్రక్రియ జరుగుతోంది. ఆగష్టు 5 నుండి 10 వ తేదీ లోపు టెండర్స్ ఓపెన్ చేసి, వాటిని తొందరలో రిపేర్ చేయడానికి తగిన చర్యలు తీసుకుంటాము. అదే విధంగా ఉమా మహేశ్వర రావు గారు కృష్ణా జిల్లా కి సంబంధించి ఎన్ని చెరువులు బ్రీచ్ అయ్యాయని అడిగారు. వారి జిల్లాలో 84 చెరువులు బ్రీచ్ అయ్యాయి. టెంపరరీ రెస్టోరేషన్కి 54 లక్షల రూపాయలు, పర్మినెంట్ రెస్టోరేషన్కి ఒక కోటి యాభై లక్షల రూపాయలతో ప్రతిపాదనలను తయారు చేయడం జరిగింది. రాములు గారు మాట్లాడుతూ మంత్రి గారి పై నమ్మకం ఉంది, క్వశ్చన్ పైన నమ్మకం లేదని అన్నారు. వాస్తవానికి, కరీఫ్ సీజన్లో 2009 లో పంటలు వేసుకోలేదు. డ్రౌట్ ఉంది కాబట్టి వేసుకోలేదు. చెరువులలో, కుంటలలో నీళ్లు లేకపోవడం వల్ల వేసుకోలేదు. నామమాత్రంగా ఉంటాయని ఎందుకు చెప్పడం జరిగిందంటే, క్రాప్ డేమేజస్ ట్యాంక్స్ కింద జరగలేదు. బోర్వెల్స్ కింద క్రాప్స్ వేసుకున్న వాటికి కొంత డ్యామేజ్ జరిగింది, దాని కోసం నామమాత్రంగా ఉన్నాయని తెలియజేయడం జరిగింది. ఇమ్మీడియేట్గా రెస్టోరేషన్ చేసిన తరువాత పంటలు వేసుకోవడం జరుగుతుంది. మహబూబ్ నగర్ జిల్లాలో ఎన్ని చెరువులున్నాయని అడిగారు. పెద్ద చెరువులు 680, చిన్న చెరువులు 5374 ఉన్నాయి. దాంట్లో 1163 చెరువులకు డ్యామేజ్ జరిగిందని అప్పటికప్పుడు రిపోర్ట్ వచ్చినప్పటికీ , ఫైనల్గా ఎంక్వైరీ రిపోర్ట్ తెప్పించుకోవడం జరిగింది. అందులో 783 చెరువులున్నాయని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు నా నియోజకవర్గానికి రావడం జరిగింది. 15 నుండి 30 రోజులలో పర్మినెంట్ రెస్టోరేషన్కి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. పబ్లిక్ కంట్రిబ్యూషన్ అడుగుతున్నారు. రెస్టోరేషన్ యాక్టివిటీకి సంబంధించి రైతులను అయిదు శాతం డబ్బు కట్టమని అంటున్నారు. తెగిపోయిన వాటికి రైతుల కాంట్రిబ్యూషన్ తీసుకోవడం అనేది బహుశః ప్రపంచ బ్యాంక్ నిధులు తీసుకుంటే కండిషన్ ఈ విధంగా ఉన్నట్లుంది. దీనిని వేవ్ చేయాలని అడుగుతున్నాను. మహబూబ్నగర్ జిల్లాలో ఎప్పుడో పూర్వకాలం కట్టిన చెరువులకు ఇప్పుడు రైతులను కాంట్రిబ్యూషన్ అడగడం, కాంట్రిబ్యూషన్ పేరుతో వర్క్లో జాప్యం జరగడం అనేది సరైనది కాదు. ట్రైపార్టైట్ అగ్రిమెంట్ ఉంది. వాటర్

యూజర్స్ అసోసియేషన్, గవర్నమెంట్, కాంట్రాక్ట్ ఇలా మూడు ఉన్నాయి. అయిదు శాతం మేము కట్టుకుంటామని కాంట్రాక్టర్స్ ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఈ అయిదు శాతం గురించి మహబూబ్ నగర్ జిల్లా రైతులను insist చెయ్యొద్దనేది ఒక రిక్వెస్ట్. సి.ఇ గారు ప్రభుత్వానికి మే నెలలో ఒక ఉత్తరం రాసారు. ఏడు జిల్లాలకు 78 కోట్ల రూపాయలు కావాలని రిక్వెస్ట్ లెటర్ రాసారు. కొంతమంది సభ్యులు సప్లిమెంటరీస్ అడగాలని అనుకున్నారు. కాని, అది సాధ్యం కాదు. వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించి ..............

MR. SPEAKER: This question is pertaining to Mahaboob Nagar. Don't go for Warangal. అందువల్లే నేను మైక్ ఇవ్వనంటాను.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : అధ్యక్షా, సెప్టెంబర్, అక్టోబర్‌లో కురిసిన వర్షాల వల్ల తెగిపోయిన చెరువులకు మరమ్మతులు చేయడానికి సి.ఇ గారు ఒక ఉత్తరం రాసారు. అందులో అన్ని డీటెయిల్స్ ఉన్నాయి. అందుకని నేను మంత్రి గారి దృష్టికి తీసుకెళ్తున్నాను. అయిదారేళ్ల కింద తెగిపోయిన చెరువులు అట్లాగే ఉన్నాయి. పోయిన సెప్టెంబర్, అక్టోబర్ లో తెగిపోయిన చెరువులకు సంపూర్ణంగా రెస్టోర్ చెయ్యాలి. కొత్త ప్రాజెక్టుల మాట దేవుడు ఎరుగు. ఉన్న వాటికి రెస్టోర్ చెయ్యమని, ఈ అయిదు శాతం కాంట్రిబ్యూషన్‌ని వేవ్ చేయమని కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, ఈ అయిదు శాతం అనేది కమ్యూనిటీ బేస్డ్ ట్యాంక్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌లో మాత్రమే ఉంది. ఇది వరల్డ్ బ్యాంక్ నిధులకు సంబంధించినది. ఈ అయిదు శాతం కాంట్రిబ్యూషన్ రైతుల వద్ద నుండి ఎందుకు వసూలు చేస్తున్నామంటే , ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమంలో రైతుల భాగస్వామ్యం చాలా అవసరం. రిపేర్ రెస్టోరేషన్ రెనివల్ అనేది ఈ ట్యాంక్స్ కింద రిపేర్ చేయడం జరుగుతుంది. ఈ వసూలు చేస్తున్న అయిదు శాతం కూడా, ట్యాంక్స్‌ని పూర్తిగా రెస్టోర్ చేసిన తరవాత రిపేర్స్ కోసం అంటే మళ్లీ అవసరం వస్తే వారికి కార్పస్ ఫండ్ కింద ఇవ్వడం జరుగుతుంది. ఇది కంపల్‌సరీగా ఉండవలసిన అవసరం ఉంది. చిన్న చిన్న రిపేర్స్ వస్తే ఇబ్బంది వస్తుందనే ఉద్దేశ్యంతో తీసుకోవడం జరుగుతుంది. పర్మినెంట్ రెస్టోరేషన్ విషయంలో ఈ ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపడుతుందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## జీరో అవర్

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో డి.ఎన్.టి, ఎన్.టికి సంబంధించి సంచార జాతులవారున్నారు. బుడబుక్కల, జోగుల, వాల్మీకి, బోయ, వంశరాజ్, గంగిరెద్దుల, దొమ్మర, జోగి, దాసరి, పూసల, కృష్ణబలిజ, కురుమ, పార్థి, వడ్డెర, మొండిబండ్ల, బూతులవాండ్ల, గారడివాండ్ల, మందుల, మహేంద్ర, మేదర, దొమ్మలాటలాడేవారు ఈ రకంగా ఇరవై కులాలకు సంబంధించిన వారిని డి.ఎన్.టి, ఎన్.టిలని అంటారు. వీరికి సంబంధించిన బాలకృష్ణ రేణుకే కమీషన్ రిపోర్ట్ ఇచ్చింది. కాని ఇంతవరకూ కేంద్రప్రభుత్వం ఆమోదించలేదు. మన రాష్ట్రంలో కూడా వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను సమీక్షించడం కోసం ఒక కమీషన్‌ను వేయవలసిన అవసరం ఉంది. వారికి సంబంధించి, నివాస గృహాలకు, పక్కా గృహాలకు సర్టిఫికేట్స్ ఇవ్వడంలో అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కాబట్టి ఈ సంచార జాతులకు సంబంధించిన సమస్య పైన ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఆ కుల సంఘాలను పిలిచి వారికి సంబంధించిన ఇబ్బందులను దూరం

చేయవలసిందిగా, కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన బాలకృష్ణ రేణుకే కమిటీ రిపోర్ట్‌ను అమలు చేయడం కోసం మన రాష్ట్రప్రభుత్వం కూడా ఇనీషియేట్ తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా,గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

డా.బి.చంద్రావతి (వైరా): అధ్యక్షా, ప్రాథమిక వ్యవసాయానికి సంబంధించి సహకార పరపతి సంఘాల విషయంలో ఇంతకు ముందు దివంగత నేత డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారిని కలిసినప్పుడు వాళ్ల సమస్యల గురించి త్రిసభ్య కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ సూచన మేరకు జీవో నెం. 151 ను ఇంప్లిమెంట్ చేయాలని ఉత్తర్వులు విడుదల చేయడం జరిగింది. కాని, ఇప్పటివరకూ నాబార్డ్ వారు కొన్ని షరతులు విధించడం వల్ల ఆ జీవోని ఇంప్లిమెంట్ చేయడం లేదు.

మ.12.50

కారణమేమంటే వారికి వచ్చిన నష్టాలను బేరీజు వేసుకొని వారికి జీతాలు పెంచడంలేదని వారు చెబుతున్నారు. కానీ వాటన్నింటికి కారణమేమంటే న్యాచురల్ కలామిటీస్‌వల్లన్ల రాజకీయ నాయకుల వాగ్దానాల వల్ల మాత్రమే వాటికి నష్టం వచ్చింది. ఆ నష్టాన్ని ఉద్యోగులపై రుద్దడం జరిగింది. జీవో 151 ప్రకారం ఎటువంటి మార్పులు లేకుండా వారికి కొత్త వేతనాలు ఇంప్లిమెంట్ చేయాలి. అదే విధంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా పీఏసీఎస్‌ల సిబ్బందికి ఎలా ఇస్తున్నారో అలా సహకార సంఘాల ఉద్యోగులందరికీ కూడా వర్తింపజేయాలి. నాబార్డు విడుదలచేసిన మార్గదర్శకాలన్నింటిని మార్పుచేసి ప్రాథమిక సహకార సంఘాలకు ఇచ్చిన గైడ్‌లైన్స్‌ను అమలుచేయాలని కోరుతున్నాను. వైద్యనాథన్ కమిటీ సిఫార్సుల మేరకు ఎలా సహకార సంఘాలకు నిధులు ఇస్తున్నామో అవన్నీ కూడా వీరికి డిసిసిబి, ఆప్కాబ్‌వారికి జాయింట్‌గా ఇవ్వాలని కోరుతున్నాను.

అదే విధంగా జిల్లాలలో ఉన్న ఖాళీలన్నీ కూడా 5:4:1 నిష్పత్తిలో ఉద్యోగ సంఘాలనుంచి మాత్రమే తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ రాంరెడ్డి వెంకటరెడ్డి(సహకారశాఖమంత్రి): అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాను. తగిన సమాచారం పంపిస్తాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం): అధ్యక్షా, మీద్వారా ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంతకు ముందు మీ ఛాంబర్‌లో ఫ్లోర్ లీడర్ల సమావేశంలో కూడా నేను చెప్పాను. మనం ప్రస్తుత సమావేశంలో అయిదో రోజులో ఉన్నాం. రేపు మరలా ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి వెళుతున్నారు. అంటే ఈరోజు కూడా అసంపూర్తిగా ఉన్న అంశాలను చేపట్టకపోవడం కరెక్ట్ కాదు. అందుకని ఈ రెండు విషయాలు అనగా బయ్యారం గానీ, బాబ్లీ, ఆల్మట్టి విషయాల్లో సభలో చర్చ పూర్తి కావాలి. ఒక అర్థ గంట, గంట ఎక్కువ సమయమైనా కూడా కంప్లీట్ చేయమని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం అందుకు ఒప్పుకుంటే బాగుంటుంది, లేకపోతే రాంగ్ మెసేజ్ పోతుంది. అలా పోవడం కరెక్ట్ కాదు. బాబ్లీ పైన, ఆల్మట్టిపైన ఈరోజు చర్చ పూర్తి చేస్తే బాగుంటుంది. ఈరోజు సాయంత్రం ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి వెళతారు

కాబట్టి వారు రేపు సభలో ఉండరు. కాబట్టి ఈరోజు వర్కింగ్ లంచ్ ఏర్పాటుచేసి అయినా వీటిపై చర్చను పూర్తి చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా.జయప్రకాశ్ నారాయణ్ః అధ్యక్షా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చాలా గండంలాగా ఉందని రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ఇవాళ చిన్న పనికి నిధులు కావాలన్నా లేని పరిస్థితి ఉంది. నిధులు లేక విద్యార్థులకు ట్యూషన్ ఫీజు చెల్లించకపోవడంతో వారు ఆందోళన జరుపుతున్నారు. అలాగే అధ్యాపకుల నియామకాలు చేయాలన్నా ఆలస్యం అవుతున్నది. పాఠశాల విద్యకోసం కేంద్రం ఇచ్చే నిధులకు రాష్ట్రం విడుదల చేయవలసిన నిధులు విడుదల చేయకపోవడంవలన కేంద్రం నుంచి వేల కోట్ల రూపాయలు మన రాష్ట్రం నష్టపోతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో జరగని పథకానికి, అసంబద్ధమైన పథకానికి రూ.38,500 కోట్లు తెలంగాణ ప్రజలకోసం అనే పేరుతో వారి నోట్లో మట్టి కొట్టే పథకానికి, వారికి గుదిబండలాగా అయ్యే పథకానికి, ఒక గుప్పెడు మన్ను కూడా తీయకుండా, ఒక చుక్క నీరు కూడా రాకుండా ఇవాళ వేయి కోట్ల రూపాయల పైచిలుకు మొత్తాన్ని ఇన్వెస్టిగేషన్ పేరుతో, లేదంటే మొబిలైజేషన్ అడ్వాన్సు పేరుతో ఆగమేఘాలమీద మంజూరు చేశారు. ఈ డబ్బు సద్వినియోగం చేస్తే తెలంగాణ ప్రాంతంలో పేదరికాన్ని నిర్మూలించడానికి, శాశ్వత భృతి కల్పించడానికి ఎన్నో పథకాలు చేపట్టవచ్చు. ఈ పథకం విషయమై పునరాలోచించమని మేం ఎన్నో సార్లు ప్రభుత్వాన్ని కోరాం. తెలంగాణ ప్రజలకు ఈ పథకం గుదిబండ కాకుండా చేయండి. ఈ డబ్బును ఆ ప్రాంతంలోని ప్రజలకు శాశ్వత భృతికోసం వెచ్చించండని చెప్పాను. ఈ డబ్బును సద్వినియోగం చేస్తే ఈ రాష్ట్రంలో అయిదు లక్షల మంది విద్యారులకు ట్యూషన్ ఫీజు చెల్లింపులకు చేయవచ్చు. 75 వేల మంది అధ్యాపకుల నియామకం చేయవచ్చు. పది లక్షల మంది నిరుద్యోగ యువకులకు ఉపాధి శిక్షణ ఇచ్చే ఏర్పాట్లు చేయవచ్చు. 8.5 కోట్ల మంది ప్రజల ఆరోగ్యంకోసం 800 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టలేకపోతుంది ఈ ప్రభుత్వం. దానిలో 223 కోట్ల రూపాయలు జీతభత్యాలకు ఖర్చు అవుతుంది. వెయ్యి కోట్ల రూపాయలను కాంట్రాక్టర్లకు ఆగమేఘాలమీద ఈ ప్రభుత్వం మంజూరుచేసి చెల్లించింది. దానివలన ఒక్క చుక్క నీరు కూడా రాలేదు. భోపాల్ గ్యాస్ దుర్ఘటనలో ఆరవై వేల మంది చనిపోతే, రెండు లక్షల మంది పూర్తిగా అనారోగ్యం పాలైతే 25 ఏళ్ల తర్వాత ఆ రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఇది చిన్న విషయం కాదు. అలాంటిది వెయ్యి కోట్ల రూపాయలు అంటే సామాన్యులు ఊహించేంత డబ్బు కాదు. ఒకటి తర్వాత పది సున్నాల డబ్బు. కాంట్రాక్టర్లకు ఒక చుక్క నీరు కూడా రాకుండా ఖర్చు పెట్టారంటే ఇంత కంటె దారుణం లేదు. ముఖ్యమంత్రిగారు ఆర్థిక రంగంలో దేశంలో అందరికంటె ఎక్కువ అనుభవమున్నవారు. ఆర్థిక మంత్రిగా ఎక్కువ సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇప్పటికైనా పరిశీలించి ఆ డబ్బును తిరిగి రాబట్టండి. ఆ పథకాన్ని పునస్సమీక్షించి ఆ పథకం వలన తెలంగాణ ప్రజలకు న్యాయం జరగదు. ఆ పథకం స్థానంలో వేరే పథకాలు చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, గౌరవసభ్యులు మరోసారి ప్రస్తావించిన ఈ అంశానికి గతంలోనే సమాధానం చెప్పడం జరిగింది. అయినప్పటికీ కూడా ఈ అంశాన్ని నేను నోట్ చేసుకున్నాను. తెలంగాణ అభివృద్ధి విషయంలో తెలంగాణ విషయంలో ఈ ప్రభుత్వం రాజీ లేకుండా ప్రయత్నం చేస్తున్నామని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ హన్మంతు షిండే(జుక్కల్)ః అధ్యక్షా, మా నియోజకవర్గంలో ఈరోజు పేద ప్రజలు ముఖ్యంగా మూడు అంశాలలో బాధపడుతున్నారు. ఆ మూడింటిలో నేను ఒకటే చెప్పదలచుకున్నాను. మిగతా రెండు అంశాలను తరువాత చెబుతాను. ఈ ప్రభుత్వం 2008వ సంవత్సరంలో రేషన్ కార్డులను జారీచేసింది.

అంతకు ముందు డిపిఎల్ సెంటర్లు పెట్టినా అక్కడ జరిగిన కొన్ని పొరపాట్ల వలన నా నియోజకవర్గంలోని నిజాంసాగర్ మండలంలో 500 కార్డులు, పిట్లం మండలంలో 1450 కార్డులు, జుక్కల్ మండలంలో 1500 కార్డులు, బిచ్కుంద మండలంలో 700 కార్డులు, మద్నూర్ మండలంలో 700 కార్డులు మొత్తం 4650 కార్డులు పేదవారికి రాలేదు. అయితే ఈ సమస్యను క్షుణ్ణంగా పరిశీలించిన రెవిన్యూ అధికారులు వీరినందరినీ అర్హులుగా గుర్తించి వారికి ప్రత్యేకంగా ఒక రిజిస్టర్ పెట్టి మొన్నటివరకు రేషన్ ఇవ్వడం జరిగింది. గత మే నెల నుంచి వీరికి రేషన్ ఇవ్వడంలేదు. కానీ ప్రభుత్వం మాత్రం ఆగస్టు నెల నుంచి ఎవరికైతే రేషన్ కార్డులు లేవో వారికి ఇవ్వమని అంటున్నారు కానీ, వీరికి మే నెల నుంచే రేషన్ ఇవ్వడం లేదు. వీరందరికీ డీపీఎల్ సెంటర్లు పెట్టి ఎప్పటిలోగా కార్డులు ఇస్తారు? కార్డులు ఇచ్చేవరకు వీరికి రేషన్ బియ్యం కొనసాగించవలసిన అవసరముంది. అప్పటివరకు వారికి రేషన్ ఇవ్వడం కొనసాగిస్తారా, లేదా? అదే విధంగా బోగస్ కార్డుల ఏరివేత కార్యక్రమంలో భాగంగా కొందరు అర్హులనుంచి కార్డులు తీసివేశారు. వారి కార్డులను ఎప్పటిలోగా పునరుద్ధరిస్తారని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి.బాలరాజు(గిరిజనసంక్షేమశాఖమంత్రి)ః అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రివర్యులకి ఆ విషయం తెలియజేస్తాను.

శ్రీ వి.రామకృష్ణబాబు(విశాఖపట్నం ఈస్ట్)ః అధ్యక్షా, విశాఖపట్నం జిల్లా సింహాచల దేవస్థానం భూముల సమస్య పరిష్కారానికై ప్రభుత్వం ఒక కమిటీ వేయడం జరిగింది. ఆ కమిటీలో దేవాదాయ శాఖ కమీషనర్, సింహాచల దేవస్థానం కార్యనిర్వహణాధికారి, జిల్లా కలెక్టర్, వుడా వైస్-ఛైర్మన్‌లను సభ్యులుగా నియమించడం జరిగింది. వారితోబాటు ప్రజాప్రతినిధులను కూడా ఈ కమిటీలో సభ్యులుగా వేస్తే బాగుంటుందని మా ఉద్దేశం. ఎందుకంటే ఈ సమస్యలు తొందరగా పరిష్కారం కావాలంటే ఈ కమిటీలో ప్రజాప్రతినిధులు ఉంటే బాగుంటుందని మీద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. గత ముప్పై, నలభై సంవత్సరాలుగా ఈ భూముల్లో అనేకమంది పేద ప్రజలు నివాసం ఉంటున్నారు. ఈ విషయాన్ని గతంలో ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఆ ప్రాంతంలో గ్రేటర్ విశాఖ కనీస వసతులు కల్పిస్తామన్నా కూడా సింహాచల దేవస్థానం కార్యనిర్వహణాధికారి అడ్డుపడుతున్నారు. దయచేసి త్వరితగతిన ఈ సమస్య పరిష్కరించమని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ(ఆరోగ్యశ్రీశాఖమంత్రి)ః అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి పంపించి జవాబు చెప్పిస్తాను.

మ.1.00

శ్రీ శివేరి సోమ (అరకువేలి)ః అధ్యక్షా, విశాఖ ఏజెన్సీకి సంబంధించి చాలా మంది గిరిజనులు వర్షాకాల సీజనులో చనిపోతున్నారు. ఏజెన్సీకి సంబంధించి 11 మండలాలు ఉన్నాయి. 244 గ్రామ పంచాయతీలున్నాయి. 3500 గ్రామాల్లో 5 లక్షల మంది జనాభా కలిగిన ఏజెన్సీ.

శ్రీ నారా చంద్రబాబునాయుడు (మైకు లేకుండా) ః మెంబర్సు అడిగారని మీరు అవకాశం ఇస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : మెంబర్సు అడిగారని కాదండీ, there is a procedure.

శ్రీ నారా చంద్రబాబునాయుడు (మైకు లేకుండా) : రెండు గంటల దాకా జీరో అవర్ కొనసాగించి సభను వాయిదా వేస్తారు. అలాంటప్పుడు మేము ఇక్కడ కూర్చోవడం ఎందుకు?

MR.SPEAKER: I can't answer all your doubts.

శ్రీ శివేరి సోమ : అధ్యక్షా, మా ఏజెన్సీలో 3 సిహెచ్‌సీలున్నాయి. 33 పిహెచ్‌సీలు ఉన్నాయి. మొత్తం 194 ఏఎన్ఎమ్ సబ్ సెంటర్లున్నాయి. అయితే వాటిలో 194 హెల్తు వర్కర్స్ ఉండాలి కానీ 20 మంది మాత్రమే పర్మినెంట్ వర్కర్స్ ఉన్నారు, 174 మంది కాంట్రాక్ట్ బేసిస్ మీద పనిచేస్తున్నారు. కాంట్రాక్ట్‌లో పనిచేస్తున్న వారికి గత ఆరు నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదు. అలాగే 3500 సిహెచ్‌డబ్ల్యు వర్కర్స్ ఉన్నారు. వారికి కూడా 10 నెలల నుండి జీతాలు అందడం లేదు. 2500 మంది నుండి 3000 మందికి ఒక ఏఎన్ఎమ్ ఉండాలి కానీ 4000 నుండి 6000 మందికి ఒక ఏఎన్ఎమ్ ఉన్నారు. 33 పిహెచ్‌సీల పరిధిలో జనవరి నుండి ఇప్పటి వరకూ 147119 మంది జ్వరం బారిన పడితే చాలా తక్కువగా 1803 మంది మాత్రమే మలేరియా జ్వరంతో బాధపడుతున్నట్లుగా అక్కడున్న మెడికల్ ఆఫీసర్ రిపోర్టు ఇచ్చారు. అరకువేలీలో ఉన్న సిహెచ్‌సిలో 2681 మంది జ్వరం బారినపడితే 398 మందికి మలేరియా ఉందని సిహెచ్‌సీ వాళ్లు నిర్ధారించారు. అంటే 147119 మందికి 1803 మంది, 2681 మందికి 398 మంది మాత్రమే మలేరియా జ్వరంతో బాధపడుతున్నారని నిర్ధారించారు. దీన్నిబట్టి చూస్తే పీహెచ్‌సీ లో ఉన్న వాళ్లు తప్పుడు లెక్కలు చెబుతున్నారు. మలేరియా జ్వరంతో బాధపడుతున్న వారి సంఖ్యను తక్కువ చూపిస్తున్నారు. జూన్, జూలై నెలల్లో ఇప్పటి దాకా 90 మంది గిరిజనులు చనిపోయారు. కేవలం జూన్ నెలలోనే 56 మంది చనిపోయారు. స్కూలు పిల్లల్లో కూడా లింగెట్టి అరుణ అనే పాప 29.06.2010 తేదీన స్కూలులో చనిపోయింది. కుర్రా సౌజన్య అనే పాప 06.07.2010 తేదీన తుమ్మిడిగూడ మండలంలో చనిపోయింది. ఈ రకంగా సంవత్సరానికి చాలా మంది గిరిజనలు ఈ సీజనులో చనిపోతున్నారు. కాబట్టి నేను మనవి చేసేదేమంటే హెల్తు ఎమర్జెన్సీ ప్రకటించి గిరిజనులు చావకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులలో కూడా డాక్టర్లను నియమించాలని డిమాండు చేస్తున్నాను. పిహెచ్‌సీల్లో, సీహెచ్‌సీల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. విషయాన్ని సంబంధిత మంత్రి దృష్టికి తీసుకు వెళతాను.

MR.SPEAKER: We will finish the zero hour in five minutes. Then we have to start discussion on some other subject. We will finish this Zero Hour within 5 minutes.

శ్రీ పి.రామాంజనేయులు (భీమవరం) : అధ్యక్షా, మాది భీమవరం నియోజక వర్గం. భీమవరం మునిసిపాలిటీ పశ్చిమ గోదావరి జిల్లాలోనే పెద్ద మునిసిపాలిటీ. మా మునిసిపాలిటీలో 40 వేల గృహాలు, 2 లక్షల మంది జనాభా ఉన్నారు. అక్కడ డంపింగ్ యార్డు లేదు. రోజుకి 70 మెట్రిక్ టన్నుల చెత్త వస్తుంది. అది ఎక్కడ వేయాలో తెలియని ప్రమాదకర పరిస్థితిలో మా మునిసిపాలిటీ ఉంది. ప్రభుత్వం వెంటనే దీని మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని డంపింగ్ యార్డు ఏర్పాటు చేయకపోతే అక్కడ ప్రజలు ఎట్లా జీవించాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు.

గతంలో ప్రభుత్వం ఈ విషయం గ్రహించి 14 ఎకరాలు ఎక్వైర్ చేయడం జరిగింది. కానీ ఆ ప్రక్క గ్రామం వాళ్లు కోర్టుకు వెళ్లేటప్పటికి అది కోర్టులో పెండింగులో ఉండిపోయింది. కాబట్టి ప్రభుత్వం వెంటనే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి ద్వారా సమాధానం పంపిస్తాము.

శ్రీ జి.బాబురావు (పాయకరావుపేట) : అధ్యక్షా, మొత్తం సభ్య సమాజం తలదించుకునే విషయం ఇది. ఎందుకంటే తూర్పుగోదావరి జిల్లాలో జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తున్న శ్రీ కోన శశిధర్......

మిస్టర్ స్పీకర్ : పేర్లు వద్దండి.

శ్రీ జి.బాబురావు : షెడ్యూల్డు కులానికి చెందిన ఆఫీసర్ ఒక మీటింగ్ నిర్వహిస్తుంటే ఆయన్ని ఒక న్యాయవాది కులం పేరుతో దూషించడమే కాదు బయటకు వెళ్లి మీ ఇష్టమొచ్చిన వాళ్లకు చెప్పుకో నేను మీ కులం పేరు పెట్టి తిడుతున్నాను, ఇది నాకు ఉన్న హక్కు అని చెప్పడం.... మన చట్టాలను రక్షించవలసిన పోలీసులు, ప్రాసిక్యూటింగ్ ఏజెన్సీ అందరూ అరెస్టు చేసిన అరగంటలోనే అతన్ని విడిచి పెట్టారంటే, ఒక ఐఏఎస్ అధికారికే రక్షణ లేకపోతే దళిత వర్గానికి చెందిన, బడుగు వర్గానికి చెందిన పెద్ద పోస్టులో ఉన్న వారికే ఏ మాత్రం గౌరవం లేని పరిస్థితుల్లో ఎవరైతే అటువంటి చర్యకు పాల్పడ్డారో వాళ్ల మీద కఠిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీమతి పి.సబిత (హోంశాఖమంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీమతి పి.రాజే శ్వరీ దేవి (గన్నవరం): అధ్యక్షా, మా గన్నవరం నియోజక వర్గంలో 4 మండలాలున్నాయి. ఈ 4 మండలాల్లో కూడా ఇంచుమించు లంక గ్రామాలు ఎక్కువగా ఉన్నాయి. జూలై, ఆగష్టు నెలలు వస్తే లంక ప్రజలకు భయంగా ఉంటుంది. వరదలు రావడం, గతంలో కూడా బొడుపు లంక, చాంద్‌పల్లి లంకలో గండ్లు పడటం జరిగింది. అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి గారు ఏటి గట్లను ఎత్తు చేయించటం జరిగింది. అయినప్పటికీ కూడా ఊడుమూళ్ల లంక గ్రామంలో గట్టు వేస్తున్నా జారిపోతున్నది. గతంలో సాక్షాత్తూ మంత్రి గారికి కూడా చూపించడం జరిగింది. పోయిన సంవత్సరం కూడా ఈ వరదల సమయంలో రివిట్‌మెంట్ ఇసుక బస్తాలతో కట్టడం జరిగింది. పోయిన సంవత్సరం గంగమ్మ తల్లి అనుగ్రహించింది. మరి ఈసారి పరిస్థితులు ఎట్లా ఉంటాయో తెలియదు. ఏ మాత్రం గండిపడినా చాలా గ్రామాలు కొట్టుకుపోయే పరిస్థితి ఉంది. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం దీని మీద దృష్టి పెట్టి గట్టుకు రివిట్‌మెంట్ కట్టవలసిన అవసరం ఉంది. కాబట్టి ఈ రివిట్‌మెంటును కట్టి లంక ప్రజలను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : గౌరవ సభ్యురాలు ప్రస్తావించిన అంశాన్ని ప్రత్యేక దృష్టితో చూసి తగిన చర్యలు తీసుకొంటాము.

శ్రీ ఎం. విజయ ప్రసాద్(విశాఖపట్నం పశ్చిమ): థాంక్యూ అధ్యక్షా. విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం పరిధిలో వున్నటువంటి 30 పడకల ఆసుపత్రిని 2005లో అప్పటి ఆర్థిక మంత్రిగా వున్నటువంటి ఇప్పటి ముఖ్యమంత్రి శ్రీ కొణిజేటి రోశయ్య గారి చేతుల మీదుగా ఆ బిల్డింగ్‌ని ప్రారంభోత్సవం చేయడం జరిగింది. అయితే, ఆ హాస్పిటల్ ఇప్పటివరకు పూర్తిస్థాయిలో ప్రారంభించడం జరగలేదు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం, ఆరోగ్యం కోసం ఎంతో శ్రద్ధ వహిస్తున్నటువంటి ఈ ప్రభుత్వం... మరి బిల్డింగ్ అందుబాటులో వుంది, బిల్డింగ్‌ను ఆనుకుని స్థలం కూడా వుంది. ఇప్పటికే 5 సంవత్సరాల నుంచి అది ఖాళీగా వుంది. ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా అది ప్రారంభం అయ్యింది కాబట్టి, దయచేసి వారు చొరవ తీసుకోవాలి. ఎందుకంటే, చుట్టుపక్కల కొన్ని లక్షల మంది ఇబ్బందులుపడుతున్నారు. ముఖ్యంగా ఈ ట్రాఫిక్ పెరగడం వల్ల, ఎవరైనా పేషెంట్లు గాని, 108 సిబ్బంది గాని వాళ్లెవరన్నా హాస్పిటల్స్‌కు తరలించాలంటే చాలా ఇబ్బందిగా వుంది. ఈ మధ్యనే శాసన సభ్యులు శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు గారి తల్లి గారు కూడా అలా వస్తున్నప్పుడే సరైనటువంటి వైద్య సదుపాయం లేకపోవడం వల్ల, ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయినందువల్ల మరణించడం జరిగింది. ఇలాగే ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రెడీగా వుంది కాబట్టి, దయచేసి ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుని అక్కడున్నటువంటి పేద, బడుగు, బలహీన వర్గాల వారికి న్యాయం జరిగే విధంగా ఆ హాస్పిటల్‌ను పూర్తి స్థాయిలో 30 పడకల ఆసుపత్రి క్రింద పునర్నిర్మించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ దానం నాగేందర్ (ఆరోగ్యశాఖమంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పకుండా తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ కురసాల కన్నబాబు (కాకినాడ రూరల్): అధ్యక్షా, గత రబీ సీజన్‌లో ప్రభుత్వం ఇచ్చిన విత్తనాల వల్ల మినుముల పంట పూర్తిగా నష్టపోయి yellow mosaic virus వల్ల వేలాది ఎకరాల్లో పంట పోయింది. దీనిపైన చాలా చర్చ జరిగింది. పరిహారం ఇస్తామని చెప్పి కూడా అనౌన్స్ చేశారు. జీఓ ఇచ్చామన్నారు గాని, ఇంతవరకు ఎవ్వరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఒక్క గోదావరి జిల్లాలోనే కొన్ని వేల మంది రైతులు నష్టపోయిన వాళ్లున్నారు. వాళ్లను ఎన్యూమరేట్ చేశారు. పరిహారం ఇస్తామని చెప్పారు, జీఓ ఇచ్చారు గాని వాళ్లకు పరిహారం పంపిణీ చేయడానికి మాత్రం మీనమేషాలు లెక్కపెడుతున్నారు. మళ్లీ ఇప్పుడు ఖరీఫ్ సీజన్ వచ్చింది. పంటలు వేసుకుంటున్నారు. పెట్టుబడులు కావాలి, అప్పులు కోసం తిరుగుతున్నారు. కనీసం ఆ పరిహారమిస్తే ఎంతో కొంత ఉపయోగపడుతుంది. అసలు పరిహారం ఇచ్చేది వుందా, లేదా అనేది ప్రభుత్వం ప్రకటించాలని ఈ సందర్భంగా మీ ద్వారా అడుగుతున్నాను.

SRI.N. RAGHUVEERA REDDY: Sir, to the best of my knowledge అది క్లియరయ్యింది. కానీ, అది ఏ స్టేజ్‌లో వుందనేది, I will get back to the member.

(Mr. Deputy Speaker in the Chair)

## సభా కార్యక్రమము

## కృష్ణా, గోదావరి నదులపై ఇతర రాష్ట్రాలు చేపట్టిన అక్రమ ప్రాజెక్టుల నిర్మాణంపై లఘుచర్చ గురించి

MR. DEPUTY SPEAKER: Yes, Mr. Mumtaz Ahmed Sab.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు : సార్... సార్...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఏందండీ ఇది. ఇంకా సభ్యులున్నారు. This House belongs to everybody. You can't keep on saying like that.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు : సభ్యులెప్పుడూ వుంటారు సార్. (మైకు లేకుండా) అసెంబ్లీని ఏం నడిపిస్తారు సార్? ఇదా నడిపించే పద్ధతి? (తమ చేతిలో వున్న దినపత్రికను పక్కకు విసిరేశారు)

MR.DEPUTY SPEAKER: You are denigrating the House. First time in this Assembly such a thing happened. Zero Hour belongs to every body. Have some patience. Have some patience.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు కొందరు తమ స్థానాల వద్ద నిలబడి అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

MR.DEPUTY SPEAKER: This is not the way the House can run. You are denigrating the values of the House. This is not proper. Zero Hour belongs to every member. ఇట్లా కావాలని చేస్తుంటే ఎట్లా?

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు : ఇది బాధండీ. (మైకు లేకుండా)

MR.DEPUTY SPEAKER: This kind of behaviour should not be tolerated. This is not correct. Other members should also be given an opportunity to speak. You can't talk like that. ఇలా చేయడం చాలా తప్పండీ. ఇతర సభ్యులున్నారు. వాళ్లకు కూడా సమయం ఇవ్వాలి. వాళ్లకు కూడా మాట్లాడాల్సిన అవసరం వుంది.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు : ఇవాళ కొత్త సిస్టం పెడుతున్నారు మీరు. మీరు చెప్పినట్లే మేము వినాలా? మేము కూడా ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వాళ్లమే. (మైకు లేకుండా)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఈ విధంగా మీరు సభ నడపాలంటే సభ నడవదు. కరెక్టు కాదది. జీరో అవర్‌లో ప్రతి సభ్యుడికి ఒక పార్టీ నుంచి మాట్లాడేందుకు మనం సమయం కేటాయించుకున్నాం. What is this?

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు : మా వాళ్లకు ఎక్కడ అవకాశమిచ్చారు సార్? (మైకు లేకుండా)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : అవునండీ.. మీ సభ్యులకు కూడా అవకాశం ఇచ్చాం కదా? What is this?

(అప్పటికే తమ, తమ స్థానాల వద్ద నిలబడి అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న ప్రధాన ప్రతిపక్షం మరియు అధికార పక్ష సభ్యులచే సభకు అంతరాయం)

SRI MUMTAZ AHMED KHAN (YAKUTPURA): Sir, let me speak for a minute.

MR. DEPUTY SPEAKER: I had earlier given you an opportunity. Let the House come to order.

SRI MUMTAZ AHMED KHAN: Sir, please permit me to speak.

(INTERUPTIONS CONTINUED)

SRI MUMTAZ AHMED KHAN: What is this Sir?

(తిరిగి సభకు అంతరాయం)

శ్రీ దానం నాగేందర్ః రెండు నిమిషాలు మాట్లాడేందుకు అవకాశమివ్వండి సార్. (తమ స్థానం వద్ద నిలబడి అభ్యర్థించసాగారు)

MR. DEPUTY SPEAKER: The job of the Presiding Officer is to run the House. The House has to function. It cannot be run like this. It is not possible. This House belongs to all the Members. జీరో అవర్‌లో సభలో మాట్లాడలేని సభ్యులకు సమస్యలపైన మాట్లాడేందుకు మనం అవకాశం కల్పిస్తున్నాము. It is very unfortunate.

(INTERUPTIONS FROM THE HON'BLE MEMBER SRI. E. DAYAKAR RAO, TDP)

MR. DEPUTY SPEAKER: Time and again you cannot do like this. This kind of behaviour is not proper. Please sit down.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావుః సార్, మేమేమీ తప్పు చేయలేదు. మా ఆవేదన బాబ్లీ మీద చర్చ జరగడం లేదు. జీరో అవర్ తప్ప మమ్మల్ని తృప్తి పరచరా? (మైకు లేకుండా)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః అవునండీ. ప్రధానమైనటువంటి చర్చ అది. దాని గురించి మాట్లాడండని 5 రోజుల నుంచి ప్రతిరోజూ చెబుతూనే వున్నాను కదండీ. ఇచ్చిన సమయాన్ని మీరు ఉపయోగించుకోకుండా జీరో అవర్‌లో ఇతర సభ్యులు మాట్లాడుతుంటే దానికి మీరు అడ్డుపడితే ఎట్లా? అది భావ్యమా చెప్పండి. ఇతర సభ్యులు మాట్లాడుతుంటే మీరు అడ్డుపడటం భావ్యమా? What is this? You cannot behave like this. Time and again you can not like this. Other members are also in the House. Your behaviour is not proper. This kind of behaviour is not advisable. It is very unfortunate.

(అంతరాయం కొనసాగింపు)

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు ః సార్, బాబ్లీని కావాలనే చర్చకు రానివ్వకుండా కుట్రపన్నుతున్నారు. ఆల్మట్టి పై చర్చకు రానివ్వకుండా కుట్ర పన్నుతున్నారు. (మైకు లేకుండా)

(అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః ప్లీజ్ సిట్ డౌన్. దయచేసి కూర్చోండి.

(అంతరాయం కొనసాగింపు)

MR.DEPUTY SPEAKER: Mumtaz Saab, Please be seated for a minute.

(INTERUPTIONS CONTINUED)

See, Dayakar Rao Garu.. Most important సబ్జెక్ట్ అని ఫస్ట్ టేకప్ చేసిందే ఆ అంశం. ఆ అంశంపైన చర్చించుకోవాలని మనం బిఏసీలోనే నిర్ణయించుకున్నాం. 5 రోజుల నుంచి సభా సమయాన్ని దాని కోసమే కేటాయించుకోవాల్సిన అవసరముండింది.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు : చర్చకు ఎక్కడొచ్చింది సార్? (మైకు లేకుండా)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఈ విధంగా అయితే ఎట్లా? సభా సమయాన్ని సరిగ్గా ఉపయోగించుకోకుండా ఛైర్ పైన మీరిట్లా ఆరోపణలు చేయడమనేది తప్పు. That is not correct. Dharmana Prasada Rao Garu...

(INTERUPTIONS CONTINUED)

SRI DANAM NAGENDER: Sir, only 2 minutes.

MR DEPUTY SPEAKER: Let the House come to order Mr. Nagender Garu.

(INTERUPTIONS CONTINUED)

MR DEPUTY SPEAKER: Let the House come to order. Mumtaz sab, you please be seated.

SRI MUMTAZ AHMED KHAN: Sir, permit me for 2 minutes.

MR DEPUTY SPEAKER: You please be seated. I will definitely give you an opportunity. Let the House come into order.

శ్రీ దానం నాగేందర్ : స్పీకర్ సార్, ఈ హౌస్‌లో బిజినెస్ ఏం నడవాలనేది స్పీకర్ గారికి సంబంధించిన అంశం. అయితే, జీరో అవర్‌లో సభ్యుల యొక్క హక్కుల గురించి.. పొద్దున కూడా క్వశ్చన్ అవర్‌లో చాలామంది సభ్యులు ఆవేదనపడ్డారు. మా క్వశ్చన్స్ అన్నీ కూడా పోతున్నాయని అన్నారు. ఒక ఇంపార్టెంటు సబ్జెక్టు మీద ఉత్తమ కుమార్ రెడ్డి గారు మాట్లాడదామని అనుకున్నప్పుడు, he didn't get the opportunity. ఎందుకంటే, ఆ సమయం అయిపోయింది కాబట్టి, సింగిల్ సప్లిమెంటరీ వచ్చింది. ఇప్పుడు జీరో అవర్‌లో ఒక సభ్యుడు మాట్లాడుతున్నప్పుడు, ఇంకొక సభ్యుడికి దాన్ని అడ్డుకునేటటువంటి రైట్ లేదు.

MR DEPUTY SPEAKER: Yes...

SRI DANAM NAGENDER: Sir, Let me complete. But, this is not the first time for him. I am very sorry to say that, గౌరవ సభ్యుడు ఎప్పుడూ ఛైర్‌ని కించపరిచే విధంగా మాట్లాడుతున్నాడు. Unless and until…ఛైర్‌కి ఆయన అపాలజీ చెప్పేవరకు మీరు ఆయనకు అవకాశమివ్వొద్దు. ఎందుకంటే, this is not the first time. It has been a regular practice with him. Every time he is aiming at the Chair. ఛైర్‌ని ఎప్పుడైతే ఎయిమ్ చేస్తుంటారో, he has no right to

question the Chair Sir. ఈ హౌస్‌ని ఎలా నడిపించాలనేది ఛైర్ యొక్క రైట్ సార్ అది. How can he question the Chair Sir? This is not the first time. First, let him apologize to the Chair.

MR. DEPUTY SPEAKER: Ok., we will leave it there. Mumtaz Ahmed Saab.

MR. MUMTAZ AHMED KHAN: Janaab Deputy Speaker Sir...

శ్రీ ఇ. దయాకర్ రావుః స్పీకర్ సార్.. మేము మిమ్మల్ని కించపరచాలనే ఉద్దేశం కాదు సార్. (మైకు లేకుండా )

MR.DEPUTY SPEAKER: I appreciate your feelings on that.

మ.1.20

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు : నేను మిమ్మల్ని కించపరచాలని కాదు సార్.. ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వండి.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావుగారు తమ స్థానంలో నిలబడి తనకు అవకాశమివ్వాల్సిందిగా గౌరవ డెప్యూటీ స్పీకర్‌గారిని అభ్యర్థించసాగారు)

## జీరో అవర్ (కొనసాగింపు)

جناب ممتاز احمد خاں (Sri Mumtaz Ahmed Khan, Yakutpura Constituency) : جناب ڈپٹی اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ 12.08.2010 سے رمضان المبارک شروع ہو رہا ہے، جو مسلمانوں کا سب سے زیادہ مقدس مہینہ ہے۔ رمضان کے تعلق سے میں یہ کہنا چاہتا ہوں کہ رمضان شروع ہونے سے آٹھ دن پہلے، جو کام منظور کئے جاتے ہیں، رمضان ختم ہونے تک بھی وہ کام مکمل نہیں ہوتے۔ میں آپ کے ذریعہ یہ کہنا چاہتا ہوں کہ آپ ابھی سے رمضان کی میٹنگ منعقد کریں۔ اس سال رمضان بارش کے موسم میں آرہا ہے۔ آج اگر تھوڑی سی بارش ہوتی ہے اور تھوڑی سے ہوائیں چلتی ہیں، تو برقی کی ساری سربراہی منقطع ہو جاتی ہے۔ آج ایک دن آڑ پانی سپلائی کرنے کے باوجود بھی شہر کے بہت سارے علاقوں کے اندر، خصوصاً میلی اسمبلی حلقہ میں پانی کی قلت ہے۔ میں چاہتا ہوں کہ پانی کی سربراہی کے اس نظام کو مستحکم کیا جائے۔ مکہ مسجد اور شاہی مسجد، باغ عامہ، شہر حیدرآباد کی دو بڑی مساجد ہیں۔ مکہ مسجد میں پچھلے سال جو کام منظور کئے گئے تھے، وہ آج تک بھی مکمل نہیں کئے گئے۔ ہم پچھلے چار سال سے مکہ مسجد کے ہاؤز پر فلٹر پلانٹ اور پانی کے اسٹوریج سمپ کے لئے کہہ رہے ہیں لیکن آج تک بھی حکومت نے وہ کام مکمل نہیں کئے ہیں۔ عیدگاہ میر عالم کی سڑک جو محکمہ آر اینڈ بی کی نیشنل ہائی وے نمبر سات ہے، وہ مکمل تباہ ہو گئی ہے۔ چار سال سے نمائندگی کے بعد بھی اس سڑک کا کام نہیں کیا جا رہا ہے۔ میرا آپ سے یہی مطالبہ ہے کہ حکومت رمضان المبارک کی آمد کے پیش نظر ان کاموں کے لئے اسپیشل گرانٹ فراہم کرے کیونکہ وقف بورڈ کے پاس کوئی فنڈس نہیں ہیں۔

جناب دانم ناگیندر (Sri Danam Nagender): صاحب! جس طریقہ سے دیگر تہواروں سے قبل حکومت ریویو میٹنگس منعقد کرتی ہے، اسی طرح رمضان کو بھی مدنظر رکھتے ہوئے، جس طرح سے کافی انتظامات ماضی میں کئے گئے تھے، انشا اللہ رمضان شروع ہونے سے پہلے تمام ضروری کام انجام دئے جائیں گے، اور رمضان میں لوگوں کو کسی طرح کی دشواری نہ ہو، ہر طریقہ کا انتظام کیا جائے گا۔

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : స్పీకర్ గారూ..

(INTERRUPTIONS)

## అర్జీల సమర్పణ

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, దేవాదాయ శాఖకు సంబంధించిన, 33/2007 చట్టంలో సవరించిన సెక్షన్ 65(ఎ) అమలు గురించి, అదేవిధంగా, కర్నూలు జిల్లాలో ఉన్న కేశవ దేవాలయానికి సంబంధించిన అవకతవకల గురించి, అలాగే కాణిపాకం దేవాలయానికి సంబంధించిన ఉభయదారులకు సంబంధించిన సమస్య గురించి, అలాగే బుడగజంగం కులానికి సంబంధించిన విద్యార్థులకు స్కాలర్‌షిప్పులను నిరాకరించే విషయం గురించి, అలాగే గత సంవత్సరం వరద బాధిత ప్రాంతాలలో వరద బాధితుల యెడల వివక్షత విషయంలో పిటీషన్ సమర్పిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ జి.కిషన్ రెడ్డిగారు గౌరవ డెప్యూటీ స్పీకర్‌గారికి పిటీషన్‌ను సమర్పించారు.)

శ్రీమతి జయసుధా కపూర్ (సికింద్రాబాద్): అధ్యక్షా, సికింద్రాబాద్ నియోజక వర్గంలో మెట్టుగూడ ఎక్స్ రోడ్ నుండి సెయింట్ జాన్స్ జంక్షన్ వరకు గల మెయిన్ రోడ్డు పరిస్థితి చాలా దారుణంగా ఉంది. రోజుకి దాదాపు లక్ష మంది ఈ రోడ్డు మీద ప్రయాణం చేస్తున్నారు. పీక్ అవర్స్‌లో 15 నుండి 20 మంది ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ కంట్రోల్ చేయాల్సి వస్తోంది. అయినా ఆరు నెలల్లో 10 మేజర్ యాక్సిడెంట్లు, 15 మైనర్ యాక్సిడెంట్లు, 4 మరణాలు సంభవించాయి. ఈ మధ్య తేదీ. 21.06.2010 నాడు ఆలుఘడ్ బావి దగ్గర రోడ్డు డ్యామేజ్ అవడంవల్ల ఉదయం 9.30 నుండి సాయంత్రం 4.30 వరకు ట్రాఫిక్ జామైపోయింది. ఇందులో విశేషం ఏమిటంటే, ఈ ట్రాఫిక్‌లో గౌరవ ముఖ్యమంత్రిగారి కాన్వాయ్ కూడా కొంచెం సేపు ఇరుక్కుపోయింది. కాబట్టి, దీనికంతటికీ కారణం రైల్వే డిపార్ట్‌మెంటు వారు ల్యాండ్ యూసేజ్ పర్మిషన్ ఇవ్వకపోవడం. అయితే కోర్టు త్రీమెన్ కమిటీని అపాయింట్ చేయడం జరిగింది. కమిటీ డెసిషన్ తీసుకునే వరకు రోడ్ వైడెనింగ్ అండ్ రోడ్ రీకన్‌స్ట్రక్షన్ వర్క్స్ ఆపడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి, on Humanitarian Grounds, I request our Hon'ble Chief Minister స్వయంగా రైల్వే హయ్యర్ అఫీషియల్స్‌తో మరియు జీహెచ్‌ఎంసీ, కమీషనర్‌తో మాట్లాడి ఒప్పించి తగు చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను.

(ఈ సందర్భంలో సభ్యురాలు శ్రీమతి జయసుధా కపూర్ గారు తమ పిటీషన్‌ను గౌరవ డెప్యూటీ స్పీకర్‌గారికి సమర్పించారు.)

(ఈ సందర్భంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మరియు శ్రీ జూలకంటి రంగారెడ్డి గారు తమకు అవకాశమివ్వాల్సిందిగా గౌరవ డెప్యూటీ స్పీకర్‌గారిని అభ్యర్థించసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : చంద్రబాబు నాయుడు గారూ... ఒక్క నిమిషం కూర్చోండి. There are only two more people. They will give their petitions. We will finish the petitions including one TDP Member.

(అంతరాయం)

శ్రీ సీహెచ్ రామకోటయ్య(నూజివీడు): అధ్యక్షా, కృష్ణా జిల్లా ఆగిరిపల్లి మండలం నర్సింగపాలెం మత్స్యకారుల సహకార సంఘం ఎన్నికలు, 2000 సంవత్సరంలో జరపకపోవడం గురించి, అలాగే పోతిరెడ్డిపాలెం గ్రామంలో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న బ్రిడ్జ్ నిర్మాణం గురించి, అలాగే ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఉద్యోగుల సమస్యల పరిష్కారం గురించి ప్రస్తావిస్తూ స్పీకర్‌గారికి అడ్రస్ చేస్తూ ఈ పిటీషన్‌ని సమర్పిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ సీహెచ్ రామకోటయ్య గారు, గౌరవ డెప్యూటీ స్పీకర్‌గారికి తమ పిటీషన్‌ను సమర్పించారు.)

## జీరో అవర్ (కొనసాగింపు)

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, మున్సిపాలిటీలలో, కార్పోరేషన్లలో పారిశుద్యానికి సంబంధించిన పనులు చేసే కార్మికులు, వాటర్ వర్క్స్‌లో పని చేసే కార్మికులు, ఎలక్ట్రిసిటీలో పని చేసే వాళ్లు మొత్తం కలిపి సుమారు 60 వేల మంది కార్మికులున్నారు. వీళ్లకు కనీస వేతనాలు అమలు కావడం లేదు. జీఓ నెం.1289 ని సవరించి వారికి కనీస వేతనాలు అమలయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. ఈ మధ్యనే 2009లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పీఆర్‌సీ ప్రకారం నాలుగవ తరగతి ఉద్యోగులకు రూ.6,700 ఇవ్వాలని ఏదైతే నిర్ణయం తీసుకున్నారో, ఆ నాలుగవ తరగతి ఉద్యోగులకు ఏ విధంగానైతే ఇస్తున్నారో, అదే పద్ధతిలో ఈ పారిశుధ్య కార్మికులకు కూడా ఇవ్వాలి. ఎందుకంటే, వీళ్లు పగలనకా, రాత్రనక సాయంత్రం 7.00 గంటల నుండి ఉదయం 7.00 గంటల వరకు కూడా పని చేయడం జరుగుతోంది. వీళ్లకు కనీస సౌకర్యాలు లేవు. మినిమం వేజస్ అమలు కావడం లేదు. చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. అనేక ఇబ్బందులు పడుతూ పని చేస్తున్నారు. వాళ్లకు ఆరోగ్య భద్రత లేదు. కాబట్టి, ఈ మున్సిపల్ కార్మికుల యొక్క సమస్య పైన, వారి వేతనాల పైన, వారి న్యాయమైన డిమాండ్స్ పైన తగు నిర్ణయం తీసుకొని వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ దానం నాగేందర్ : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా సమాచారాన్ని పంపిస్తాం.

శ్రీ పయ్యావుల కేశవ్ : ఆరు సంవత్సరాల నుంచి నోట్ చేసుకుంటున్నారు గాని రిప్లై లేదు సార్. డిగ్నిటీ అఫ్ ద హౌస్ సార్..

SRI MOHD. VIRASAT RASOOL KHAN: Deputy Speaker Sir, there is acute shortage of water in Nampally area. All the schools have been closed. Since 15 days there was no water in Nampally. Moreover, the surgeries in Nilofer Hospital, Nampally Hospital and Sarojinidevi Hospital have been postponed due to acute shortage of water. I request the Hon'ble Chief Minister through you, to intervene and direct the Managing Director of Metro Water Works to release water.

جناب محمد وراثت رسول خاں (Sri Mohd.Virasat Rasool Khan, Nampally Constituency): ڈپٹی اسپیکر صاحب! آپ ہنس رہے ہیں، اس میں ہنسنے کا معاملہ نہیں ہے، یہاں میں رو رہا ہوں۔ صاحب، وہاں پانی کی بہت تکلیف ہے۔ لوگ مجھے گالیاں دے رہے ہیں۔ صاحب! آپ مہربانی کر کے واٹر ورکس کے ایم۔ڈی۔ صاحب کو احکامات جاری کیجئے کہ وہ پانی کی مناسب سربراہی کریں۔

మ.1.30

MR.DY.SPEAKER: We will take it up immediately. I am assuring you.

## సభాకార్యక్రమము

## కృష్ణా, గోదావరి నదులపై ఇతర రాష్ట్రాలు చేపట్టిన అక్రమ ప్రాజెక్టుల నిర్మాణంపై లఘుచర్చ గురించి (కొనసాగింపు)

SRI NARA CHANDRABABU NAIDU: As per Kaul & Shakdar, the convention is, if the Leader of Opposition feels that the Government is trying to slide over an important issue and shun Parliamentary criticism, he can rightfully demand a Debate on that issue. ఇదే హౌస్‌లో నేను బిఏసికి వచ్చినప్పుడు బాబ్లీపైన, ఆల్మట్టిపైన ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్ జరుగుతున్నాయి కనుక వాటి గురించి చర్చను టేకప్ చేయాలని చెప్పడమే కాకుండా ప్రతి రోజు సంబంధిత ఇష్యూ మీద డిబేట్ చేయాలని కోరాము.

ఈరోజు కూడా ఫ్లోర్ లీడర్లందరితో జరిపిన మీటింగ్‌లో మా వాళ్లు అదే విషయం చెప్పడం, మళ్లీ రికార్డులలోకి వెళ్లాలని మరలా నేనిక్కడికి వచ్చి స్పీకర్ గారి ముందు వర్కింగ్ లంచ్ అరేంజ్ చేయండి, లేకపోతే మేమే అరేంజ్ చేసుకుంటాము, అసెంబ్లీలో రెండు ఇష్యూల మీద చర్చిస్తామని అనౌన్స్ చేయమని చెబితే ఈరోజు సమావేశాలకు చివరి రోజు అయినట్లుగా మీరు ఎప్పుడూ లేని విధంగా ఒకే పార్టీకి చెందిన వారికి నలుగురైదురికి జీరో అవర్లో మాట్లాడటానికి అవకాశమివ్వడం, అది కూడా మా పార్టీ మెంబర్లకే అవకాశమిచ్చి మమ్మల్ని ఎంబ్రాస్ చేయాలని ప్రయత్నం చేయడం ఛైర్‌కు మంచిది కాదు. ఎందుకంటే మేం ఒంటి గంటకు మీకు సంబంధిత విషయం గురించి చెప్పాము కానీ మీరేమో అయిదు నిమిషాలని చెప్పి రెండు గంటల వరకు చేస్తున్నారు. ఈ విధంగా చేయడం సభా సంప్రదాయమా అధ్యక్షా? మేం కూడా అపోజిషన్ లీడర్‌గా ఉన్నప్పుడు అన్ని పక్షాలతోబాటు మమ్మల్ని కూడా కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుంటే సభ సజావుగా నడుస్తుంది తప్ప ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని మీరు సభను నడపాలనుకోవడం కరెక్ట్ కాదు. అందువల్ల, the best Parliamentary Democracy లో మనందరం కూడా ఆలోచించాలి. Best practices, conventions, సాంప్రదాయాలున్నాయి. మీరు ఈరోజు ఆ ఛైర్‌లో కూర్చోవచ్చు గాని ఎంతో మంది ఆ ఛైర్‌లో కూర్చుని ఆ ఛైర్ సంప్రదాయాన్ని, గౌరవాన్ని కాపాడారు. మేం మిమ్మల్ని కోరేదేమిటంటే ముఖ్యమంత్రిగారు సభలో లేనప్పుడు సంబంధిత ఇష్యూపైన డిస్కస్ చేస్తే non-serious అవుతుంది గనుక ముఖ్యమంత్రిగారు రావాలని ఒకరోజు పోస్ట్‌పోన్ చేశాం. ఈరోజు ముఖ్యమంత్రిగారు మరలా ఢిల్లీకి వెళుతున్నారు. ముఖ్యమంత్రిగారు, స్పీకర్ గారు మా ఆవేదనను అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్ర ప్రయోజనాల కోసం మేం ఏం చెప్పినా మీరు ఏదో ఒక రకంగా తప్పించుకోవాలనో, లేదంటే ఏదో ఒకటి చేయాలని ఆలోచిస్తారు తప్ప ఇంకొకటి కాదు. అందుకనే, మా రైట్‌ను కూడా మీరు గౌరవించాలి.

MR.DY SPEAKER: We should take confidence of all the Members, not alone a Single Party.

శ్రీ నారా చంద్రబాబునాయుడుః మీరు ముందు మేం చెప్పేది వినండి.

MR.DY.SPEAKER: What is written in Kaul & Shakdar is about the Parliamentary Practices and traditions. We have to adhere to them. I hope, you as the Leader of Opposition, have to take the confidence of all the Members. You have to allow other Members also to speak.

శ్రీ నారా చంద్రబాబునాయుడుః మీరు సభను ఒక పద్ధతి ప్రకారం నడుపుకోవాల్సిన అవసరమున్నది. ప్రాధాన్యత పాటించకుండా ముఖ్యమైన అంశాలను డైల్యూట్ చేయడం కరెక్ట్ కాదు. ఇప్పుడు డైల్యూట్ చేసే ప్రయత్నమే జరుగుతోంది. ఇది ఎవరికీ హుందాగా ఉండదు. అందుకనే మీ ద్వారా మళ్లీ డిమాండ్ చేసేదేమిటంటే వెంటనే బాబ్లీ, ఆల్మట్టి అంశాలను చర్చకు తీసుకొని అది పూర్తి చేసి తర్వాత బయ్యారం మైన్స్

గురించి చర్చించి రెండు అంశాలను పూర్తి చేయమని మరొక్కసారి మిమ్మల్ని డిమాండ్ చేస్తున్నాను. మొదట మీ ప్రయత్నాలు చూస్తుంటే ఎట్టి పరిస్థితులలో బాబ్లీ, ఆల్మట్టి అంశాలు సభలో చర్చకు రాకుండా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి ముందుగా బాబ్లీ,ఆల్మట్టి ఇష్యూలను చర్చకు తీసుకుని తర్వాత బయ్యారం మైన్స్‌ను తీసుకోమని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను, ఆ విధంగా చేస్తారని నేను ఆశిస్తున్నాను.

**(INTERRUPTIONS)**

MR.DY.SPEAKER: You have to co-operate with the Chair. We have to go onto discussion.

**(INTERRUPTIONS)**

The House is adjourned for ten minutes.

(The House then adjourned at 01.37 PM)

మ.1.40

(విరామానంతరం సభ మద్యాహ్నం గం.1.55 ని.లకు తిరిగి సమావేశమైంది. మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో వున్నారు).

## ప్రత్యేక ప్రస్తావనలు

MR.SPEAKER: Two minutes please. Yes, Mutyam Reddy garu,

శ్రీ చెరుకు ముత్యం రెడ్డి: అధ్యక్షా, మీకు నేను మొదటగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను ఎందుకంటే నేను రైతు బిడ్డను కాబట్టి కనీసం రైతుల సమస్యలను సభలో ప్రస్తావించడానికి మీరు రెండు నిమిషాల టైమ్‌ను కేటాయించినందుకు ప్రత్యేక ధన్యవాదాలను మీకు తెలియజేస్తున్నాను. మీ మీద మాకు ప్రత్యేకంగా అభిమానం వుంది. ఒకసారైనా సభలో రైతుల సమస్యలను ప్రస్తావించేందుకు సమయం కేటాయించకపోయినట్లైతే మేము ఏమి చేయలేనటువంటి పరిస్థితి మాది సార్.

మా యొక్క విన్నపమేమిటంటే, సచివాలయంల్లో గానీ, ఎర్రమంజిల్ వద్ద గానీ, లేదా రైల్ నిలయంలో గానీ గవర్నమెంటుకు ఒక మంచి పేరు తేవాలనే ఉద్దేశంతో మరియు నిత్యావసర వస్తువుల ధరలను దించాలనే ఉద్దేశంతో ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ వేయకుండా పండించిన కూరగాయలను సరసమైన ధరలకు ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రిగారి చేతుల మీదుగా ప్రారంభించాలనే సంకల్పంతో ముందుకు వస్తే, ఒక గంట పది నిమిషాలకు ప్రారంభించడానికి రావడం జరుగుతుందని మాకు టైమ్ ఇచ్చి............

మిస్టర్ స్పీకర్: దయచేసి సబ్జక్టులోకి వెళ్లిపోండి ప్లీజ్.

శ్రీ చెరుకు ముత్యం రెడ్డి: సార్ ఒక నిమిషం మా మాట వినండి. మేమేమి అనడం లేదు. తమరు దయతో కనీసం కొన్ని మంచి విషయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖా మంత్రిగారిని మీద్వారా కోరుతున్నదేమిటంటే, నాకు అనుభవం వున్నంతవరకు రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలంటే ముందుగా అనంతపురం మరియు మహబూబ్‌నగర్ జిల్లాలే కనబడేవి. మీరు కూడా బాగా ఆలోచించాలి. కానీ ఈరోజున బాగా వెనుకబడిన జిల్లా అంటే మెదక్ జిల్లానే. మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరుఫున మొత్తం పది స్థానాలకు గాను ఎనిమిదింటిలో ఎన్నికల్లో విజయం సాధించి అధికార పార్టీ తరుఫున సభలో వున్నాం. జిల్లాకు సంబంధించి ఒకటే మేము మంత్రిగారిని కోరుతున్నాం. ఏమిటంటే, జిల్లాలో కనీసం త్రాగడానికి మంచినీళ్లు కూడా లేవు. ప్రభుత్వ స్కీములు ఏవి జిల్లాకు రావడం లేదు. అట్లాగే ఇరిగేషన్ ప్రాజెక్టులు లేవు. త్రాగడానికి మంచినీళ్లు లేవని మంత్రిగారికి మొరపెట్టుకున్నప్పుడు డ్రిప్ ఇరిగేషన్‌కు అవకాశం కల్పించాలని కూడా మొర పెట్టుకున్నప్పుడు, వారు మా మొర ఆలకించడం లేదు. కనీసం ఈ డ్రిప్ ఇరిగేషన్ స్కీమ్‌లోనైనా మెదక్ జిల్లాను ఇంక్లూడ్ చేయమని అడుగుతున్నాం. కనీసం ఈ డ్రిప్ ఇరిగేషన్ స్కీమ్‌ను జిల్లాలో అమలుచేస్తే, గత ఇరవై సంవత్సరాలుగా జిల్లాలో కూరగాయలు పండించే రైతులకు ప్రయోజనం చేకూరుతుంది. విషయమేమిటంటే, నిన్న మొన్న చింతపండు ధర కిలో ముప్పై రూపాయలుంటే, ఆలుగడ్డ కిలో ఐదు, పది రూపాయలుంటే, ఇవాళ వాటి ధరలు డెబ్బై రూపాయలకు వెళ్లాయి. కాబట్టి ప్రభుత్వం జిల్లాలో కోల్డ్ స్టోరేజ్‌లను నిర్మించే ఏర్పాటు చేయాలి. మరియు వాటిని లీజ్‌లకు ఇవ్వాలి. ఆ విషయంలో జిల్లా కలెక్టరుగారికి ఉత్తర్వులు ఇవ్వవలసిన అవసరం లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారి చేతులమీదుగా ప్రారంభించిన మరియు క్రొత్తగా ప్రారంభించబడే ప్రభుత్వ స్కీముల్లో మా జిల్లాను కూడా ఇంక్లూడ్ చేయమని మిమ్మల్ని కోరుతున్నాను. ఆ స్కీముల్లో మెదక్ జిల్లాను ఇంక్లూడ్ చేస్తామనే ఒక మాటను మంత్రిగారితో సభలో వినిపిస్తే, రెండు చేతులెత్తి మిమ్మల్ని జోడిస్తాను. ఇంతకు తప్ప మాకు వేరే ప్రశ్నే లేదు. మేము అడిగింది ఇది ఒక్కటే. మెదక్ జిల్లాను స్కీమ్‌లో ఇంక్లూడ్ చేయమని గౌరవ మంత్రిగారిని మీద్వారా కోరుతూ శెలవు తీసుకుంటున్నాను. థ్యాంక్సు సార్.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: ముత్యం రెడ్డిగారు ఆర్గానిక్ ఫార్మింగ్‌తో కూరగాయలను మెదక్ జిల్లాలో పండించి సచివాలయం వద్ద విక్రయించే ప్రక్రియ బాగా చేస్తున్నారు. ఈరోజు ఉదయం కూడా నాతో ఒకసారి వచ్చి చూడండని వారు కోరారు. గతంలో కూడా పిలిచారు. అసెంబ్లీ సమావేశం అయిన తరువాత తప్పకుండా వారితో వెళ్లేందుకు నేను సిద్ధంగా వున్నాను. అలాగే నర్సింహారెడ్డిగారిని కూడా అక్కడకు రమ్మని లాస్ట్ టైమ్ పిలిచాను. అక్కడకు నేను వెళ్లి, మెదక్ జిల్లా కలెక్టరు గారిని మరియు ఇతర అధికారులను కూడా పిలిపించి, తప్పకుండా ఈ కార్యక్రమాన్ని అక్కడ చేపట్టడం జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Inclusion of Medak District.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అవును ఇంక్లూజన్ ఆఫ్ మెదక్ డిస్ట్రిక్. అక్కడకు వెళ్లి పరిశీలించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ : శైలజానాథ్‌గారు, ఒక నిమిషం మాట్లాడండి.

డా.సాకె శైలజానాథ్(శింగనమల): అధ్యక్షా, నేను ఈ విషయమై ఎనిమిదవ తారీఖు నుంచి ఎదురుచూస్తున్నాను. అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో డి.ఎస్.సి.2008 లిస్టులో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. ముఖ్యంగా అక్కడ ఎస్సీ, బి.సి. అభ్యర్థులకు చాలా అన్యాయం జరుగుతుంది. అక్కడ ఏమిటంటే, కటాఫ్ మార్కులు ఓ.సి. మహిళా అభ్యర్థికి 66.50, జనరల్ క్యాటగిరిలోని అభ్యర్థికి 69.00 వచ్చినప్పటికి కూడా, అంతకంటే ఎక్కువ మార్కులొచ్చిన బి.సి.లు, ఎస్సీలకు ఓ.సి. క్యాటగిరిలో ఖచ్చితంగా ఇవ్వాలనేది రూల్ వుంది. ఆ రూల్‌ను, ఆ చట్టాన్ని, ఆ రాజ్యాంగ రక్షణను కూడా ప్రక్కకు త్రోసి ఎన్ని మార్కులొచ్చినా సరే, ఎస్సీలు, బి.సి.లకు వాళ్ల క్యాటగిరి క్రింద మాత్రమే ఉద్యోగాలిస్తూ, జనరల్ క్యాటగిరిలో చూపించకపోవడం వల్ల దాదాపు యాభై, అరవై మందికి జిల్లాలో అన్యాయం జరుగుతోంది. కాబట్టి ఇది మచ్చుకకు ఉదాహరణగా నెల్లూరు జిల్లాలో వచ్చివుండొచ్చు గానీ, ఒకసారి గౌరవ ప్రభుత్వాన్ని మీద్వారా నేను కోరుతున్నదేమిటంటే, దయచేసి ఈ విషయాన్ని పరిశీలించి అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతున్నాను. అట్లాగే దళితుల ప్రయోజనాలను, రాజ్యాంగాన్ని కూడా కాపాడమని ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను.

MR.SPEAKER: Yes, we will take up short discussion.

(INTERRUPTIONS FROM MEMBERS, TDP)

We will take it up tomorrow. Leave it here. Yes, short discussion on Illegal Projects on Krishna and Godavari Rivers in other States adversely affecting the interests of our State. Yes, Jayaprakash Narayan Garu,

(అంతరాయం)

(పురపాలకశాఖకు సంబంధించిన బిల్లును ఇంట్రడ్యూస్ చేయండంటూ ట్రెజరీబెంచ్ వైపు సభ్యులు కోరారు).

(తెలుగుదేశంపార్టీ సభ్యులు సర్వశ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు, మోత్కుపల్లి నర్సింహులు, దేవినేని ఉమామహేశ్వరరావు, దూళిపాళ్ల నరేంద్రకుమార్, ఎల్.రమణ తదితరులు వారి స్థానాల్లో నిల్చొని బాబ్లీ ప్రాజెక్టుపై చర్చను చేపట్టాలని కోరారు).

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీరు లోపల ఒకటి మాట్లాడతారు, ఇక్కడ ఒక విధంగా మాట్లాడితే ఎట్లండి. The Opposition party requested for discussion on Babli. That's why we are taking it up for discussion. See, you have to have a clarity of thought so that we can decide what business to be taken up. జయప్రకాష్‌నారాయణ్ గారు మాట్లాడండి.

డా.ఎన్.జయప్రకాష్ నారాయణ్: అధ్యక్షా, అత్యంత కీలకమైనటువంటి అంతర్‌రాష్ట్ర జల వివాదాల విషయంలో...........

MR.SPEAKER: One minute Jayaprakash Narayan Garu. We will take up the introduction of the Bill.

## ప్రభుత్వ బిల్లు

## 2010, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (రెండవ సవరణ) బిల్లు (ప్రవేశపెట్టబడినది)

DEPUTIZING THE MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT, MINISTER FOR REVENUE (SRI DHARMANA PRASADA RAO): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2010."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2010."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

మ.2.00

## లఘుచర్చ (కొనసాగింపు)

## రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఇతర రాష్ట్రాలలో కృష్ణా, గోదావరి నదులపై జరుగుతున్న అక్రమనీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణంపై లఘుచర్చ (కొనసాగింపు)

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్ః అధ్యక్షా, కీలకమైనటువంటి ఈ చర్చలో ఈ సభలో వెలుతురు కంటే వేడి ఎక్కువగా కనిపిస్తున్నది. అందుచేత నేను మొట్టమొదట మనవి చేసేదేమిటంటే ఈ శాసన సభ రాష్ట్రం మొతానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ అంశంలో రాష్ట్రమంతా ముక్తకంఠముతో ఒకే బాట నడుస్తున్నది. ఈ సంకేతం ఈ రాష్ట్రానికి ఈ దేశం మొత్తానికి అందించాల్సి ఉన్నది. నేను మొట్టమొదట చెప్పవల్సింది గౌరవనీయులు పూజ్యులు జలగం వెంగళరావు గారి విజ్ఞతను మనం ఇప్పుడు గుర్తు తెచ్చుకోవాలి. 35 ఏళ్ల క్రితం ఆయన ఆనాటి కర్ణాటక ముఖ్యమంత్రి దేవరాజు జోషి గారిని-మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా తొలుత ఉన్నారు-1973వ సంవత్సరం దాక ఉన్నటువంటి వారు వసంత నాయక్ గారు, ఆ తర్వాత ఉన్నది ఎస్.వి. చౌహాన్ గారు వారందర్ని కూడా కూర్చొబెట్టి రాష్ట్రాలకు అతీతంగా ఈ నీటిని వినియోగించుకుందామని చెప్పి సయోధ్య తీసుకొని వచ్చి ఒక ఒప్పందానికి దారితీశారు. ఈవేళ ఆ ఒప్పందం ప్రమాదములో పడుతున్నది. ఆంధ్రప్రదేశ్ దిగువన ఉంది కాబట్టి కృష్ణనది విషయంలో మనందరకు తెలుసు. ఒక ప్రక్కన ప్రమాదం మనకే ఉంటుంది. ప్రమోదం పై వాళ్లకు ఉంటుంది. వర్షం నీళ్లు తక్కువ అయినట్లైతే లాభం పై వాళ్లకు, నష్టం క్రింది వాళ్లకు ఉంటుంది. దానిని దృష్టిలో ఉంచుకోనే ఆనాటి ప్రభుత్వం గట్టిగా రెండు రాష్ట్రాలతో కూర్చొని నష్టం మాకు వస్తుంది, కాబట్టి నీళ్లు లేనప్పుడు దుర్భిక్షానికి గురైతున్నప్పుడు అదనంగా నీళ్లు వచ్చినట్లైతే మిగులు నీళ్లు మాకే రావాలని చెప్పి ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఇది చాలా హేతుబద్ధమైన ఒప్పందం. మీ ద్వారా సభ దృష్టికి క్లారిటీ కోసం తీసుకొని వస్తున్నాను. 75% dependability ప్రకారం అంటే నాలుగింట మూడు సంవత్సరాలు గ్యారంటీగా నీళ్లు వస్తాయని లెక్క వేసినట్లైతే కృష్ణ నది జలాలు 2,060 TMC ఉన్నట్లుగా తేల్చారు. దానిలో 200 TMC మనకు, 700 TMC కర్ణాటక రాష్ట్రానికి, 560 TMC మహారాష్ట్ర రాష్ట్రానికి ఏర్పాటు చేశారు. కాని, మనకు 70 TMC regenerated flows అని చెప్పి పొలాలకు పెట్టిన నీళ్లు మళ్లీ నదిలోకి పోతాయి అని డ్రైనేజీ రూపంలో అని చెప్పి మరి అదనంగా కేటాయించారు. దాంట్లో 11 TMC లు మనకు వస్తే, 34 టిఎంసి లు కర్ణాటక రాష్ట్రమునకు వచ్చింది. మిగిలినటువంటి 25 టిఎంసి లు మహారాష్ట్ర రాష్ట్రమునకు వెళ్లింది. ఈ 35 ఏళ్లల్లో మనము కొన్ని తప్పులు చేశాము. మిగులు జలాలు మనకు వచ్చే అవకాశం ఉన్నప్పుడు 2,390 టిఎంసి సగటు నీరు కృష్ణనదిలో ఉన్నప్పటికి 2,060 టిఎంసి నికరముగా 75% dependability గా తేల్చినప్పుడు మిగిలిన 330 టిఎంసి లు వెంటనే వినియోగించుకునే అవకాశం మనకు ఉండే, ఈ 35 ఏళ్ల జాప్యం వల్ల storage capacity ని మనం క్రియేట్ చేసుకోలేకపోయాము. దాని వల్ల ఈవేళ ఈ బాధపడవల్సి వస్తుంది. కేవలం 1,2 ప్రభుత్వాల కాలంలో తప్ప, ఒకరు, ఇద్దరూ ముఖ్యమంత్రులు తప్ప, 35 సంవత్సరాలలో ఈ రాష్ట్రంలో గతంలో చేసినటువంటి తప్పిదానికి ఈవేళ మూల్యం చెల్లించే పరిస్థితి ఉంది. భవిష్యత్తులోనైనా సరే ఎలాగైతే తెలుగు గంగలో SRBC లో storage capacity create చేశారో అదేరీతిన రాష్ట్రం నలుమూలల ఎక్కడ వీలు ఉంటే అక్కడ storage capacity create చేయకపోయినట్లైతే భవిష్యత్తు కూడా నష్టపోతాము. ఈవేళ అప్పర్ కృష్ణను మీరు చూసినట్లైతే 160 టిఎంసి బచావత్ ట్రిబ్యునల్ వారికి కేటాయించింది. నారాయణపూర్ గాని, ఆల్మట్టి గాని నారాయణపూర్‌లో 30 TMC live storage మినహాయించినట్లైతే మీకు ఆల్మట్టిలో కావల్సింది మిగిలినటువంటి live storage capacity మాత్రమే. అది లెక్క వేసినట్లైతే మీకు ఒకటిన్నర ఇరిగేషన్ వస్తుందని అనుకుంటే మీకు ఆల్మట్టిలో కెపాసిటీ కావల్సింది కేవలం 74 టిఎంసి. కాని, ఐఏఎస్ వాళ్లు చాలా లోతుగా పరిశీలన చేసి వచ్చే 50 సంవత్సరాల పాటు silt లెక్కవేసినట్లైతే ఇంకా కొంచెం ఎక్కువ స్టోరేజ్ కావల్సినటువంటి ఉద్దేశంతో 516.6 మీటర్లు ఉండవల్సినటువంటి లెవల్‌ను 519.6 మీటర్లు అంటే మూడు మీటర్లు పెంచారు. అయినా కూడా ఏ కారణమైన కానివ్వండి ట్రిబ్యునల్ దగ్గరకు పోయి అయ్యా 519.6 మీటర్లు కాదు, 520.2 మీటర్ల దగ్గరకు వాళ్లు వెళ్లారు. 60 సెంటీ మీటర్లు వాళ్లు పెంచారు అంటే మన వాదనను మనం నెగ్గించుకోలేకపోయాము. రీసర్వే చేయించలేకపోయాము. రాష్ట్ర

ప్రయోజనాలు కొంచెం ప్రమాదంలో ఉన్నాయి. ఈవేళ కర్ణాటక 524.256 మీటర్లు కావాలని మరొక 5 మీటర్లు కావాలని అంటుంది. అంటే 120 టిఎంసి ల నీళ్లు వాళ్లు నిల్వ చేసుకునే అవకాశాన్ని వారు కోరుతున్నారు. ఎందుకు అంటే భవిష్యత్తులో వాళ్లకు మిగులు జలాలు కావాలని వాదన చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు మాత్రమే కాదని వాళ్లు వాదన చేస్తున్నారు. దీని వల్ల కృష్ణానది వివాదానికి వచ్చినట్లైతే మూడు అంశాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. 1. కర్ణాటక వాదన 50% dependability ప్రకారం మీరు నీటిని లెక్కించండి. 75 శాతం కాదని, అంటే 2060 బదులు 2400, 2500 లో తీసుకొని వచ్చినట్లైతే ఆంధ్రప్రదేశ్‌కు నీళ్లు రావడం అసాధ్యం. కాబట్టి మొట్టమొదట మనం గట్టిగా నిలబడవల్సింది 75 % dependability మీద నిలబడాలని చెప్పాలని. 2. ఆల్మట్టి ఎత్తు పెంచేటటువంటి ప్రయత్నం. 3. అదనపు నీటిని ఏ రాష్ట్రం అయితే దుర్భిక్షంలో నష్టపోతుందో ఆ రాష్ట్రానికి అదనపు నీరు రాకుండా అన్ని రాష్ట్రాలకు కూడా వాటా కావాలని చెప్పినట్లైతే మనం చాలా ప్రమాదంలో పడతాము. ఒక ఇబ్బంది ఏమిటంటే మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు ఈవేళ రెండు ప్రభుత్వాలు కూడా కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వ్యతిరేకంగా ఆ ఉమ్మడి ప్రయోజనాలకు కోసం ప్రయత్నం చేస్తున్నట్లుగా అర్థం అవుతుంది. ఎందుకంటే, ఆల్మట్టి ఎత్తు పెంచడాన్ని ఈవేళ మహారాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించడం లేదు. గతంలో వ్యతిరేకించినా కూడా ఇప్పుడు వ్యతిరేకించడం లేదు. కాబట్టి, ఈవేళ ట్రిబ్యునల్‌లో వాదనలు పూర్తి అయిపోయినాయి. ఇది కేవలం కృష్ణానదికి సంబంధించినదే, గోదావరి నదికి సంబంధించినది కాదు. ఈవేళ మనం అదనంగా చేసేటటువంటిది ఏమీ లేదు. ఇంకా ట్రిబ్యునల్ తీర్పు ఇవ్వడమే ఖరారు. ఈ నేపథ్యములో మూడు ప్రమాదాల బారి నుంచి రాష్ట్రమును రక్షించుకోవాలని చెప్పి అంటే ఆలస్యం అయినా కూడా లోతుగా ఆలోచన చేయాలి. కృష్ణానదిని తీసుకున్నట్లైతే గత 112 సంవత్సరాలలో 30 సంవత్సరాల పాటు నీరు మనకు అనుకున్న దాని కంటే తక్కువ వచ్చింది.

శ్రీ దానం నాగేందర్: అధ్యక్షా, ఒక నిమిషం మాట్లాడానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: మంత్రి గారు మాట్లాడండి.

శ్రీ దానం నాగేందర్: అధ్యక్షా, వారు అప్పట్లో సెక్రటరీగా ఉన్నారు. నేను సబ్జెక్ deviate చేయడం కోసమో, ఇంకొక దాని కోసమో కాదు. ఆ రోజు 1994వ సంవత్సరంలో ఈ ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెరుగుతుందని ఈ ప్రభుత్వం అంటే ఈ చంద్రబాబు నాయుడు గారు అధికారంలో ఉంటే మీరు గాఢ నిద్రలో ఉన్నారని నిద్రలేపడానికి మేము ప్రయత్నం చేశాం. వారు ఆ పాపం ఎవరిదో చెప్పమని చెబుతున్నాము. ఈ పాపాన్ని మాకు అంటగట్ట వద్దు. ఆ పాపం చేసింది వాళ్లు.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

దానికి బాధ్యులు వాళ్లు. ఈ కాంగ్రెస్ పార్టీ కాదు సార్. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ముఖ్యమంత్రి గారు పలు సందర్భాలలో కేంద్రప్రభుత్వములో ఉన్నటువంటి కేంద్రమంత్రి పవన్ కుమార్ బన్సాల్ దృష్టికి గాని, ప్రధానమంత్రి గారి దృష్టికిగాని తీసుకొని వెళ్లడం జరిగింది. ఆ పాపం ఎవరిది?

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

MR. SPEAKER: Please resume your seats. I will give you opportunity. Let him finish. Again we are deviating. Let us finish it.

శ్రీ దానం నాగేందర్ః అధ్యక్షా,నేను ఏమైనా తప్పు మాట్లాడింటే రికార్డుల నుంచి తొలగించండి. I will definitely withdraw my words. కాని, మేము అనేది ఏమిటంటే ఆ రోజులలో we have gone all the way to Almatti Sir. ఆల్మట్టి మేము విజిట్ చేశాము. నారాయణపురం గాని ఆల్మట్టి డ్యామ్ ఎత్తుగాని పెరుగుతుంది. ఆనాడు కేంద్రములో ఉన్నటువంటి ఎన్‌డిఏ ప్రభుత్వం గాని, మీ ప్రభుత్వం గాని భాగస్వామ్యులుగా ఉన్నారుకాబట్టి, మీరు ఆపండీ, ఇది మీ బాధ్యత అని చెప్పడానికి ప్రయత్నం చేశాము. ఆ రోజు మీరు దృష్టి కేంద్రీకరించలేదు కాబట్టే ఈ రోజు ఇంత పెద్ద ఎత్తున ఆల్మట్టి, నారాయణపురం ద్వారా వచ్చేటటువంటి నీటిని తెలంగాణలో ఉండేటటువంటి ఎన్నో ప్రాంతాలకు త్రాగునీటికి, సాగునీటికి ఇబ్బంది కావడానికి పాపాత్ములు ఎవరో చెప్పమని చెబుతున్నాము సార్. We are not blaming.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

MR. SPEAKER: Yes, Thummala Nageshwara Rao garu….

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు(ఖమ్మం)ః అధ్యక్షా, నేను మొన్న కూడా చర్చల సందర్భంగా చెప్పాను.

MR. SPEAKER: About that remark if you want to talk you talk. Other things you leave it. Don't go into debate again.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావుః అధ్యక్షా, 1963వ సంవత్సరం నుంచి ఆల్మట్టి చరిత్ర ఉంది. కావాలంటే మీకు డేట్‌ల వారీగా పంపిస్తాను. ఇప్పుడు జయప్రకాశ్ నారాయణ్ గారు చెబుతున్నారు. ఆయన ఏ టైమ్‌లో ఏమి జరిగింది, ఏ డేట్‌లో ఏమి జరిగిందని చెబుతున్నారు. 1963వ సంవత్సరం నుంచి ఆల్మట్టి చరిత్ర మా దగ్గర ఉంది. అది నా దగ్గర కాదు సార్. కేంద్రప్రభుత్వం వద్ద మరియు ఇప్పుడు ఇరిగేషన్ డిపార్టుమెంట్ దగ్గర కూడా ఉంటుంది. ఆల్మట్టికి, బాబ్లీకి ఉన్న తేడా ఏమిటంటే ఆల్మట్టి కుదిర్చినటువంటి పెళ్లి అధ్యక్షా, కేవలం కట్నం దగ్గర తగాదా, హెచ్చా, తగ్గా అనేది, బాబ్లీ ఏమో ఇష్టం లేకుండా ★★ *

MR. SPEAKER: It will not go on record.

మ. 2.10

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, ఆల్మట్టి మీద మేం ఏం చేశామో మా నాయకుడు చెప్పారు. నేను చెప్పాను. చెప్పిన తర్వాత కూడా పదేపదే ఏ సంవత్సరంలో ఏమి జరిగిందో...... మేము ముఖ్యమంత్రులతో కమిటీ వేయించి సమావేశమై నిలుపుదల చేయించిన ప్రాజెక్టులను చేతగాని ప్రభుత్వం బాబ్లీని 5 సంవత్సరాలలో చేయలేని ప్రభుత్వం, ఈ రోజు యింకా పెద్ద మాట్లాడతారు. ★★ *ఎట్లాలేదు అధ్యక్షా? ★★

(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం )

MR. SPEAKER : "Siggu" will not go on record.

( అంతరాయం)

---

* Expunged as ordered by Chair.

* . Expunged as ordered by the Chair

డా. జయ ప్రకాష్ నారాయణ : అధ్యక్షా, ఈవాళ గత జల సేతు బంధనం వల్ల ప్రయోజనం లేదు అధ్యక్షా. రాష్ట్రం 35 సంవత్సరాల కాలంలో సగటున 2390 టిఎమ్‌సిల నీరు ప్రతి సంవత్సరం కృష్ణానదిలో ప్రవహిస్తూ వుంటే, యిది సగటున అధ్యక్షా, వరదలు వస్తే యింకా ఎక్కువ రావచ్చు-2006 నికరజలాలుగా తేలిస్తే 330 టిఎమ్‌సిలు తేడా వుంది. సగటు నీటికి , నికర జలాలకు మధ్య తేడా 330 టిఎమ్‌సిలు వుంది. అంటే ఈ 35 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఈ 330 టిఎమ్‌సిల నీరు పూర్తిగా వాడుకునే హక్కు వుండగా

, ఖచ్చితంగా మనం గతంలో , గత 35 సంవత్సరాలుగా చేసిన పాపాల ఫలితంగా ఈ నీటికి మనం స్టోరేజ్ కెపాసిటీ క్రియేట్ చేసుకోలేదు. అది జరిగినట్లైతే అసలివ్వాళ ఈ సమస్య వుండేదే కాదు. కాబట్టి భవిష్యత్తులోనైనా జాగ్రత్తపడమనే ఉద్దేశ్యంతోనే ఈ ప్రస్తావన తేవడం జరిగింది అధ్యక్షా. ఎవరిమీదో నిందలు వేయాలన్న ఉద్దేశ్యం కాదు. గతాన్ని యిప్పుడు మార్చలేం. ఇప్పుడు భవిష్యత్తును రక్షించుకోవాలి.

దీనికి కీలకం ఏమిటి అంటే, గత 112 ఏళ్లలో కృష్ణా నది చరిత్రను పరిశీలించినట్లైతే మీకు 10 లేక 12 ఏళ్ల పాటు మీకు ఒక్కొక్క ఏడాది మాత్రమే నీరు తక్కువగా కనిపిస్తున్నది. అంటే వరుసగా కాకుండా ఒక్క ఐసొలేటెడ్ ఇయర్సు మాత్రం నీళ్ల షార్టేజ్ కనిపిస్తున్నాయి. ఒక్కసారి మాత్రం రెండేళ్లు అది 1951-52 రెండేళ్లు మాత్రం వరుసగా నీళ్లు తగ్గిపోయాయి. ఆ తర్వాత 4 సార్లు వరసగా 3 ఏళ్లపాటు తగ్గిపోయాయి. ఆ తర్వాత 1904-05-06 సంవత్సరాలలో , 1911-12-13 సంవత్సరాలలో, 1935-36-37 సంవత్సరాలలో, 1985-86-87 సంవత్సరాలలో. ఆ తర్వాత ఒకసారి నాలుగేళ్లు వరుసగా నీళ్లు తగ్గిపోయాయి. అది 2001-02-03-04 సంవత్సరాలలో. అంటే ఒక వేళ మనం స్టోరేజ్ కెపాసిటీ పెట్టుకున్నా కూడా రెండేళ్లకు మించి నీరు తగ్గినట్లైతే దాని వల్ల ప్రయోజనం చాలదు. అందుచేత మనం ఖచ్చితంగా మిగులు జలాలు మనకు వుండేట్లు ఏర్పాటు చేసుకోవడమూ, రెండోది పైన ఆల్మట్టికో, మిగతా వాటికో హెచ్చు నీరు వినియోగించకుండా కాపాడుకోవడం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రణాళిక చాలా అవసరం. లేకపోతే ఒట్టి స్టోరేజ్ అవసరం. కాని అది కూడా మనకు చాలదు. అది చెప్పడం కోసమే ఈ సంవత్సరాల ప్రస్తావన తీసుకు వస్తున్నాను. ఈ నేపథ్యంలోనే మనం కృష్ణా జలాల గురించి పట్టించుకోవాలి.

అధ్యక్షా, గోదావరి విషయానికి వచ్చినట్లైతే ఇందాక మాజీ మంత్రి గారు కొంచెం ముతకగా చెప్పినా కూడా , ఈ రెండు అంశాలు ఒకటి కాదు. కృష్ణా అంశంలో జల వివాదం అంశం వుంది. గోదావరి విషయంలో అది లేదు. వివాదం లేదు. ఖచ్చితంగా మహారాష్ట్రకో, ఆంధ్ర ప్రదేశ్‌కో నీరు కేటాయించారు. దాన్ని ఎవరూ కాదనడం లేదు. మన నీళ్లు వారు కొట్టుకు పోతున్నారు. ఇక్కడ సమస్యల్లా కూడా మన ప్రాజెక్టు వున్న చోట , మన లైన్ స్టోరేజ్ వున్నచోట వారు ప్రాజెక్టు కట్టి, ఆ నీటిని వెనక్కు లాక్కుంటున్నారనే బాధతో నేను కోట్ చేశాను. కాబట్టి దీనిని కెలకకూడదు. ఎందుకంటే పొరపాటున కూడా దీనిని జల వివాదంగా మార్చినట్లైతే , ప్రయత్నం చెడుతుంది. హక్కుల గురించి పోట్లాట వస్తుంది. ఈ హక్కుల గురించిన పోట్లాట కాదు. ఆస్తి హక్కు లాంటిది. ఆస్తిని కాపాడుకోవాలి. అందుచేత ప్రభుత్వాన్ని, పార్టీలను కోరేది గోదావరి వివాదం వేరు, కృష్ణానది వివాదం వేరు. ఇప్పటికే కృష్ణా జలాల విషయంలో మనకు అనుకూలంగా అంశాన్ని ఈ రోజు ట్రిబ్యునల్‌కు వెళ్లే ప్రయత్నం చేయడం మూలంగా మనం నష్టపోయే పరిస్థితి వస్తుంది. ఎందుకంటే ఏం జరిగినా నష్టం మనకే. ఈ రోజు గతంలో కంటే మంచి తీర్పు రాదు మనకోసం. వెంగళ రావు గారు తెచ్చిన దానికంటే నీరు తీసుకు వచ్చే అవకాశం లేదు. 200 టిఎమ్‌సిల కంటే ఎక్కువ నీళ్లు మనకు రావు , మనకు మిగులు జలాల కంటే ఎక్కువ హక్కూ రాదు. ఆ వున్న హక్కును రక్షించుకోవడం

కోసం మన తలప్రాణం తోకకు వస్తోంది. కాబట్టి మనం గోదావరి జలాల గురించి ట్రిబ్యునల్‌కు వెళ్లకూడదు. ఉన్న హక్కును రక్షించుకునే ఏర్పాటు చేయాలి.

గోదావరిలో పై ఛానెల్ నుంచి గోదావరి నది మీద శ్రీరాం సాగర్ దాకా గాని, సిద్ధేశ్వరం నుంచి నది మీద శ్రీరాం సాగర్ వరకూ గానీ 60 టిఎమ్‌సిల హక్కు వుండగా సరే, వారు ఇంకో 11 టిఎమ్‌సిల నీరు ఎక్కువ వాడుకుంటున్నారు. పెద్ద కొంప మునిగిపోయేది కాదు.
కాని ఎట్టి పరిస్థితులలో కూడా అక్రమంగా తరలించుకుపోతున్న నీటిని ఆపకపోతే, దాని కోసం రాజకీయంగా చర్య తీసుకోకపోతే రాష్ట్రం నష్టపోతుంది.

ఈ నేపథ్యంలో ఈ వేళ మన ముందున్నటువంటిది కేవలం 3 రకాల మార్గాలే . ఎందుకంటే ట్రిబ్యునల్ ముందు మన వాదం వినిపించేశాము. ఈ వేళ అక్కడ లాయరు మంచి వాడా కాదా, అక్కడ నారిమన్ లాంటి స్థాయిగల లాయరు వుంటే మన వాళ్లున్నారా లేదా, మన వాదం గట్టిగా వినిపించారా లేదాని కాదు. ఇవన్నీ కూడా గత జల సేతు బంధనాలు. అది అయిపోయింది. ఇప్పుడు మన ముందు మూడు మార్గాలున్నాయి.

చట్ట ప్రకారం ట్రిబ్యునల్ తీర్పు ఎలా వచ్చినా మననిమనం ఎలా రక్షించుకోవాలి? క్లారిఫికేషన్సులపై వున్న ప్రాంతాన్ని ఏ రకంగా ఉపయోగించుకోవాలి? రాజకీయంగా ఏ రకంగా చేయాలి? మన యిబ్బంది ఒకటి ఏమిటంటే, ట్రిబ్యునల్ ఒకసారి తీర్పు యిచ్చాక సుప్రీం కోర్టు కూడా దీనిని కాదనే హక్కు లేకుండా 1956 ట్రిబ్యునల్ చట్టం వుంది. జల వివాదాల చట్టం లిస్టు వన్ లో రాజ్యాంగంలోని 7 వ షెడ్యూలు లోని 86 వ అంశం ప్రకారం ఒక చట్టాన్ని పార్లమెంటు చేసింది. దాని ప్రకారం ట్రిబ్యునల్ చట్టాన్ని సుప్రీం కోర్టుకు కూడా కాదనే అధికారం లేదు. కాబట్టి మనం చాలా ఒడుపుగా వ్యవహరించాలి.

ఈ నేపథ్యంలో నేను నిర్దిష్టమైన సూచనలు చేస్తాను. మొట్టమొదటిది ఆల్మట్టి విషయంలో ఒక వేళ ఏ పరిస్థితులలో అయినా ఎత్తును పెంచే ప్రయత్నం ఈ ట్రిబ్యునల్ చేసినట్లైతే మనకు సమస్య వుంటుంది. మన సమస్యల్లా అదే. ఈ 519.6 కి వారు కుదించినట్లైతే , సరే సర్వే యివాళ కాకపోతే రేపు తేల్చుకోవచ్చు. కాని ఎత్తును కనుక అధికారికంగా వాళ్లు పెంచడానికి వారు ఒప్పుకున్నట్లైతే మనం ఇబ్బందులలో పడతాము. ఆ పరిస్థితి రాదని ఆశిద్దాం . ఒకవేళ వచ్చినట్లయితే, ఒకటి, ఈజీగా క్లారిఫికేషన్సు రూపంలో మనం ట్రిబ్యునల్ దగ్గరకు, సుప్రీం కోర్టు దగ్గరకో వెళ్లి మన ప్రయోజనాలు కాపాడుకోవాలి. రెండు, ఇండిపెండెంటు అథారిటీ దానిని మేనేజ్ చేయడం కోసం అయినా కూడా పెద్ద ఇబ్బంది ఉండదు. కాని ఒక ఇండిపెండెంట్ అథారిటీ కంట్రోల్డ్ బై గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఉండకపోతే ఈ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేము. ఈ రెండిటి విషయంలో మనం ముందుగానే రంగం సిద్ధం చేసుకోవాలి. తీర్పు ఎప్పుడు వచ్చినా కూడా మనం క్షణాల్లో రెస్పాండ్ కావాలి. మళ్లీ మీన మేషాలు లెక్కపెట్టినట్లయితే, చాలా విధాల మన రాష్ట్రానికి నష్టం.

రెండవది, అధ్యక్షా, లీగల్ ఆప్షన్సు విషయంలో, సర్‌ప్లస్ నీటి విషయంలో ఒక వేళ మనకు ఇక్కడ

గాని అన్యాయం జరిగినట్లయితే ఏ రాష్ట్రాలు దిగువన ఉంటాయో, ఏ రాష్ట్రాలు దుర్భిక్షం వల్ల నష్టపోతాయో ఆ రాష్ట్రాలకే అదనపు జలాలు మిగలాలి గాని, మా ఇంటికొస్తే మాకేం తెస్తావ్, మీ ఇంటికొస్తే మాకేమిస్తావ్ అనే పరిస్థితి వచ్చినట్లయితే, దుర్భిక్షం వస్తే పైనున్నారు కాబట్టి నీళ్లు మీకు, మిగులు నీళ్లు మళ్లీ

మీకు అంటే, దిగువ రాష్ట్రాలు నష్టపోతాయి కాబట్టి, జాతీయ స్థాయిలో 56 చట్టం స్థానంలో ప్రిన్సిపుల్స్ ఆఫ్ వాటర్ షేర్ ఈ నీళ్ల విభజన, వాటాల విషయంలో నదీ జలాల విషయంలో దిగువ రాష్ట్రాల హక్కులను పరిరక్షిస్తూ జాతీయ స్థాయిలో పార్లమెంటు లోతుగా ఆలోచించి, మరో చట్టం చేయాల్సిన అవసరం ఉంది అధ్యక్షా. దాని కోసం మనం పోరాడాలి రాజకీయంగా.

అధ్యక్షా, మహారాష్ట్ర గురించి ఈ వేళ సభలో చర్చకు రాలేదు. మహారాష్ట్ర ఈ రోజు హైడ్రో పవర్ కోసం మంచి నీళ్లకు గాని, పొలాలకు గాని ఒక్క చుక్క నీళ్లు రాకుండా కేవలం జల విద్యుత్తు కోసమని తూర్పుకు వచ్చే కృష్ణా, భీమా నదుల జలాలను పశ్చిమానికి అరేబియా సముద్రానికి మళ్లించి, 150 నుంచి 250 టిఎంసిల నీటిని వృధాగా సముద్రంలో పారబోస్తున్నది. 2010వ సంవత్సరంలో నీటి కోసం రాష్ట్రాల మధ్య యుద్ధం జరుగుతున్నపుడు, 250 టిఎంసి దాకా నీటిని తూర్పుకు పోయే నీటిని గతంలో ఒప్పందాలను అవకాశంగా తీసుకుని పశ్చిమానికి అపరిమితంగా మళ్లించడం అంటే, అంతకంటే పాపం మరొకటి లేదు. మహారాష్ట్రకి నష్టం మనకి నష్టం. కాబట్టి ఈ అంశాన్ని చట్టపరంగా రాజకీయంగా కూడా తీసుకుని ఎట్టి పరిస్థితులలోనూ 250 టిఎంసిల నీటి మళ్లింపును ఆపి, దానిని 3 రాష్ట్రాలు పంచుకున్నట్లయితే, ఆ మేరకు మనకు కృష్ణా నదిలో న్యాయం జరిగే అవకాశం ఉంది.

నాల్గవది, గోదావరి విషయంలో ఇంతకు ముందే చెప్పాను, ఎట్టి పరిస్థితులలోనూ ట్రిబ్యునల్‌ను కలవ కూడదు. ఎందుకంటే హక్కు మనకు ఉంది. హక్కును పరిరక్షించుకోవడం వేరు, హక్కును పొందడం వేరు. ఉన్న హక్కును పోగొట్టుకోకూడదు. కాబట్టి ట్రిబ్యునల్‌కు వెళ్లవలసిన అవసరం లేకుండా విధిగా ఇక్కడ ఈ పార్టీ, ఆ పార్టీ అని మరచిపోయి జాతీయ స్థాయిలో ప్రధానమంత్రి గారు గాని, ప్రభుత్వం గాని మిన్నకుండటం మంచిది కాదు. ఈ రెండు రాష్ట్రాలను మహారాష్ట్రను, ఆంధ్రప్రదేశ్‌ను ప్రధాన మంత్రి స్థాయిలో కూర్చోబెట్టే విధిగా ఈ సమస్యకు రాజకీయ పరిష్కారం తీసుకురావాలి. ఎందుకంటే మహారాష్ట్ర ఇంతకంటే ఎక్కువ హక్కు ఉందని కోరడం లేదు. ఆంధ్ర ప్రదేశ్ మనకు కేటాయించిన టిఎంసి కంటే ఒక్క టిఎంసి ఎక్కువ కోరడం లేదు. మాకు ఉన్న హక్కు ఎట్లా అని మనం కోరుతున్నాం. అంతకంటే ఎక్కువ తీసుకోవడం లేదని వాళ్లు వాదిస్తున్నారు.

మ.2.20

దానికి సరిగా, నూటికి నూరుపాళ్లు మనకు సంతృప్తి కలిగేట్లుగా, న్యాయం జరిగేట్లుగా రాజకీయంగా ఏర్పాటుచేయకుండా మీనమేషాలు లెక్కపెట్టుకుంటూ కోర్టులే తేలుస్తాయనుకోవటం ధర్మం కాదు.

అయిదవ అంశం ఏమంటే మన రాష్ట్రంలో మనం కూడా ఉన్న మేరకు నీటిని రేషనల్‌గా ఉపయోగించుకోవాలి. ముఖ్యంగా గోదావరి జలాల విషయంలో శ్రీరాంసాగర్‌నుండి క్రిందకు వచ్చినట్లయితే ప్రాణహితపైన మనం ఎల్లంపల్లి కడుతున్నాము. కేవలం 23 టి.ఎం.సి.లు. బాగా నీరు వస్తే, బ్రహ్మాండంగా నీరు ఉంటే శ్రీరాంసాగర్ క్రింద, ప్రాణహితపైన 23 టి.ఎం.సి. నీరు ఉంటుంది. శ్రీరాంసాగర్‌నుండి క్రిందకు వచ్చే

అవకాశం ఎట్లాగూ లేదు. నూటికి 90 సంవత్సరాలలో అసలు నిండటంలేదు. రూ.3,500 కోట్లు ఖర్చుపెట్టి ఆ నీటిని మరల హైదరాబాద్‌కు తీసుకువస్తున్నారు. అదే తెలంగాణా ప్రాంతంలో ఉపయోగిస్తే, ఎల్లంపల్లిలో ఎంత నీరు ఉన్నప్పటికీ ఆ ప్రాంతంలో ఖర్చు ఎక్కువ లేకుండా గ్రావిటీద్వారా నీరు ఇచ్చినట్లయితే, ఎంత ఉంటే అంత ఇచ్చినట్లయితే, ఆ 23 టి.ఎం.సి.లు మంచినీటి కొరకుగాని, త్రాగునీటికిగాని అక్కడ ఉపయోగపడతాయి. రేషనలైజ్ చేసుకోకుండా, అసంబద్ధమైన రీతిలో మనం నీటిని ఉపయోగించుకుని దేశంలో నగుబాటవుతున్నాము, మన హక్కుల్ని పోగొట్టుకుంటున్నాము, మన డబ్బు పోగొట్టుకుంటున్నాము.

ఆరవ విషయం ఏమంటే మన రాష్ట్రంలో అందరకు తెలుసు. ప్రాణహిత పైదాక నీరు లేకపోయినప్పటికీ క్రింది గోదావరిలో నీళ్లు ఉన్నాయి. గోదావరి వరదల రూపంలో వస్తోంది. ఈ సంవత్సరం అసాధారణమైన సంవత్సరం. గత సంవత్సరం అసాధారణమైన రీతిలో కృష్ణా నదికి బాగా వరదలు వచ్చినప్పటికీ గోదావరికి పెద్దగా వరదలు లేవు. కాని మామూలుగా మనందరకు తెలుసు. గోదావరిలో 32 నుండి 35 లక్షల క్యూసెక్కుల నీరు వరదలు వచ్చినప్పుడు వస్తూంటుంది. 1987లో వచ్చింది, 1990 దశకంలో మరొకసారి వచ్చింది. కృష్ణా నదిలో సాధారణంగా 10 లక్షల క్యూసెక్కులవరకు వస్తుంటుంది. గోదావరినుండి గ్రావిటీద్వారా కృష్ణకు నీరు పంపించకుండా కృష్ణనీటిని పై స్థాయిలోనే తెలంగాణా, రాయలసీమలలో వినియోగించకుండా ఉంటే ఈ రాష్ట్ర నీటి అవసరాలను తీర్చలేము. మనలో మనం తగువులాడుకుని ఒకరి వేలితో మరొకరి కన్ను పొడుచుకునే ప్రయత్నాలుచేసి రాష్ట్ర ప్రయోజనాలను విడిచిపెడుతున్నాము. కీలకమైన అంశం గోదావరినుండి కృష్ణకు దిగువస్థాయిలో, అది పోలవరం ప్రాజెక్ట్ అనండి, మరొక పేరు చెప్పండి, పేరు నాకు అనవసరం, అప్రస్తుతం. దిగువ స్థాయిలో గ్రావిటీద్వారా గోదావరినుండి కృష్ణా ఆయకట్టుకు నీరు తీసుకువచ్చి, నాగార్జునసాగర్‌నుండి ఒక్క చుక్క నీరు కూడా రావలసిన అవసరం లేకుండా చేసినట్లయితే నాగార్జునసాగర్ నీటిని కుడి, ఎడమ కాల్వలకు, ఆపైన శ్రీశైలంనుండి రాయలసీమకు నీరు అందచేసినట్లయితే అది శాశ్వత పరిష్కారం అవుతుంది. గతంలో చేసిన ఒప్పందాలలో, వెంగళరావుగారు చేసిన ఒప్పందాలలో ఒకే ఒకటి మన రాష్ట్రానికి నష్టం కలిగించేది ఉన్నది. ఎప్పుడు జరుగుతుందో చూద్దామనే ఉద్దేశ్యంతో చేసుకున్నట్లుగా ఉన్నది. ఒకవేళ పోలవరం లేక మరొక రూపంలో నీరు గోదావరినుండి కృష్ణకు తరలించినట్లయితే deemed diversion క్రింద ప్రాజెక్ట్‌కు అనుమతి లభించగానే, ప్రాజెక్ట్ పూర్తి అయిన తరువాత కూడా కాదు, ప్రాజెక్ట్‌కు అనుమతి లభించగానే ఆ నీరు మళ్లించినట్లుగా భావించి ఆ నీటిలో ఎగువన ఉన్న కర్ణాటక, మహారాష్ట్రలకు వాటా ఇచ్చే ఏర్పాట్లు చేశారు. ఇది మన రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలి పెట్టు. డబ్బు ఖర్చు పెట్టేది మనం. గోదావరి నీరు మనది. ఆ నీరు మనం ఎక్కడ వాడుకుంటామో మన ఇష్టం. 700 టి.ఎం.సి. అప్పర్ కృష్ణ , లోయర్ కృష్ణ లేక ఎక్కడ వాడుకుంటామో మా ఇష్టము, అడగటానికి మీరెవరని కర్ణాటక వాదిస్తున్నది. అది సబబైన వాదన. అదేవిధంగా 800 టి.ఎం.సి.లు ఎక్కడ వాడుకుంటామనేది మన ఇష్టం. ఇంకొకరు అడగటానికి లేదు. అటువంటప్పుడు మేము ఏమి చేస్తాము, కృష్ణా డెల్టాకు ఇస్తామా, మరొక చోటుకు ఇస్తామా అనేది ఈ రాష్ట్రం ఇష్టం. కృష్ణా డెల్టాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటే వాటర్ ఇంకొకరికి ఇవ్వాలనేది ధర్మమైనది కాదు. దానిని మార్చేందుకు మనకు స్పేస్ ఉన్నది. నా దృష్టిలో దాని కోసం గట్టిగా పోరాటం జరగలేదు. అది జరగవలసిన అవసరం ఉన్నది.

చివరి అంశం ఏమంటే మరొకసారి మనవిచేస్తున్నాను, ఈ విషయం ఈ రాష్ట్రం మొత్తానికి సంబంధించినది. ఈ విషయంలో రాష్ట్రంలో ప్రాంతాలు లేవు, పార్టీలు లేవు. ఆ సంకేతం ఈ సభనుండి స్పష్టంగా వెళ్లాలి. రాష్ట్ర అంశమే కాదు, జాతి మొత్తానికి సంబంధించిన అంశం. బాబ్లిహార్ ప్రాజెక్ట్ విషయంలో జమ్ము కాశ్మీర్‌లో భారత, పాకిస్తాన్‌లమధ్య తగాదా వస్తే అక్కడ అంతర్జాతీయ ట్రిబ్యునల్ ఒక దానిని పెట్టుకుని,

నిపుణులను పెట్టుకుని, వారిచ్చిన అవార్డులను రెండు దేశాలు కూడా కూర్చుని సామరస్యంగా అంగీకరించాయి. 60 సంవత్సరాలపాటు శత్రుత్వం ఉన్న దేశాలు, మూడుసార్లు యుద్ధానికి వెళ్లిన దేశాలు, అనుక్షణం అమీతుమీ తేల్చుకుంటున్న దేశాలైన ఆ దేశాలే శాంతియుతంగా, ప్రజలను రెచ్చగొట్టకుండా పరిష్కారం చేసుకుంటే ఇక్కడ రాష్ట్రాల మధ్య వివాదం. రేప్రొద్దున ఏమైనప్పటికీ చిలికిచిలికి గాలివాన కాకుండా దేశ ప్రయోజనాలను కాపాడే రీతిలో సంయమనంతో, ఒడుపుతో, దూరదృష్టితో ఈ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుతూ, జాతి ఐక్యతను కాపాడుతూ పోరాడవలసిన అవసరం ఉన్నది. దానికి నేను కోరేదేమంటే రాజ్యాంగాన్ని గుర్తించండి, గౌరవించండి. హేతుబద్ధమైన పద్ధతులద్వారా నీటి పంపకం, నీటి వినియోగంగురించి ఆలోచన చేయండి. రాజకీయంగా విజ్ఞతను ప్రదర్శించండి. తాత్కాలిక ప్రయోజనాలకోసం ద్వేషాలను రెచ్చగొట్టబోకండి. అదృష్టవశాత్తు ఈ సంవత్సరం ఋతుపవనాలు బాగున్నాయి కాబట్టి ఈ సంవత్సరం పెద్దగా ఇబ్బంది ఉండకపోవచ్చు. అదేకనుక దుర్భిక్షం ఉన్న సంవత్సరం ఈ ట్రిబ్యునల్ అవార్డ్ వచ్చినట్లయితే మూడు రాష్ట్రాల్లో రావణకాండ అయిపోయి ఉండేది. కావున ఈ సంవత్సరం అన్ని పార్టీలు, అన్ని రాష్ట్రాలు కూడా ప్రయోజనాలను కాపాడుకుంటూనే సంయమనంతో, విజ్ఞతతో దేశ ఐక్యత కోసం కలసిరావలసిన అవసరం ఉన్నది. దానికోసం అందరూ కలసివస్తారని, ఈ సభ ఐక్యతను ఈ అంశంలో కాపాడుతుందని భావిస్తూ, అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

Dr. T. RAJAIAH(GHANPUR STATION): Respeted Sir, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు రైతును రాజును చేయాలనే ఏకైక లక్ష్యంతో ఆయన బ్రతికున్నంత కాలం పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్‌లను సాధించాలని, జలదోపిడి జరుగుతున్న కృష్ణ మరియు గోదావరి ఎగువ ప్రాంతాలలో జలదోపిడి జరగకుండా చూడాలన్న లక్ష్యంతో, ప్రతి ఎకరానికి నీరందించాలనే లక్ష్యంతో, తక్కువ నీటితో ఎక్కువ ఎకరాలను పండించాలనే లక్ష్యంతో జలయజ్ఞం పేరుతో కార్యక్రమాలు చేయటం జరిగింది. మన రాష్ట్రంలో ప్రధానంగా గోదావరి, కృష్ణా, వంశధార, పెన్నా నదులతోపాటు 36 చిన్నచిన్న నదులు పారుతున్నాయి. వీటన్నింటినుండి మన షేర్, ఆంధ్రప్రదేశ్‌కు దాదాపు 2,764 టి.ఎం.సి.లు వాడుకోవటానికి అవకాశం ఉన్నది. బచావత్ ట్రిబ్యునల్ ద్వారా 2,060 టి.ఎం.సి.లను ఇప్పటికే మనం వాడుకుంటున్నాము. గోదావరినుండి మనం వాడుకోవలసినది 1,480 టి.ఎం.సి.లు కాగా ఇప్పటివరకు మనం 720 టి.ఎం.సి.లు మాత్రమే వాడుకోవటం జరుగుతోంది. కృష్ణాకు సంబంధించిన 811 టి.ఎం.సి.ల వాటర్‌ను మనం పూర్తిగా వినియోగించుకుంటున్నాము. అదేవిధంగా పెన్నానుండి 98 టి.ఎం.సి.ల వాటర్‌ను, వంశధారద్వారా 25 టి.ఎం.సి.ల నీటిని ఇప్పటికి వాడుకోవటం జరుగుతోంది. అదేవిధంగా మిసిలేనియస్‌క్రింద సుమారు 280 టి.ఎం.సి.ల నీటిని వాడుకోవలసిన అవసరం ఉన్నది. గోదావరినుండి సుమారు 3,000 టి.ఎం.సి.ల నీరు ప్రతి సంవత్సరం సముద్రంలో కలవటం జరుగుతోంది. 2004కు ముందు మన రాష్ట్రంలో నీటి సామర్ధ్యం 1.28 కోట్ల ఎకరాలకు ఉంటే దానిని దాదాపుగా 100% పెంచటానికి, దాదాపు 1.28 కోట్ల ఎకరాలకు అదనంగా నీరందించాలనే ఉద్దేశ్యంతో రూ.1లక్ష 80 వేల కోట్లు అంచనాలతో ఈ రాష్ట్రప్రభుత్వం ముందుకు వచ్చింది. దాంట్లో ఇప్పటికే రూ.54,000 కోట్లు ఖర్చుపెట్టి 22 లక్షల ఎకరాలకు నీరందించటం జరిగింది. చిత్తశుద్ధితో పనిచేయటం జరుగుతోంది. ముఖ్యంగా 86 ప్రాజెక్ట్‌లు చేపట్టటం జరిగింది. దాంట్లో 44 మేజర్ ప్రాజెక్ట్‌లు, 30 మధ్య తరహా ప్రాజెక్ట్‌లు, 4 వరదగట్లు, 8 ఆధునీకరణకు సంబంధించినవి. గోదావరి మన రాష్ట్రంలో 722 కిలోమీటర్లు ప్రవహించటం జరుగుతోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా 7 భారీ ప్రాజెక్ట్‌లు చేపట్టి వాటన్నింటినీ కేంద్రం జాతీయ ప్రాజెక్ట్‌లుగా గుర్తించాలని డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేంద్రప్రభుత్వానికి తెలియచేయటం జరిగింది. దాంట్లో పోలవరం 180 టి.ఎం.సి.లు, దుమ్ముగూడెం 165 టి.ఎం.సి.లు, నాగార్జునసాగర్ టేల్‌పాండ్,

ప్రాణహిత–చేవెళ్ల 160 టి.ఎం.సి.లు, సుజల స్రవంతి 80 టి.ఎం.సి.లు, జె. చొక్కారావు దేవాదుల ప్రాజెక్ట్‌కు 34 టి.ఎం.సి.లు, కాంతాలపల్లికి 50 టి.ఎం.సి.లు, ఎల్లంపల్లికి 20 టి.ఎం.సి.లు. గత ప్రభుత్వం వీటన్నింటినీ పట్టించుకోకుండా, వ్యవసాయమే దండగ అని, దాదాపు తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో కేలం రూ.10,000 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు.

MR. SPEAKER: Give suggestions on the inter-state dispute.

డా. టి. రాజయ్య: ఈరోజు ప్రతిపక్షాలు చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు మాట్లాడుతున్నారు. వారు అధికారంలో ఉన్నప్పుడు బాబ్లీ ప్రాజెక్ట్‌గాని, ఆల్‌మట్టిగాని పట్టించుకోకపోవటంవలననే వారి పుణ్యమా అని మనం ఈరోజు మాట్లాడుకునే పరిస్థితి ఏర్పడింది. బచావత్ ట్రిబ్యునల్ 30 ప్రాజెక్ట్‌లను పరిగణనలోకి తీసుకుని మహారాష్ట్రకు 560 టి.ఎం.సి.లు, కర్ణాటక 700 టి.ఎం.సి.ల నీటిని వాడుకోవటానికి అవకాశం ఇచ్చారు. ఈనాడు సి.డబ్ల్యు.సి. అనుమతి లేకపోయినప్పటికీ ప్రాజెక్ట్‌లు అక్రమంగా కడుతున్నారనే విషయం మనందరకు తెలుసు.

మ.2.30

డా. టి.రాజయ్య: ఈ రోజు మనందరం కూడా నీటి గురించి ఆలోచించాలి. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న దాదాపు తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో ఆల్మట్టి 1963లో మొదలైనప్పటికి, 1994-95, 1996 ప్రాంతంలో పనులు బాగా జరిగి 2003 వరకు పూర్తయిన సంగతి మనందరికీ తెలుసు. ఆ రోజున యునైటెడ్ ఫ్రంట్ ఛైర్మన్‌గా చంద్రబాబు నాయుడు గారు, అట్లాగే ప్రధానిగా దేవెగౌడ గారు వున్నప్పుడు వారు కేంద్రంలో చక్రం తిప్పే స్థాయిలో వుండి కూడా మన రాష్ట్ర ప్రయోజనాలు కాలరాయబడి పోతుంటే, మనకు రావాల్సిన వాటా మనకు రాకుండా జలదోపిడీ జరుగుతుంటే 96 సార్లు రకరకాల కార్యక్రమాలు చేశారు. అయినా కూడా, కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఏమాత్రం ఫలితం సాధించలేని సంగతి మనం ఇక్కడ అర్థం చేసుకోవాల్సిన అవసరమున్నది. అయినప్పటికీ, 2003 లో అప్పుడున్న ఇరిగేషన్ శాఖామంత్రి ఆఖరికి అక్కడికి వెళ్లినప్పుడు, 515 మీటర్ల ఎత్తు వుంటే సరిపోతుందని వాదించడం జరిగింది. కానీ, ఈ రోజు పరిస్థితి చూస్తే, 519 మీటర్లకు పెరిగింది. ఈ రోజున 62 సెంటీమీటర్లు ఇంకా ఎక్కువగా వుంది. వారు వాడుకోవల్సిన 155 టిఎంసిల కంటే 210 టిఎంసిలకు పెరిగిన పరిస్థితి ఏర్పడింది. వాళ్లు అధికారంలో వున్న క్రమంలోనే ఇదంతా జరిగింది. తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి గారు అట్లాగే ఇరిగేషన్ శాఖామంత్రి గారు 62 సార్లు ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వంతోనూ, సీడబ్ల్యూసీతోనూ ఎత్తు తగ్గించడం కోసం మాట్లాడటం జరిగింది. మొన్న కూడా జూన్, 30 న క్రస్ట్ గేట్లు ఎత్తు పెరగకుండా చూడాలని విన్నవించినా, వారు దాన్ని నిరాకరించిన సంగతి మనందరికీ తెలుసు. అధికారంలో ఏ ప్రభుత్వమున్నా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటం కోసం రాజ్యాంగబద్ధంగా కాని, న్యాయపరంగా గాని, రాజకీయపరంగా కాని మనం సాధించాల్సిన అవసరముంది. ఈ రోజు ఇవన్నీ వాళ్లే చేసి బట్టకాల్చి ముఖం మీద వేసే ప్రయత్నం చేయడం చూస్తే కాంగ్రెస్ పార్టీని బద్‌నాం చేసే కార్యక్రమం జరుగుతున్నట్లు కనపడుతోంది. ఇది ఎంతమాత్రం సరైంది కాదు.

అంతేకాకుండా, ఈ బాబ్లీ ప్రాజెక్టు విషయానికి వస్తే ఈ ప్రాజెక్టు కట్టిన పది కిలోమీటర్ల దూరంలోనే ఎస్ఆర్ఎస్‌పీ ప్రాజెక్టు కట్టడం జరుగుతున్నది. దాని కెపాసిటీ 2.7 టిఎంసీలు అయినప్పటికీ, దాదాపు 20 అడుగుల లోతులో నీరు కలిసి వుండటం వల్ల మళ్లీ బ్యాక్ వాటర్ 40 టిఎంసీలు కోల్పోయే అవకాశముంది. ఈ

ప్రాజెక్టుకు పర్మిషన్లు అందిన క్రమంలో అప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలో వుంది. ఉదాహరణకు, బాబ్లీ ప్రాజెక్టుకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ 1995 లో వచ్చింది. రివైజ్డ్ ఎస్టిమేషన్ 2003 లో వచ్చింది. టెక్నికల్ శాంక్షన్ 2001 లో వచ్చింది. లే అవుట్ 2003 లో వేయడం జరిగింది. టెండర్ వర్క్స్ 2003-2004 లో అయ్యాయి. వర్క్ ఎలాట్‌మెంట్ 2005 లో అయ్యింది. వాస్తవంగా కన్‌స్ట్రక్షన్ వర్క్ స్టార్ట్ అయ్యింది 2005 లో. ఎప్పుడైతే వర్క్ శాంక్షన్ అయ్యిందో అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దాన్ని ప్రిస్టేజియస్‌గా తీసుకుని, ఆ నిర్మాణాన్ని ఆపడానికి అనేక సందర్భాలలో ప్రయత్నం చేసింది. ముందుగా ఇరు రాష్ట్రాల మధ్య అమికబుల్ డెసిషన్‌కు రావాలన్న ఉద్దేశంతో తేదీ. 09.05.2005న, అట్లాగే 12.05.2005న మహారాష్ట్ర అధికారులతో మాట్లాడి ఫ్యాక్స్ మెసేజ్ చేయించి అమికబుల్ డెసిషన్ వచ్చేవరకు పనులు ఆపుచేయాలని చెప్పడం జరిగింది.

అదేవిధంగా అప్పటి ముఖ్యమంత్రి దివంగత డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు, అప్పటి మహారాష్ట్ర ముఖ్యమంత్రి గారితో తేదీ. 25.05.2005 న మాట్లాడటం జరిగింది. ఆ సందర్భంలో అక్కడ పనులు జరగకుండా ఆపాలని కోరడం జరిగింది. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆ తరువాత తేదీ. 05.10.2005న సమావేశమై ప్రాజెక్టు పనులు జరగకుండా స్టేటస్-కో పాటించాలని నిర్ణయించడం జరిగింది. అయినా కూడా మహారాష్ట్ర పనులు ఆపకుండా, ఆ పనులు పూర్తి చేసిన సందర్భంలో మనం ఏమీ చేయలేని పరిస్థితుల్లో సుప్రీంకోర్టుకు వెళ్లి వాదించడం జరిగింది. సుప్రీంకోర్టు వారు దీనిపై ఒక ఇంటీరియం ఆర్డర్ పాస్ చేస్తూ ప్రాజెక్టు నిర్మాణం పనులు చేసుకోవచ్చు గాని, 13 గేట్లను మాత్రం పెట్టవద్దని చెప్పడం జరిగింది. అయినా మహారాష్ట్ర వారు కోర్టు ధిక్కారం చేసి, ఆ గేట్లను పెట్టడం జరిగింది. ఆ విధంగా మనం ఈ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటం కోసం అనేక రకాలుగా కృషి చేయడం జరిగింది. మీరు ఏవిధంగా ఆల్మట్టి ప్రాజెక్టు ఆపడం కోసం ఎంతో కృషి చేశామని చెప్పుకుంటున్నారో, దానికి ధీటుగా, దానికంటే ఎక్కువగా మా ముఖ్యమంత్రి గారు, మా ఇరిగేషన్ మంత్రి గారు అనేక రకాలుగా ఆ పనులు ఆపడానికి ప్రయత్నాలు చేయడం జరిగింది. ఈ రోజున వ్యక్తిగత ప్రయోజనాల కోసం, రాజకీయ లబ్ది పొందాలనే ఏకైక లక్ష్యంతో, బట్ట కాల్చి ముఖం మీద వెయ్యాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం జరుగుతోంది.

మా వరంగల్ జిల్లాకు సంబంధించి, దయాకర్‌రావు గారు ఈ విషయంలో ప్రత్యేకంగా చొరవ తీసుకుని పనిచేస్తున్నట్లు కన్పిస్తోంది. ఎందుకంటే అప్పటి ఇరిగేషన్ మంత్రి గారు మా జిల్లాకు చెందిన కడియం శ్రీహరి గారు చేయలేని పనిని తాను చేయాలన్న ఆధిపత్యపోరు కన్పిస్తోంది. అది నిరూపించుకోవడానికి బహుశా ఆయన ఈ పని చేసినట్లుగా కనిపిస్తోంది. ఆయనకు నిజంగా చిత్తశుద్ధి వుంటే అందరితో కలిసి పని చేయాల్సి వుండేది. అలా కాకుండా ఆయన ఒక్కరే పోయి, లోక్‌సభలో ధర్నాలు చేసే కార్యక్రమం కావచ్చు, ఇంకొకటి కావచ్చు, ఆయన ఇప్పటివరకు అధికార పార్టీతో కలిసివచ్చి సరైన సలహాలివ్వడం గాని, కలిసి రావడం గాని చెయ్యలేదు. సరే, ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ గాని, మిగతా ప్రతిపక్షాలు గాని కలిసి వస్తామని చెబుతున్నారు అందుకు చాలా సంతోషం.

ఈ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటానికి, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి, ఈ రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా మార్చడానికి ప్రతి ఎకరాకు నీరివ్వడానికి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో వుంది. దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారి ఆశయాల్ని ముందుకు తీసుకుపోవాలని మా ముఖ్యమంత్రి డా.కె. రోశయ్య గారు ఈ రోజు కృత నిశ్చయంతో వున్నారు. మొన్న ఏడవ తారీకున మీరు చెప్పిన వెంటనే మీ సూచనలను అనుసరించి కేంద్ర జలవనరుల శాఖామంత్రి పి.కె. బన్సాల్ గారితో ముఖ్యమంత్రి గారు అప్పటికప్పుడు మాట్లాడి, వారితో సమయం

తీసుకుని మళ్లీ 15 లేదా 16 తేదీల్లో కలుస్తానని చెప్పడం జరిగింది. ఈ విధంగా ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా ముందుకు రావాల్సిన అవసరముంది. ముల్లుకర్రలా పనిచేయాల్సిన అవసరముంది. కానీ, ముల్లుకర్రలా కాకుండా కాకుల్లా పొడిచి ప్రభుత్వాన్ని బద్‌నాం చేసే కార్యక్రమం చేస్తే, ఈ ప్రభుత్వం కూడా ఈ రోజు చేతులు కట్టుకుని కూర్చోలేదు. ఎందుకంటే, ఈ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, రైతుల సంక్షేమం కోసం, అదేవిధంగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటానికి, మనకు రావాల్సిన వాటా మిగులు జలాలను వాడుకుంటూ చిత్తశుద్ధితో 86 ప్రాజెక్టులను మొదలుపెట్టి, వాటిని ముందుకు తీసుకువెళ్లి ఒక పద్ధతి ప్రకారం ఇప్పటికే దాదాపు 12 ప్రాజెక్టులను పూర్తి చేయడం జరిగింది.

తెలంగాణా ప్రాంతంలో మొట్టమొదటిసారిగా గోదావరి నదిమీద ఆధారపడి 32 భారీ ప్రాజెక్టులను నిర్మాణం చేసి, ఆ నీటిని సద్వినియోగం చేసుకోవడంవల్ల, రాబోయే రోజుల్లో తప్పకుండా తెలంగాణా ప్రాంతమంతా సస్యశ్యామలం కావడానికి అవకాశముంటుంది. ఇప్పటికైనా ప్రధాన ప్రతిపక్షం గాని, మిగతా ప్రతిపక్షాలు గాని అధికార పార్టీతో సహకరించి ఈ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో కృషి చేయాలని కోరుతున్నాను. ఈ విషయంలో మేము ముందు వరసలో వున్నామని, రైతుల సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

గతంలో మీరు మొదలుపెట్టలేని అనేక కార్యక్రమాలను, మీరు రైతుల గురించి పట్టించుకోని కార్యక్రమాలను మా ప్రభుత్వం చేపట్టి ఈ రోజు రైతును రాజును చేయాలనే ఏకైక లక్ష్యంతో, రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ రోజు ప్రతి ఎకరాకు నీరందించడానికి, తక్కువ నీటితో ఎక్కువ భూమి సాగు చేయడానికి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. మీరు రైతు సంక్షేమం కోసం ప్రతిపక్షాలుగా తప్పకుండా కలిసివస్తే, మనందరం కలిసి రాష్ట్ర ప్రయోజనాల కోసం కృషి చేయవచ్చు. మనకు మన రాష్ట్ర ప్రయోజనాలు ఎంత ముఖ్యమో, వాళ్లకు కూడా వాళ్ల రాష్ట్ర ప్రయోజనాలు కూడా అంతే ముఖ్యంగా వుంటాయి.

ఉదాహరణకు, మంజీరా మీద 13 ప్రాజెక్టులు కడుతున్నారని నిన్నా, మొన్నా పేపర్లలో రావడం జరిగింది. ఎగువన వున్న ప్రాంతాల వారు వారి ప్రయోజనాలు వారు చూసుకోవడానికి అవకాశముంటుంది. అట్లాగే మనం కూడా మన వాటా మనకు వచ్చేందుకు ప్రతి ప్రాజెక్టును చిత్తశుద్ధితో ముందుకు తీసుకుపోయేదానికి ప్రతిపక్షాల వారు కలిసివస్తే ప్రధాన ప్రతిపక్షం కోరినట్లుగా ప్రధానమంత్రి గారిని కాని, యూపీఏ ఛైర్‌పర్సన్‌ను గాని కలిసి కోరడానికి, మన రాష్ట్ర ప్రయోజనాల కోసం మన ముఖ్యమంత్రి గారు గాని, ఇరిగేషన్ మంత్రి గారు గాని మనమందరం కూడా వెళ్లడానికిగానీ ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. అంతేగాని, ఈ ప్రభుత్వాన్ని బద్‌నాం చెయ్యాలనే లక్ష్యంతో మీరు ముందుకువెళ్లే కార్యక్రమాలు చేయడం మంచిది కాదు. బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వ్యవహరించి ప్రభుత్వంతో సహకరిస్తే మీ సలహాలు, సూచనలను తప్పకుండా పాటిస్తాం. కానీ, ప్రతిదాన్నీ రాజకీయ దురుద్దేశంతోనో, లేదా వ్యక్తిగత ప్రయోజనాల కోసమో మీరు చేసే కార్యక్రమాలు ప్రజలు చూస్తున్నారు.

మ.2.40

ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీని రెండోసారి గెలిపించడం జరిగింది. ప్రజలకు మామీద నమ్మకం వుంది, విశ్వసనీయత వుంది. దానికి కట్టుబడి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖర్‌రెడ్డిగారి

ఆశయాలను ముందుకు తీసుకపోవడానికి, ఆయన ఎంతో ప్రాణప్రదంగా చేపట్టిన జలయజ్ఞాన్ని మనమందరమూ కలిసి ముందుకు తీసుకెళ్లడానికి మీరు సహకరించాలి. ఈ జలయజ్ఞం యొక్క ప్రాముఖ్యత ఏమిటో ఒకసారి అర్థం చేసుకోండి. ఇది ఒక యజ్ఞంలా ముందుకు పోతుంటే మీరు రాక్షసుల్లా రక్తం పోయకుండా, మనమంతా కలిసి ఈ జలయజ్ఞాన్ని సక్సెస్ చేసి మన ఆంధ్రప్రదేశ్‌ను హరితాంధ్రప్రదేశ్‌గా మారుద్దామని తెలియజేసుకుంటూ, మొదటిసారిగా మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రిగారికి, అలాగే స్పీకర్‌గారికి నా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా.కె.రోశయ్య(ముఖ్యమంత్రి): అధ్యక్షా, నేను ముందుగా నిర్ణయించుకున్న ప్రోగ్రాం ప్రకారమే, ఫస్ట్ డే నుంచీ నేను చెబుతున్నాను, రేపు ఢిల్లీలో నాకు అవసరమైన సమావేశం ఒకటుంది. ఆ సమావేశానికి సంబంధించిన ప్రిపరేషన్ కోసం ఈరోజు సాయంత్రం మూడు గంటలకు ఇక్కడ నేను వేరే సమావేశం పెట్టుకున్నాను. ఈ చర్చను ఒంటి గంటకు మొదలుపెట్టి కనీసం మూడు గంటలకైనా, ఒక పది నిముషాలు అటూ ఇటుగా, వెళ్లవచ్చని అనుకున్నాను . కానీ డిలే అయ్యేటట్లుంది, మాట్లాడవలసిన వాళ్లున్నారు. ఒక మాట మాత్రం మనవి చేస్తున్నాను, సంపూర్ణమైన విశ్వాసం వుంది మీ అందరి మీద, మిమ్మల్నందరినీ విశ్వాసం లోకి తీసుకుని ముఖ్యమంత్రిగా ఒక మాట చెబుతున్నాను. ఈ అక్రమ ప్రాజెక్టుల నిర్మాణాన్ని ఆపడంకోసం ప్రభుత్వం మీ అందరి సహకారం తీసుకుని చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తుంది.

డాక్టర్ నాగం జనార్థన్‌రెడ్డి (నాగర్‌కర్నూల్) (మైకు లేకుండా) : No.. ఎక్కడ కనిపిస్తోంది మీ చిత్తశుద్ధి? ఇదే హౌస్‌లో 2005 నుంచి గొంతు చించుకుంటున్నాం, ఎక్కడ వుంది మీ చిత్తశుద్ధి ...... ఎక్కడ వున్నారు మీరు?

డా. కె.రోశయ్య : సార్, ఆయన .. నో .. అంటే నేను ఏమి చేస్తాను, కలిసి రాకుంటే వారిష్టం .

MR. SPEAKER: Janardhan Reddy garu, please resume your seat.

డా.కె.రోశయ్య : నేను సభలోనే వున్నాను, నేను ఎక్కడా నిద్రపోవడం లేదు. వేరే పనులు చేసుకోవడం లేదు.

డాక్టర్ నాగం జనార్థన్ రెడ్డి(మైకు లేదు): మీరు సభలో వుంటే సరిపోదు . మీరు ముఖ్యమంత్రిగా మీ బాధ్యతలు నిర్వరిస్తున్నారా? సార్, నాకు మైకు ఇవ్వండి.

MR. SPEAKER: Janardhan Reddy garu, please resume your seat.

డా.కె.రోశయ్య : సార్, వారికి సభాపతి పట్ల, సభాపతి ఆదేశాల పట్ల గౌరవం లేదు. నేను తమరి అనుమతి తీసుకునే సభకు విజ్ఞప్తి చేస్తున్నాను. తమరి పర్మిషన్ తీసుకుని వాళ్లు ఎంతైనా మాట్లాడవచ్చు, వారికున్న సంపూర్ణమైన స్వేచ్ఛను ఉపయోగించుకోమనండి. వారిలో ఏ ఒక్కరినైనా నేను సంతృప్తిపరస్తానని అనుకోవడం లేదు. నేను రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధ్యతతో చెబుతున్నాను. నేను రేపు ఉదయం ప్రధానమంత్రిగారిని వేరే సమావేశం సందర్భంగా కలుసుకుంటున్నాను. వారిని కలిసి అడగవలసింది నోట్ చేసుకుని ఉన్నాను. అదేమంటే Fixation of time and date for all party delegation. రేపు ప్రధానమంత్రిగారిని కలిసి టైము ఫిక్స్ చేసుకుని వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడుగారిని, మిగతా ప్రతిపక్ష

పార్టీల నాయకులను ఆల్ పార్టీ డెలిగేషన్‌లో రమ్మని రిక్వెస్ట్ చేస్తాను. 26వ తేదీ నుంచి పార్లమెంటు సమావేశాలు ప్రారంభమవుతున్నాయి. దానికంటే ముందుగానే Preferably 24th ఆ ప్రాంతంలో ఎపాయింటుమెంటు కావాలని అడుగుతాను. ఏమైనా నాకోరిక వేరు, వారికుండే convenience ను బట్టి వారు టైము ఇస్తారు. ప్రధానమంత్రిగారితో మాట్లాడినపుడు, చాటున ఒకటి మాట్లాడడం, బయటకు ఒకటి మాట్లాడడం ప్రభుత్వానికి సాధ్యం కాదు. మీ అందరితో కలిసి వెళ్లిన డెలిగేషన్‌లో సంపూర్ణంగా మన వాదనను వినిపించి ఈ రాష్ట్రానికి అన్యాయం జరగకుండా చూడండి, మీరు జోక్యం చేసుకోండనే మాట కోరుదాం . ఇప్పటికే కోర్టు ద్వారా ఈ సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తున్నాం . ఆ ప్రయత్నం కూడా శక్తివంచన లేకుండా చేస్తున్నాం . అసలు మొదటి రోజునే ఈ చర్చ మొదలుపెట్టి వుంటే .......నేను లేననే ఉద్దేశంతో, ముఖ్యమంత్రిగారు ఉండాలన్నారట . నేను మనవి చేసేదేమంటే, నేను ఉన్నా కూడా వినడమే తప్ప ప్రతి మాటకు నేను రిప్లై గానీ, జవాబు గానీ చెప్పే పరిస్థితి వుండదు. At the end, ఆరోజు వాళ్లు కోరడం గానీ, నేను చెప్పడం గానీ సహజం . ఈ వాదనంతా కొనసాగించండి. సంబంధిత మంత్రి లక్ష్మయ్యగారు వున్నారు, వారు వారి దగ్గర వున్న సమాచారం ఆధారం చేసుకుని జవాబు చెబుతారు.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు(మైకు లేదు)ః చాలాసార్లు విన్నాం ఆయన సమాధానం .

డా.కె.రోశయ్యః నాకు కూడా చెప్పారు, నేను చెప్పలేదని అనడం లేదు. మీరు డిస్కషన్ కొనసాగించండి. నేను మాత్రం ఇష్యూ చేస్తున్నాను. సభను గౌరవంగా చూచుకోవాలి, అందరి అభిప్రాయాలకు విలువనివ్వాలి. విలువ ఇస్తాను. అందరమూ కలిసి ప్రైమ్ మినిస్టర్‌గారి దగ్గరకు వెళ్లి మన కేసును వినిపిద్దామనే మాటను మనవి చేస్తూ, వాళ్లను అలాగే మిమ్ములను కోరేదేమంటే .. నాకు మూడు గంటలకు వేరే మీటింగు వుంది. నేను ఇందాకటి నుంచీ చెబుతూనే వున్నాను . గనుక మీరు సభను కొనసాగించుకోండి...

డాక్టర్ నాగం జనార్థన్‌రెడ్డి (మైకు లేదు)ః (ఆవేశంగా) ఇంతకంటె ప్రాధాన్యత గల మీటింగు ఏముంటుంది ?

డా. కె.రోశయ్యః సార్, (కోపంగా) ఇలాంటి వారికి సభలో జవాబు చెప్పవలసిరావడం దురదృష్టం . ఒక మెంబర్‌గా నన్ను డిక్టేట్ చేసి, నువ్వు కూర్చోమంటే కూర్చోవడానికి, లెగమంటే లెగడానికి నీ బానిసను కాదు, నీ గుమాస్తాను కాదు, నీ బంట్రోతును కాను. ఏమి మాట్లాడుతున్నావ్? నేను బాధ్యతతో మాట్లాడుతున్నాను. మిమ్ములను కూడా బాధ్యతతో మాట్లాడమని అంటున్నాను. గౌరవం నేర్చుకోమంటున్నాను. అడ్డగోలుగా మాట్లాడి సభను అప్రతిష్టపాలు చేయవద్దని కోరుతున్నాను.

MR. SPEAKER: Janardhan Reddy garu, I think your behaviour is not tolerable. We cannot tolerate this behaviour. You cannot talk to the Chief Minister like that. It is not proper. If you don't want to be in the House, then it is O.K., You have to give respect to the Chief Minister. You cannot speak like that. That is all. Your party has already taken more than one hour. వెంకటరమణారెడ్డిగారూ, మీరు మాట్లాడండి.

శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి(భూపాలపల్లి)ః అధ్యక్షా, ఈ రాష్ట్రానికి, వ్యవసాయ రంగానికి .........

డాక్టర్ నాగం జనార్ధన్‌రెడ్డిః ఇంతకంటె ఇంపార్టెంట్ ఇష్యూ ఒకటుందని పోతాడా ముఖ్యమంత్రి? ఏమి మాట్లాడుతున్నారు? ఇప్పటికే సర్వనాశనం చేశారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మీద్వారా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాం, ఈరోజు ఏ పార్టీ వాళ్లు మాట్లాడినా, అందరూ చెప్పింది కూడా, మేము పూర్తిగా సహకరిస్తాం, మీరు ముఖ్యమంత్రిగా .....

(అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, వాళ్లేదో గట్టిగా, Assertive గా మాట్లాడినంత మాత్రాన ఇక్కడెవరో భయపడతారని అనుకుంటున్నారు. (కాంగ్రెస్‌పార్టీ సభ్యులనుద్దేశించి కోపంగా) కూర్చోండయ్యా, మీరు తమాషాలాడుతున్నారా? ఏమి మాట్లాడుతున్నారు మీరు? మీకు ఈ రాష్ట్రంపై శ్రద్ధ లేదు, పాడు లేదు. మీకు ఈ రాష్ట్రమంటే పడదు. మీది బాధ్యతారాహిత్యం, మీ ముఖ్యమంత్రిది బాధ్యతారాహిత్యం . ఏమనుకుంటున్నారు మీరు? ఈ అసెంబ్లీ మీ జాగీరు కాదు, గుర్తు పెట్టుకోండి. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడలేకపోతే ఒక్క నిముషం కూడా మీరు అధికారంలో ఉండడానికి వీలులేదు. అధ్యక్షా, మీరు మా ఆందోళనను అర్థం చేసుకోవాలి.

MR. SPEAKER: Chandrababu Naidu garu, Please control your temper. You cannot go on using such words....

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః వాళ్లు చెప్పింది వినిపోవడానికి మేము ఇక్కడకు రాలేదు అధ్యక్షా! ప్రజా సమస్యల మీద పోరాటం చేయడానికి వచ్చాం . అనుక్షణం మీమీద ఒత్తిడి తీసుకొస్తున్నాం . అయినా కూడా గవర్నమెంటులో వున్న వాళ్లు రెస్పెక్ట్ లేకుండా వ్యవహరిస్తున్నారు. వేరే రాష్ట్రాలలో ప్రాజెక్టులు కడుతున్నారు, మొన్న కూడా బాబ్లీ పైన మరో నాలుగు ప్రాజెక్టులు కట్టారని మేము చెబుతుంటే, ముఖ్యమంత్రిగా బాధ్యతతో స్పందించడం ఈవిధంగానా? వారు రేపు ఢిల్లీకి వెళతారు, ప్రధానమంత్రిగారితో మాట్లాడి ఎపాయింట్‌మెంటు తీసుకుని వస్తామంటున్నారు. అందరమూ కలిసి అక్కడికి వెళ్లి ఏమి చెప్పాలి, ఏవిధంగా ఆవేదన వ్యక్తం చేయాలో తెలుసుకోవాలి కదా. మీరు ముఖ్యమంత్రి కాబట్టి మిమ్ములను లీడ్ చేయమంటున్నాం.

మ.2.50

మా మంత్రి సమాధానం చెబుతాడు, వినండని వెళ్లిపోతే అది బాధ్యతా రాహిత్యం కాదా? మాకు బాధ కలుగదా? ఒక గంట పోస్ట్‌పోన్ చేసుకోలేరా? రేపు మీటింగు ఉంది. సాయంత్రం మీటింగు పెట్టుకోవచ్చు. దీనికంటే ప్రాధాన్యత గల అంశం ఉందా? అనుక్షణం ముఖ్యమంత్రిగారి పైన, ప్రభుత్వం పైన ఒత్తిడి తెచ్చి, వేరే రాష్ట్రాల పైన ఒత్తిడి తెచ్చి ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్ ఆపాలని ప్రయత్నం చేస్తే , తప్పించుకోవాలని చూస్తే ఎలా? 2009-10లో ముఖ్యమంత్రి గారు ఫైనాన్సు మినిస్టర్‌గా ఇదే హౌస్‌లో ప్రవేశపెట్టినది ఒక ఇష్యూ చెప్పారు. ముఖ్యమంత్రిగారు .................

MR. SPEAKER: Please resume your seats. Please resume your seats.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః ముఖ్యమంత్రిగారు వెళ్లిపోయిన తరువాత ఈ హౌస్‌లో రికార్డు కోసం మాట్లాడవలసిన అవసరం లేదు. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. రికార్డు కోసం గంటల తరబడి మాట్లాడాము. మేము ఏమి మాట్లాడం . వారు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తాము. బాబ్లీ పైన కట్టే ప్రాజెక్టు ఆపండి. కృష్ణా నదీ జలాల్లో మనకు రావలసిన వాటా తెప్పించండి. మీరు తెస్తామంటే మేము మాట్లాడము. మేము గమ్మున కూర్చుంటాము. ఒకవేళ చేయకపోతే ముఖ్యమంత్రిగారు రాజీనామా చేస్తారా అని డిమాండ్ చేస్తున్నాను.

(అంతరాయం)

డా.కె.రోశయ్యః వారు కంక్లూజన్‌లో ఒక మాట చెప్పారు. ఆపాలి, ఆపకపోతే ముఖ్యమంత్రిగారు రాజీనామా చేయాలి. వెరీ గుడ్. మీరెప్పుడైనా అలా చేసి ఉంటే, ఆల్‌మట్టిపైన కడుతుంటే నిద్రపోయిన మీరు నన్ను అడుగుతారా? మీ వైఫల్యానికి నేను రాజీనామా చేయాలా? మీరు పాడు చేసిన దానికి? ఈ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన దానికి నేను రాజీనామా చేయాలా? నేను ఒకటే చెబుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః ఆ అర్హత లేదు.

డా. నాగం జనార్ధన్ రెడ్డిః మీరు మాట్లాడే పద్ధతి ఇదేనా? కడుపు మండుతుంది.

డా.కె. రోశయ్యః 6వ తేది జరిగిన బిఎసిలో మాట్లాడినప్పుడే నాకు ప్రోగ్రామ్ ఉందని చెప్పాను. మామూలుగా దొడ్డిదారిన వ్యవహారం చేయడానికి నేను వెళ్లడం లేదు. రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని ప్రధానమంత్రిగారు అత్యవసరమైన సమావేశం ఏర్పాటు చేశారు. దానికి కావలసిన ప్రిపరేషన్ చేయవలసిన అవసరం ఉంది. దానికోసం మూడు గంటల నుండి మీటింగు పెట్టుకున్నాను. సాయంత్రం వెళుతున్నాను. అది ప్రధానమైనది కాదని అనుకోవచ్చు, కాదని అనను. మీ అసెస్‌మెంట్‌ను బట్టి ఉంటుంది. దేశ భద్రత దృష్ట్యా, రాష్ట్ర భద్రత దృష్ట్యా , ప్రజా సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసిన సమావేశము. అది చాలా అవసరమైన సమావేశంగా నేను భావిస్తున్నాను. సంబంధిత మంత్రిగారు ఉంటారు. ఆయన నోట్ చేసుకుంటారు. అస్యూరెన్సు కూడా చెప్పాను. నలుగురిని కలిపి తీసుకువెళ్లి, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడే విషయంలో మిమ్ములను సంపూర్ణమైన రీతిలో విశ్వాసంలోకి తీసుకుంటాను. నన్ను విశ్వసించండి. శక్తివంచన లేకుండా కలిసి పని చేద్దాము. అండ్ ఆపకపోతే ........ న్యాయమేనా?

డా. నాగం జనార్ధన్ రెడ్డిః ఆపకపోతే మీరెందుకు? 33మంది పార్లమెంట్ సభ్యులున్నారు.

శ్రీ ఎమ్.నర్సింహులుః అధ్యక్షా,.........

డా.కె.రోశయ్యః నర్సింహులుగారు దయచేసి మీరు జోక్యం చేసుకుని మాట్లాడడం అనుచితం. సంబంధిత శాఖామంత్రిగారు రెస్పాన్సిబిలిటీతో సభకు సమాధానం చెబుతారు. వారి దగ్గరున్న సమాచారాన్ని మీకు ఇస్తారు. ప్రభుత్వ దృక్పథాన్ని చెబుతారు. లేదు, మా మంత్రి పనికి రాని మంత్రి అని నేను అనడం లేదు. సమర్థవంతమైన మంత్రి. ఆయన ఉంటారు. ఆయన డీల్ చేస్తాడు. నేను ఉన్నంతవరకు వినడానికి సిద్ధంగా ఉన్నాను. వీరికి మాట్లాడడం కాదు కావలసింది, ఊరికే గందరగోళం చేయడం సభా కార్యక్రమాలను

అడ్డుకోవడం మాత్రమే. సభా కార్యక్రమాల మొదటి రోజే ఈ ప్రస్థావన చేసి, చర్చ చేసి రోశయ్యగారు లేరు ఇక్కడ ఆక్షేపణ చెబుతున్నామని మొదలు పెట్టి ఉంటే మంత్రిగారు నోట్ చేసుకొని ఉండేవారు. నేను వచ్చిన తరువాత నా ఎక్స్‌ప్లనేషన్ చెప్పి అపాలజీ చెప్పాలో, అక్కరలేదో మీకు వివరించి ఉండేవాడిని. ఆటలో తొండి అని అంటారు. ఆ రకంగా మీరు వ్యవహరిస్తున్నారు. నేను రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా అందరం కలిసి పనిచేద్దాము. అరమరికలు లేవు. లాలూచీపడవలసిన అవసరం మీకు లేదు, మాకూ లేదు. అన్నిటికంటే రాష్ట్ర ప్రయోజనాలు మిన్న. డెమొక్రటిక్ వేలో నచ్చచెబుదాము. వత్తిడి చేద్దాం కలిసి రండి.

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డిః గోదావరి, కృష్ణా నది పైన మహారాష్ట్ర, కర్నాటక ప్రభుత్వాలు .......

(Interruptions)

MR. SPEAKER: Let us finish the discussion. I give a suggestion. You think over it. We will complete the discussion. The Minister will give reply and if any intervention is required by the Hon'ble Chief Minister on 15th he will give it to the House. By the at time he will meet the Prime Minister. He will give whatever clarification is required.

(Interruptions)

If you want the Hon'ble Chief Minister to intervene he will intervene on 15th. మీరు రెక్వెస్ట్ చేసేది చేశారు. వారి కంపల్షన్ వారు తెలియచేశారు. Let us finish discussion now. What is there? Let us finish the discussion.

(Interruptions)

Please resume your seats. Please resume your seats. మన డిస్కషన్ పూర్తి చేసుకుని మినిస్టరుగారి రిప్లై పూర్తి చేసుకుని, On 15th he will intervene and give the required clarification. Let us finish the discussion now. I have given enough time to you.

(At this juncture most of the Hon'ble Members belonging to TDP entered the Well of the House and started talking loudly.)

I request you to go back to your seats. Because of the importance of the topic I am asking you. Otherwise, I would have adjourned the House.

All the Papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. 35th Annual Report of the A.P. State Irrigation Development Corpn., Ltd., for 2008-09:

   "A copy of the 35th Annual Report of the Andhra Pradesh State Irrigation Development Corporation Limited for the year 2008-09, as required Under Section 619-A of the Companies Act, 1956."

2. Notification issued in GO Ms. No. 32, Law © Dept., dt. 1st April, 2010:

   "A copy of the Notification issued in GO Ms. No. 32, Law © Department dated 1st April, 2010 as required under Section 26 (1) of the Andhra Pradesh Advocates' Welfare Fund Act, 1987."

(Interruptions)

## సభా కార్యక్రమము

## లఘుచర్చ కొనసాగింపు సమయంలో ముఖ్యమంత్రి హాజరీ గురించి

MR. SPEAKER: Let us finish discussion. I have been very patient. Please go back to your seats. Please go back to your seats. Let us finish discussion and the reply by the Minister. Later if the Chief Minister's intervention is required I will give it. I request you to resume your seats. Otherwise, I have to adjourn the House.

(Interruptions)

You are forcing me to adjourn the House. I request you to back to your seats. I have never waited even for a minute when you came to the Well of the House. I request you to back to your seats. Let us finish the discussion. I request you to go back to your seats.

The House is adjourned to meet again at 9.00 A.M tomorrow.

(The House then adjourned at 2.59 P.M to meet again at 9.00 A.M on Wednesday, the 14th July, 2010.)